

లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
Limca
లిమ్కా



తల్లి పిల్లకి అందించేది...
SUNLIGHT
Soap
అపరిమితమైన మెరుపు
ఉతుకులోని రహస్యం
ప్రత్యేకమైన శక్తిగల
సన్‌లైట్ ఉతుకు

సంస్థాపకులు
కీ॥శే॥ వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి
రాఘవయ్య

సంపుటి 19 | నవంబర్ 1981 | సంచిక 10

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

మలి వెలుగు

రచన: 'కరుణారుణ'

ముఖచిత్రం : కమలహాసన్ : వెనుక : శ్రీదేవి

జ్యోతి, పి బి. నెం 1824, హైదరాబాదు-20

'చైతన్యావస్థ' .....

తొలిమాట

బద్ధకస్తులనీ, నిద్రబోయే వారనీ, రైల్లో సీటు దొరకనివారనీ ఎంచేతనో ఆంధ్రులమీద అపవాదు వుండనే వుంది....... ఐతే అది అంత పచ్చి నిజం కాదేమో నని చెప్పడానికి ఈ మధ్య కొన్ని నిదర్శనాలు కనిపిస్తు న్నాయి ......

ఒక్క చిన్న జ్ఞానకిరణం కంచుటాంటి మూర్ఖత్వపు గోడని బీటలు తీయించగలదు. జో కొడితే నిద్రబోయే చైతన్యం చేతనత్వం కాదు గనక... కొంత నిద్ర వొదిలి నట్టయింది ... ఇది మిగతా ఆర్థిక, సామాజిక విషయాలలో కంటే రాజకీయలలో ముఖ్యంగా కనిపిస్తోంది. ఇలాగే సాహిత్యంలోనూ, జీవన విధానంలోనూ నిద్ర నిద్రబోతే గానీ మనం వొళ్ళు విరుచుకుని నిలబడలేమనిపిస్తుంది....

దీపావళి ప్రత్యేక సంచిక వచ్చేస్తోంది....చెలంగారి కథ, బాలగంగాధర తిలక్ కథ, గోపీచంద్ నవలిక, మిగత ప్రత్యేక కథలతో కలిపి గుచ్చెత్తిన వెన్నెల పూల మాల అల్లిక జరుగుతోంది - ధరించండి.

డా. [illegible]



"నిజాని"కి చాలా దగ్గరైన రచన "మొదలెక్కడ." ఇలాంటి రచనలు ఇప్పటి సమాజంలో ఏ కొంచమైనా ప్రభావం చూపితే మంచిదే. యర్రంశెట్టి సాయిగారి మంచిరచన మీ జ్యోతి ద్వారా మా (పాఠకుల) కు అందించినందుకు ధన్యవాదాలు. చూచిచూచి విసుగెత్తిన క్రైములో "శంకరాభరణం" ఎలా ఆనందాన్ని కల్గించిందో అలాగే శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచన "డబ్బు" ఆనందాన్ని కల్గిస్తోంది. మీకు మా ధన్యవాదాలు.

కామర్సు మల్లికార్జునరావు
మచిలీపట్నం.

అక్టోబర్ సంచిక కృష్ణ ముఖచిత్రంతో ఆకర్షణీయంగా వుంది. అంతకంటె చాలా చాలా ఆకర్షణీయంగా హాస్యముతో కూడినటువంటి "మొదలెక్కడ" కథ చాలా బాగుంది. ఈ కథను రచించినటువంటి "యర్రంశెట్టి సాయి" గారికి మా అభినందనలు. "డబ్బు, డబ్బు" సీరియల్ చాలా ఇంట్రెస్ట్‌గా సాగుతోంది.

పి. మహిపాల్‌రాజు
మెదక్.


అక్టోబరు సంచికలో ప్రచురించిన "మొదలెక్కడ?" కథ రచయితకు నా అభినందనలు. "మాయదారి మగాడు" కథ ఈనాడు స్త్రీ మగవాడికు సంస్కారానికి ఎలా బలి అయిపోతుందో అన్నవిషయాన్ని కళ్ళకు కట్టినట్లుగా ఉన్నది. నవలాను బంధం "అరణ్యరోదన"- 34 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం ఈనాటి కుళ్ళు రాజకీయ శక్తులకు ఎలా అలవాలమైఉందో, ఎంతమంది అమాయకుల మాన, ప్రాణాలను ఆహుతి తీసుకుంటుందో అన్న నగ్నసత్యాన్ని ఈ దేశ పౌరుడు ఒక్క క్షణం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఓ సందేశాన్ని అందజేసింది. రచయిత యం.వి.యస్. హరనాథరావు గారికి, ప్రచురించిన మీకు నా హృదయ పూర్వకమైన నమస్కారములు సమర్పిస్తున్నాను.

బి. మల్లి
చింతలపూడి.

అక్టోబరు జ్యోతిలో నీలపెళ్ళి, మొదలెక్కడ ?. మాయదారి మగాడు కథలు బాగున్నవి ఈ మాసం మీ కోసం శీర్షికలో డా॥ గురుకుల మిత్రగారి ఆక్యుపంక్చర్ వైద్య విధానం గురించిన వ్యాసం చదివి ఎన్నో విషయములు తెలుసుకొంటున్నాము!

ఆలమూరు థామస్ డానియల్
విశాఖపట్నం.

ఎంత అద్భుతంగా వుంది హరనాథరావు గారి అరణ్య రోదన! ఓడిపోతూ....అలసిపోతూ....నెత్తురు కళ్ళు జూస్తూ పిచ్చెత్తిన న్యాయం ...ఎన్ని ఎర్ర జెండాలూపినా ఆగని రాక్షస అవినీతి ...పూలదండ తీసుకున్న నిస్వార్థం ...చెప్పలేనంత ఆనందంగా



వుంది - కాదు ఉద్రేకంగా వుంది. నవల చదువుతూ వుంటే-నవలంటే యిది అన్పించేలా వుంది. కథ చెప్పేతీరులో అడుగడుగునా కొత్తదనం... వాస్తవికత.... క్లుప్తత... నవల అద్భుతమైన శిల్పమవడానికి రచయిత చెక్కిన తీరు అభినందించ తగ్గది.

జయంతి వెంకటరావు.
విశాఖపట్నం.

శ్రీకళా నికేతన్ వార్షికోత్సవం

ఇటీవలే శ్రీ కళానికేతన్‌వారు వార్షికోత్సవం జరుపుకున్నారు. ఆ రోజు సభకి శ్రీ సోమా వెంకటేశ్వరరావు-చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా శ్రీ యం. వి నారాయణరావు-డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విచ్చేశారు. సావనీర్‌ని శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు చలనచిత్ర పరిశ్రమల శాఖామాత్యులు ఆవిష్కరించారు. ప్రధానోపన్యాసకులుగా శ్రీ కె. వి. భాస్కరరావు మాట్లాడారు.

ఆ రోజు ప్రఖ్యాత నటుడు, దర్శకుడు శ్రీ ఆర్. వి. చలంకు శ్రీ జూలూరి వీరేశలింగం కల్చరల్ అవార్డు నిచ్చి సన్మానించారు.

అనంతరం శ్రీ కళానికేతన్ వారు "మహాప్రస్థానం" నాటకం ప్రదర్శించారు. శ్రీ మద్రి కృష్ణమూర్తి ఏకపాత్రాభినయం చేశారు. పోటీలలో "ఉత్తమ నటుడు" బహుమతి నందుకున్నారు.

ఈ వార్షికోత్సవ సభ శ్రీ సి. నారాయణరావు వందన సమర్పణతో ముగిసింది.

"పరిదానమిచ్చితే"

నాటకం ఆడ్డానికి నటులవసరం వున్నా లేక పోయినా పరిషత్తులూ ప్రైజులూ లేకుండా వుండవు—కానీ పరిషత్తూ, పోటీల్తో సంబంధం లేకుండా, ఒక్క మనిషి పది మందిని కూడగట్టుకుని టిక్కెట్టు లేని, సొంతఖర్చు (అసోసియేషన్ కానిండి) లతో, సిన్సియర్‌గా నాటక మాడటం కష్టసాధ్యం!

'పరిదాన మిచ్చితే' అనే నాటిక పరిణామ క్రమంలో సర్వ కష్టాలు పడి, నెమ్మదిగా స్టేజి నెక్కింది-ఈ మధ్యనే-ఇందిరాప్రియదర్శిని స్టేజిమీద. రచయితా, దర్శకుడు శ్రీ ఆకెళ్ళ సత్యమూర్తి—నాటిక చూస్తే చక్కటి సిన్సియారిటీ కనిపిస్తుంది నటులందరిలోనూ—సులభపద్ధతిలో కాంప్లికేషన్లు లేని దర్శకత్వం, టెక్నిక్ ఉపయోగించారు. పైగా సంగీతం (అంటే హోరు) లేకుండా ఆడిన నాటిక—పేంటోమైమ్‌తో కలుపుకుని నటులెవరూ కృతకంగా నటించ లేదు-డైలాగ్ శుబ్భరంగా, స్పష్టంగా పలికారు-

అక్కడక్కడ మరీ నెమ్మదయింది-వేగం తెలిదన్నట్టు.

సమస్తమయిన ప్రాపంచిక విషయాల్లోనూ లంచం ఇవ్వందే 'ఇంచి' కూడా మన జీవితాలు కదలవని ప్రయోక్త హెచ్చరిస్తున్నా వినిపించుకోని విచిత్రమైన ఆఫీసు. లంచం పుచ్చుకోడం సహజమ యేదాకా వచ్చే పరిణామంలోనూ, పరిమాణంలోనూ ఆఫీసు సిబ్బంది చూసిన ఇబ్బందులూ, ఉగ్గుపాలతో లంచం జీర్ణమయిన ప్రవృత్తులూ గట్టుమీద ఒట్టు—బల్లకింద డబ్బు....

ఈ చిక్కు విడదీసే ప్రయత్నంలో ప్రయోక్త............

ఈ పరిదాన మివ్వటంలోని జీవితాన్ని చిత్రించిన నాటిక ఇది.



నాకొద్దు ఆ సాహసత్వం

శాలివాహన

ఇంటికి వెనుక వైపున గల కొద్దిపాటి ఖాళీ స్థలంలో గుబురు గుబురుగా పెరిగిన ఒకే ఒక్క మామిడి చెట్టు క్రింద కూర్చొని ఆర్థిక శాస్త్రాన్ని చదువుతున్న రవి పుస్తకంలోంచి తల ఎత్తి చూశాడు.

తలపైన పడ్డ ముళ్ళరెమ్మ క్రిందకు జారి అతని ముందు పడింది. దాన్ని ఎడం చేతితో తీసి దూరంగా విసిరి తిరిగి పుస్తకం పైకి మళ్ళించాడు రవి.

అప్పటి వరకు చెట్టుపైన కా కా మని అరుస్తున్న కాకి రివ్వున క్రిందికివచ్చి రవి విసరిన ముళ్ళ రెమ్మను నోట కరచుకొని చెట్టుపైకి వెళ్ళిపోయింది.

కాకి కట్టుకుంటున్న గృహ నిర్మాణంతో ఒక ఇటుక ఆ ముళ్ళ రెమ్మ అని రవి కర్థమైంది.

ముళ్ళ రెమ్మలతో కట్టుకున్న గూటిలో ముళ్ళు గుచ్చుకోకుండా జాగ్రత్త పడుతూ కాపుర ముంటున్న ఆ కాకి నేర్పరితనానికి ఆశ్చర్యపోయాడు రవి. అడుగడుక్కూ ఎదురయ్యే కష్టాల్ని తొలగ దోసుకుంటూ జీవితాన్ని అర్థవంతం చేసుకోవాలనే

సత్యాన్ని మనిషి గుర్తిస్తే ఎంత బాగుంటుంది! ముళ్లులా గుచ్చుకొనే గతాన్ని పదే పదే నెమరు వేసుకుంటూ మరపు పొరల్లోకి వెళ్తున్న బాధల్ని తిరగదోడు కుంటాడెందుకో మనిషి!

తల్లి రూపం మనసులో మెదిలింది రవికి. ఆమె అంటూ వుంటుందెప్పుడూ "సుఖ పడాలని కోరుకునే మనిషికెప్పుడూ కష్టాలే ఎదురవుతుంటాయి" అని.

సరిగ్గా అదే సమయంలో లోపల్నుండి జానకి పెరటి గుమ్మందాటి వచ్చి తొంగి చూసింది రవిని. తిరిగి లోపలికి వెళ్ళబోతూ "టీ పెట్టమంటావా రవీ?" అని అడిగింది.

రవి తల ఎత్తి చూశాడు.

ముగ్గు బుట్టలా తయారవుతున్న తల కట్టు, ముడతలు పడుతున్న శరీరం, గాజు బుడ్లలా వున్న కాంతిలేని కళ్లు, నుదుట కుంకమబొట్టు-వెరసి తన తల్లి జానకి.

తెలతెలవారుతుండగా ప్రారంభమయ్యే ఆమె దినచర్య రాత్రి పదివరకూ నిరాటంకంగా సాగుతూనే వుంటుంది ఇంటిపనులు, గేదె సంరక్షణ, ఇరుగింళ్ళకూ పొరుగిళ్ళకూ పాలు పోయటం, వంట చేయటం తీరిక సమయాల్లో కుట్టుమిషనుమీద పనిచేయటం, ఇన్ని చేస్తున్నా రవికి ఏ వేళకి ఏమికావాలో జాగ్రత్తగా గమనించి అమర్చుతూ అతని చదువుకు అంతరాయం కలగకుండా చూడటం మాత్రం ఏమరదు

ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చున్న రవి నుండి సమాధానం ఆశించకుండా లోపలికి వెళ్ళిపోయింది జానకి.

గానుగలోని గానుగలా నిరంతరం శ్రమిస్తున్న తల్లికి ఎప్పుడైనా సహాయం చేయబోతే వద్దంటుందామె. ఆవయసులో ఉన్న తల్లికి ఎదిగిన కూతురు దగ్గరుంటే ఎంత చేదోడు వాదోడుగా ఉంటుంది! ఆతల్లికి ఎంత వెసులుబాటుగా ఉంటుంది!! అనుకుంటాడు రవి అప్పుడప్పుడు.

"రమ ఏం చేస్తుంటుందో! పెళ్ళి ఈడు వచ్చినపిల్ల. దాని పెళ్ళి విషయం ఏమైనా ఆలోచిస్తున్నారో లేదో" అని తల్లి తనలో తనే అనుకుంటున్నట్లు జానకి పైకి అనటం రవి వినకపోలేదు.

తల్లి రూపురేఖలను బట్టి రమ ఎలా వుంటుందో వూహించటానికి ప్రయత్నించాక రవి కదిలే నీటిలోని ప్రతిబింబంలా కదిలి చెదరి పోతోంది తన తోబుట్టువు రూపం!

ఇరవై ఏళ్ళు నిండుతున్న తను ఇంత వరకూ అక్కను చూడక పోవటం చెప్తే ఎవరూ నమ్మలేని నిజం!

రవికి నవ్వు వచ్చింది. తండ్రినే చూడ లేను తానింతవరకు. అక్కని చూడలేదని అనుకోవడమేమిటి ?


అతడికి బాగా జ్ఞాపకం. ఎలిమెంటరీ స్కూల్లో చదివే రోజుల్లో తోటి పిల్లలంతా "మీనాన్నగారు ఏం చేస్తుంటార్రా" అని అడిగేవాళ్ళు రవిని. జవాబుగా "ఏంచేస్తే నీకెందుకురా, అన్నీ నీకు చెప్పాలనివుందా" అని ఎదిరించేవాడు రవి జవాబు తెలీని, చెప్పలేని బూకరింపు అది.

ఒకరోజు తల్లిని అడిగేడు 'అమ్మా! నాన్న ఏడీ?"

జానకి కళ్ళనిండుగా నీరు నింపుకుని 'ఊరెళ్ళారు బాబూ! త్వరలో వస్తారు' అని జవాబు చెప్పింది జానకి.

రవి హైస్కూల్లో చేరాక ఒకరోజు బడికి వెళ్ళనంటూ మొరాయించాడు. కారణమేమిటని జానకి బుజ్జగించి అడిగిన మీదట చెప్పాడు రవి. "మీ నాన్నగా రెప్పుడూ కన్పించడేంరా, అసలు ఉన్నాడా లేడా అని ప్రతివాడూ నన్ను అడుగుతున్నాడమ్మా! ఏం చెప్పాలో నాకు తోచకుండా వుంది.

జానకి వెంటనే జవాబు చెప్పలేదు. ఎదిగిన కొడుకుచేత అలా అడిగించుకోవలసిన దుస్థితి కలిగినందుకు తనలో తను దిగుల్పడింది. కాని పైకి మాత్రం ఏమీ తోణకుండా కట్టుకథచెప్పి కొడుకును నమ్మించింది. "నీ తండ్రి రామకూరు అనే



పల్లెటూరులో ఉంటారు బాబూ! ఇక్కడికి ఇరవై మైళ్ళలో ఉందావూరు. ఆ వూళ్ళో హైస్కూలు లేదు. నిన్ను చదివించాలనే పట్టుదలతో నేనీవూరొచ్చి వుంటున్నాను నీ చదువు పూర్తయే వరకూ మనమా వూరు వెళ్ళటం పడదు.

"నాన్నగారి పేరు క్రిష్ణమూర్తి కదమ్మా"

రవి అడిగిన ప్రశ్నకు అవునన్నట్లు తల వూపింది జానకి.

"రవీ! రవీ! ఎంత పిల్చినా పలుకవేం? టీ తాగి వెళుదువుగాని రా" అంటూ పిల్చింది జానకి రవిని.

ఆలోచనల్ని దులుపుకుంటూ లేచి లోపలికి వెళ్ళాడు రవి.

టీలో పంచదార వేసి స్పూన్‌తో కలయ త్రిప్పుతోంది జానకి.

"జానకమ్మా? జానకమ్మా! ఎంత పని చేశావమ్మ" అంటూ లోపలికివచ్చాడు శేషయ్యగారు.

శేషయ్యగారు జానకి తండ్రికి దగ్గర బంధువు. మంచి బ్రాహ్మడు. రామ కూరులో ఉన్న పొలాల్ని కౌలుకు ఇచ్చి, నలుగురు కొడుకుల్ని చదివించుకుంటూ ఆ ఊళ్ళో ఉంటున్నాడు. పౌరోహిత్యంమీద కూడా బాగానే సంపాదిస్తున్నాడని నలుగురూ అనుకుంటుంటారు!

"ఏంటన్నయ్యగారూ నేనేంచేశాను?" నిర్ఘాంతపోతూ అడిగింది జానకి.

"రమకు పెళ్ళి అయిపోయిందటగా! నిన్న మనవూరు వెళ్తే తెలిసింది. నా చెవిన కాస్త వేస్తే వెళ్ళి భోజనం తిని వచ్చే వాడ్నిగా" శేషయ్య గారన్నారు.

"రమకు పెళ్ళయిందా? నాకు తెలీదే" జానకి ఆశ్చర్యంగా చూసింది. తన కూతురికి పెళ్ళి అయిందనే సంతోషమూ, ఆ శుభ వార్త తనకు తెలియ చేయలేదనే దిగులూ, కోపమూ ఆమె మొహంలో దోబూచులాడ సాగాయి.

"ఏమిటీ! నీకూ తెలీదా. పరిహాసమాడుతున్నావా?"

"లేదన్నయ్యాగారూ! నిజం, నాకు తెలీనే తెలీదు". టీగ్లాసును శేషయ్యగారికి అందిస్తూ అంది జానకి.

రవి టీ త్రాగుతూ తల్లినీ, శేషయ్యగారినీ వింటున్నాడు.

"ఇది చాలా దారుణం జానకమ్మా? నేనేమో అనుకున్నాను గాని నీభర్త చాలా కఠినుడమ్మా. కోప తాపాలు అందరికీ వుంటాయి. కాని పట్టు, విడుపు లేకపోతే ఎలాగమ్మా. ఒక్క శుభలేఖ పంపితే వెళ్ళి చూసి వచ్చేదానివి కదా!"

జానకి చీర కొంగుతో కళ్ళు తుడుచుకొంది.

"పోనీలే తల్లీ. విచారపడకు. అమ్మాయి పెళ్ళి దివ్యంగా జరిగిందట. అబ్బాయికి అదేదో ఆఫీసులో ఉద్యోగంట"

జానకికి దుఃఖం ఆగటంలేదు. పొరలి పొరలి వస్తోంది.

"క్రిష్ణమూర్తిది రాతిగుండే అనుకో. ఆయన తల్లి ముసలమ్మ ఉన్నదికదా! ఆవిడదీ స్త్రీ హృదయమే కదా! ఆవిడైనా చెప్పి పంపి ఉండవల్సింది." అంటూ రవి వైపు తిరిగాడు శేషయ్యగారు.

అవునన్నట్లు సౌంజ్ఞ చేశాడు రవి.

"ఆవిడకసలు హృదయముంటేగదా అన్నయ్యగారూ! ఆవిడ స్త్రీకాదు. పిశాచి. అసలు ఆవిడ మూలంగానేకదూ ఆయన అలా బరితెగించిపోయింది ? కన్నకొడుకు కన్పించిన ప్రతి ఆడదానితో రాసలీలలు జరుపుతుంటే తెలిసినప్పుడైనా కొడుకును మందలించిందా ? పైపెచ్చు నేనాయన చర్యల్ని గర్హిస్తూ పోట్లాడుతుంటే తను ఆయన్నే సమర్థిస్తూ మాట్లాడిందా ?అందుకేగా ఆయన నిందుచూలాలైన భార్యను ఇంటినుండి బయటకు తరిమింది? ఛీ....ఛీ.. వాళ్ళు మనుషులేనా? పగలంతా వేద పారాయణమూ, దైవపూజలు· చీకటిపడగానే కులమత విచక్షణ లేకుండా ఆడతోడును వెతుక్కోవడం."

రవిచిత్తరువులావింటూ కూర్చున్నాడు. తల్లి అంత ఆవేశంతో మాట్లాడటం ఇదివరకెన్నడూ చూడలేదు. ఆమె మాటలు విన్న రవికి ఆమె గతం కళ్ళకు కట్టినట్లు అర్థమైంది. భర్త నుండి ఆమె ఎందుకు దూరంగా ఉంటోందో అర్థమైంది. వివాహ వ్యవస్థ, కౌటుంబిక కట్టుబాట్లు, వీటిని అర్థం చేసుకోనకుండా స్త్రీ పొందునే పరమావధిగా భావించి, విశృంఖలత తనకొక్కడికి సొంతమని భావించే వ్యక్తిని ఏ స్త్రీ భర్తగా గౌరవిస్తుంది. అలాంటివాడు తన భర్త అని తెలిసిన వెంటనే ఆ స్త్రీ అతడ్ని, అతని భర్తృత్వాన్ని వదిలి వెళ్ళిపోతుంది. తన తల్లీ అలాగే చేసింది.

అన్నీవింటూ కూర్చున్న రవినిచూసింది జానకి. అప్పుడామెకు తన తప్పిదం తెలిసి వచ్చింది. ఆతనిముందు అతని తండ్రి అవినీతిని ఏకరువుపెట్టకుండా ఉండాల్సింది అనిపించింది. కాని.... ఇదీ ఒకందుకు మంచిదే అయింది. ఇన్నాళ్ళూ తను చెప్పలేక దాచిన యదార్థం ఈరోజు అతనికి తెలిసేలా చేసింది.

రవిని చూస్తుంటే ఆమెలో మెరుపులాంటి ఆలోచన తళుక్కుమంది. అవును దెబ్బకు దెబ్బ!

"అన్నయ్యగారూ! వెంటనే రవికి ఉపనయనం చేయాలి. ముహూర్తం చూడండి. నాకు తెలీకుండా ఆయన నా కూతురు పెళ్ళి చేశాడు. ఆయనకు తెలీకుండా ఆయన కొడుక్కి ఉపనయనం జరిపి ఆ తర్వాత తెలియజేస్తా.ముందు ముహూర్తం చూడండి. పట్టుదలగా అంది జానకి.

శేషయ్యగారు ఆశ్చర్యపోయారు ఆమె ఆలోచనకు. "దాందేముంది- వచ్చే ఏకాదశి నాడు ముహూర్తముంది. ఆరోజు శంకర మఠంలో సామూహికఉపనయనాలు జరుపుతున్నారు. ఆ రోజే రవికి కూడా...."


"అవును అంతే" కసిగా అంది జానకి.

ఉపనయనం అయినమర్నాడు కాలేజీకి వెళ్ళిన రవికి కోట్రెడ్డి శుభలేఖ అందిస్తూ "ఎల్లుండే నాకు మేరేజి. తప్పకుండా రావాలి సుమా" అన్నాడు.

కోట్రెడ్డి కాలేజీ యూనియన్ సెక్రటరీ· స్నేహప్రియుడు.

శుభలేఖ చదువుకున్న రవి మనసులో ఏదో ఆలోచన చోటు చేసుకుంది.

స్నేహితుని పెళ్ళికి వెళ్తున్నానని చెప్పి



బయలుదేరాడుగాని, పెళ్లి రామకూరులోనే జరుగుతుందని చెప్పలేదు రవి, తల్లికి.

పెళ్లి కాగానే "క్రిష్ణమూర్తి గారిల్లెక్కడ" అని వాకబుచేసి ఆ యింటికి వెళ్లాడు రవి. తనకంటే పెద్దదైన తన తోబుట్టువును చూడాలనే కాంక్ష కలిగింది అతనిలో. అయితే ఆ యింటికి వెళ్లాక తను ఎవరిని ఎలా సంబోధించాలో, ఏమని మాట్లాడాలో అతనికి తోచలేదు.

ఇంట్లోకి అడుగు పెడుతున్న రవిని చూస్తూనే "ఎవరు కావాలి?" అని ప్రశ్నించింది ఓ యువతి. రవి బదులు చెప్పకుండా ఆ యువతిలో తన తల్లి పోలికలున్నాయేమోనని చూడసాగేడు.

రవి అలా చూడటాన్ని అపార్థం చేసుకున్న ఆ యువతి భయంగా "నానమ్మా.... ఎవరో వచ్చారు చూడు" అంటూ పిల్చింది. కొద్ది క్షణాల్లో నడుము వంగిపోయిన ఓ ముసలమ్మ బయటికి వచ్చింది. రవిని చూసి "ఎవరు బాబూ, ఏం కావాలి?" అని అడిగింది.

"జానకి తెలుసా మీకు?" ఆ ముసలమ్మను, ఆ యువతిని మార్చిమార్చి చూస్తూ అడిగేడు రవి.

ఒకప్పుడు ఈ యింటికోడలు జానకి"

"ఆ....ఆఁ ఆవిడ ఇప్పుడిక్కడ ఉండటం లేదు నాయనా, ఆవిడతో ఏం పని నీకు?"

"ఆవిడ కో కూతురుండేది కదండీ...."

"ఆఁ రమ. ఈ అమ్మాయే" ముసలమ్మ అనుమానంగా చూస్తూ 'అసలి తకీ నీవెవరు?" అని అడిగింది.

రవి రమవైపు తిరిగి "నేను నీకు తమ్ముణ్ణి. నా పేరు రవి" అన్నాడు.

రమ కళ్ళు పెద్దవైనాయి. ఆనందం, ఆప్యాయత, వాత్సల్యం ఆమె కళ్ళలో తొంగి చూశాయి. అంతలోనే ఏదో భయం అనుమానం ఆందోళనకల్గి ముసలమ్మవైపు చూసింది.

అప్పుడే ఆ యింట్లోకి అడుగుపెట్టాడొక నడివయసుదాటిన వ్యక్తి. వస్తూనే అక్కడున్న ముగ్గుర్ని ప్రశ్నార్థకంగా చూడసాగేడు.

"నీ కొడుకుట్రా" అంది ముసలమ్మ లోపలికి వెళ్లిపోతూ.

ఒక్క క్షణంసేపు స్థాణువులా నిల్చుండిపోయాడు కృష్ణమూర్తి. అనుకోని సంఘ

టన జరిగినపుడు ఏం మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో ఊహించని పరిస్థితి అతనిది.

కొంతసేపటికి తేరుకుని అన్నాడు కృష్ణమూర్తి "ఓహో! నీవా! రవికదూ నీపేరు? ఏం ఇలా వచ్చావు? మీఅమ్మ పంపించిందా, డబ్బేమైనా కావాలా? నాకు తెలుసు ఎప్పుడో ఓరోజు ఇలా జరుగుతుందని" హేళనగా వికటంగా నవ్వుతూ లోపలికి నడిచాడు

రవి మనసు చివుక్కుమంది. తండ్రి అనబడే ఆ వ్యక్తి నుండి ఆప్యాయత, అనురాగం, వాత్సల్యం కోటని ఆశించి రాలేదు తను కాని ఇలా హేళన, అవమానం ఎదురౌతాయని మాత్రం ఊహించలేదు. తనపైన, తన తల్లిపైన క్రిష్ణమూర్తి మాటల్లో వ్యక్తమైన చులకన భావం రవిలో అగ్నిని రగిల్చింది అక్కడే నిలబడి వున్న రమను చూసి తనలోని ఆవేశాన్ని అణచుకుని "అక్కా!" అన్నాడు.

రమ మనసు ఆర్ద్రమైంది. ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి. పొంగిపొరలుతున్న ఆప్యాయతకు భయం ఆనకట్ట వేయగా రెండడుగులు రవివైపు నడచి "తమ్ముడూ అమ్మ బాగుందా" అని అడిగింది. ఆ వెంటనే దుఃఖం ఆగకుండా ఆమెను ముంచేసింది.

"ఊర్కో అక్కా. అమ్మకేం. అమ్మ బాగానే వుంది ... పెళ్లి చేసుకున్నావుటగా. బావనెప్పుడు చూపించుతావ్" రవి నవ్వుతూ అడిగాడు.

పమిటకొంగుతో కళ్లు తుడుచుకుంటూ "కూర్చో రవి. మీ బావ ఫోటో చూద్దువుగాని" అంటూ లోపలికెళ్లింది రమ. రమ చూపెట్టిన కుర్చీలో కూర్చోబోతున్న రవి లోపల్నుండి క్రిష్టమూర్తి రావటంతో ఆగిపోయాడు.

క్రిష్టమూర్తి కుర్చీ తనవైపు లాక్కుని కూర్చున్నాడు. చుట్ట ఒకటి నోట్లో పెట్టుకుని వెలిగించుకుంటూ అన్నాడు "ఎందుకొచ్చినట్లో" అన్నాడు రవిని చూడకుండానే.

అతని వాలకాన్ని చూసిన రవికి సౌమ్యంగా జవాబు చెప్పాలనిపించలేదు. తను వచ్చిన పని అయిపోయింది. రమని చూశాడు. ఆమెలో తొంగిచూసిన వాత్సల్యాన్ని చవిచూసేడు. ఇక తనక్కడ పని లేదు.

"మీకిది చూపెడదామని...." పర్సు లోపలి యజ్ఞోపవీతాన్ని బయటికి లాగి చూపించాడు.

కృష్ణమూర్తి రవిని, అతని చేతిలోని యజ్ఞోపవీతాన్ని చూస్తూ వుండిపోయాడు.

రవి వరండా మెట్లు దిగి బయటకు నడిచాడు. కుర్చీలో కూర్చున్న క్రిష్ణమూర్తి, గుమ్మంలో నిల్చున్న రమ అలా చూస్తూనే వుండిపోయారు.

o o o

ఇది జరిగి సంవత్సరం గడిచింది.

రవి బి. కాం. పరీక్షలు వ్రాశాడు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాడు.

తను రామకూరు వెళ్ళివచ్చిన సంగతి అక్కడ జరిగిన విషయాలు తల్లికి చెప్పేడు రవి. జానకి రమను గురించి ఏవేవో అడిగింది. రవి తనకు ఉపనయనం అయిందని తండ్రికి చెప్పిన తీరు ఆమెకు సంతృప్తిని కలిగించింది.

ఆరోజు జానకిపేర ఓ కవరొచ్చింది. అందలో క్రిష్ణమూర్తికి పక్షవాతం వచ్చిందని, ఊళ్ళోని ఆయుర్వేద వైద్యుడే మందులు వాడుతున్నాడని, ఒకసారి వచ్చి చూసి వెళ్లమని వుంది. ముసలమ్మ వ్రాయించిందా ఉత్తరం. క్రింద సంతకం లేదు.

పాతబడిపోయిన బాంధవ్యపు తంతుల్ని ఎవరో మీటినట్లయింది జానకికి.

"చూశావా రవీ! ముసలమ్మ తెలివితేటలు. రమకు పెళ్లి జరుగుతున్నప్పుడు నేను జ్ఞాపకం రాలేదు ఆమెకు. ఇప్పుడు కొడుకు పక్షవాతంతో మంచాన పడేసరికి ఆయన సంరక్షణకు నా అవసరం కలిగింది."

"వెళ్తావా అమ్మా!" రవి అడిగేడు.

"నాకు పెళ్ళాలని లేదు బాబూ!" అన్నది జానకి.

o o o o

తెంచుకున్నా మనుకున్న బంధం తానింకా తెగిపోలేదని తెలిపేది, తెరమరుగైన బాంధవ్యాన్ని చివరిసారిగా జ్ఞాపకం చేసేది ఒకే ఒక్క సంఘటన. మనిషి జీవితానికి చివరి సంఘటన. మరణం.

క్రిష్ణమూర్తి చనిపోయాడని కబురందింది.

జానకి ఏడవలేదు. మాటా పలుకూ లేకుండా కూర్చున్న చోటు నుండి కదలకుండా ఉండి పోయింది.

శేషయ్యగారు మరో యువకుడ్ని వెంటబెట్టుకుని అక్కడికి వచ్చాడు.

'విన్నావా జానకమ్మా' అంటూ కూర్చున్నాడు. జానకి మాట్లాడలేదు. రవీ మాట్లాడలేదు

"పాపం పక్షవాతం వచ్చాక కూడా రెండేళ్ళు మంచంలోనే వున్నాట్ట. ఆ రెండు ఏళ్ళూ నరక యాతన అనుభవించాట్ట. రమ కాపురానికి వెళ్ళింది. తల్లికి పెద్ద తనం. అన్నీ మంచంలోనే జరగల్సొచ్చే సరికి సంరక్షణ చేయలేక విసుక్కోవడం మొదలెట్టిందట ముసలమ్మ. ఏమైతేనేం ఆయన బ్రతుకు కడతేరింది." శేషయ్యగారు ఆగేడు. ఎవరూ ఏమి మాట్లాడలేదు.

"ఇతనెవరో తెలుసా, నీ అల్లుడేనమ్మా రమ భర్త. ముసలమ్మ చెప్పి పంపింది. నిన్నూ, అబ్బాయిని తీసుకు రమ్మని."

"ఎందుకు?" రవి ప్రశ్నించాడు.

"ఎందుకేమిటోయ్. ఒక్కగానొక్క కొడుకువి రక్తసంబంధం. మీ నాన్నకి అంత్యక్రియలు జరిపి రుణం తీర్చుకో!" శేషయ్యగారు ఆదేశిస్తున్నట్లు చెప్పారు.

"నేనాయనకేమీ రుణపడలేదు. ఒకవేళ ఏదైనా రుణమున్నా అది ఈ ఇరవై సంవత్సరాల కాలదోషంపట్టిపోయింది" రవి నిర్మొహమాటంగా అన్నాడు.

"అలా అనుకుంటే సరిపోదు రవీ! తెంచుకుంటే పోయేదికాదు బాంధవ్యం. తండ్రి ఎంత దుర్మార్గుడైనా, తనయుడిగా నీ బాధ్యత తను నెరవేర్చకతప్పదు."

"నా బాధ్యత నాకు తెలుసు" విసురుగా లేచి పెరటివైపు నడిచాడు.

చల్లని తన నీడకు రమ్మని ఆహ్వానిస్తోంది మామిడిచెట్టు.

తను ఈవూరు వచ్చినప్పుడు తల్లి నాటిన మొక్క అది. ఈరోజుకది శాఖోపశాఖలుగా విస్తరించి చల్లనినీడనూ ఇస్తోంది. తీయని కాయల్నీ ఇస్తోంది.

చెట్టుపై కాకులు గోలగోలగా అరుస్తున్నాయి. అక్కడవున్న కాకిగూడుచుట్టూ చేరవున్నాయి ఎన్నో కాకులు.

అప్పుడే గూటిలో నుంచి బయటికి వచ్చిన కోకిలపిల్లను వింతగా, కోపంగా చూస్తున్నాయి కాకులు.

కాకిగూటిలో కోయిలపిల్ల. తనను వేరుగా చూడకుండా వుండివుంటే కోకిల పిల్ల మిగతా కాకిపిల్లలతో అక్కడేవుండిపోయేదేమో. కాని తనని వేరుగా చూడటంతో తనకిక అక్కడ స్థానం లేదనుకుంది. అటుఇటూ చూసి తుర్రుమనివెళ్ళిపోయింది. తనకు జన్మనిచ్చిన గూటిని, కాకితల్లిని ఎంత తేలిగ్గా విడిచిపోయింది!

అందులో స్వార్థంలేదు. ద్రోహమూ లేదు. తననూ, తన జాతినీ సంరక్షించుకునే ప్రయత్నంలోనే అలా చేసింది. రవికి ఏదో అర్థం స్ఫురించింది కోకిల గూటిని వదిలిపెట్టటంలో.

"రవీ! ఇలారా"

తల్లి పిలుపువిని లోపలికి నడిచాడు రవి.

శేషయ్యగారు తిరిగి చెప్పటం మొదలెట్టాడు.

"క్రిష్ణమూర్తి ఎంత కఠినుడైనా నీకు తండ్రి, మీ అమ్మకు భర్త. అతని అవినీతి వర్తనం మీద అలిగి ఆవిడ ఈ ఇరవై ఏళ్లుగా విడిగా ఉన్నా, అనుబంధం అంటూ ఒకటుంటుందిగదా! అందుకే వెళ్లి భర్తను కడసారిగా చూసి రావాలని నిర్ణయించుకుంది నీవుకూడా ఆమెతో వెళ్లి ఆయనకు అంత్యక్రియలుజరిపిస్తే బాగుంటుందని నా అభిప్రాయం"

"నా అభిప్రాయం కూడా చెప్పేను కదండీ - వెళ్లతీరాలన్నంత అనుబంధం నాకేం కన్పించలేదు." దృఢంగా అన్నాడు రవి.


"అలా అనుకుంటే ఎలా? ఈ రోజు నుంచీ నీవు క్రిష్ణమూర్తి ఆస్తికంతటికీ వారసుడివి పై చదువులు చదవడానికైనా, ఉద్యోగం వచ్చేవరకూ జరుగుబాటుకైనా నీకేలోటూ వుండదు. ఆలోచించుకోమరి"

"నేనన్నీ ఆలోచించే చెప్పాను. అగ్నిసాక్షిగా పెండ్లాడిన భార్యనుకాదని అవినీతిగా కాముక ప్రవృత్తే ధ్యేయం పెట్టుకున్న ఆ కృష్ణమూర్తి వారసత్వం నాకొద్దుగాక వద్దు, ఇక, అమ్మవెళ్లి కడసారి తన భర్తను చూసివస్తానంటే ఆమె సెంటిమెంటుకు నే నడ్డురాను." అంటూ బయటకు వెళిపోయాడు రవి.

అక్కడున్న ముగ్గురూ వెళ్తున్న అతని వైపు అలా చూస్తూనే వున్నారు.



...వచ్చీరాని వయసులో నూనూగు మీసాల ప్రాయం అది. అప్పటినుంచే నేను చిన్న చిన్న కవితలు, కథానికలు రాసేవాడిని. పదవ తరగతిలో నాకు మంచి పేరు వుంది. చదువులో మాత్రం తాజేలు నడక నడిచే వాడిని. అప్పటి నుంచే ఆడ పిల్లలంటే నాకు అమితమైన ఇష్టం కనుక క్లాస్‌లో ఆడవాళ్ళ పక్క బెంచీలో కూర్చొని, వాళ్ళను చూస్తూ కవితలకు ప్రాణం పోసేవాడిని. ఒకసారి మాస్టారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పనందున దానికి శిక్షగా చివర బెంచీపైన నన్ను నిల్చో పెట్టారు. నేను నిశ్శబ్దంగా నిలబడి వున్నాను. అప్పుడు సీత అనే అమ్మాయి, "నరసింహం చూడు ఎలా నిల్చున్నాడో, అచ్చం దిష్టి బొమ్మలా వున్నాడు కదూ! ....అంటూ ప్రక్కనవున్న అమ్మాయిలతో చెప్పి పకపకా నవ్వేసింది. సీత వేసిన



జోక్‌కు అందరూ నా వైపే చూడడంతో నాకు చాలా కోపం వచ్చింది. ఎలాగైనా సరే సీత మీద కక్ష సాధించాలను కున్నాను.

ఒక్కోసారి అనుకోకుండా సీత స్కూల్‌కి వెళుతోంది అదే తగిన సమయం అనుకొని ఆమెకు దగ్గరగా వెళ్ళాను. సీతలో మాట్లాడాలంటే ధైర్యం చాలటంలేదు. గుండె నిబ్బరం చేసుకొని— 'సీతా ..' అన్నాను అంతే! ఆ మాటతో ఆమె వెనక్కి తిరిగి చూసే సరికి ఆమె ముఖంలోవున్న ఆకర్షణ దెబ్బకు నా నోరు మూగ బోయింది. అంతలోనే, "ఏమిటి?"... సీతదగ్గర్నుంచి వినిపించింది. ఆ మాటలో హుందా తనం వుంది. "ఆ రోజు నన్నెందుకు అల్లరి చేశావ్...." అనేశాను. "ఏ రోజూ.... ?" తెలియనట్లు ప్రశ్నించే సరికి నాకు అమితమైన కోపం వచ్చింది. మనసు స్థిమితం చేసుకొని ఆ

'నరసింహం'


రోజు జరిగిన విషయం చెప్పాను. ఆ మాటలతో ఆమె బిగ్గరగా నవ్వుతూ "అయితే ఇప్పుడేం చేస్తావ్?" అంది. "....అహం. నేనేం చెయ్యను, నేనేం చెయ్యను........" అనేసి పరుగెత్తుకుంటూ స్కూల్‌కి వెళ్లాను. ఆ తర్వాత క్లాసులో ఆమెను చూడాలంటే చాలా భయం వేసింది. ఆమె మాత్రం నా వైపు అమాయకంగా చూస్తుండేది. ఇలా కొన్ని రోజులు గడిచి పోయాయ్. ఈ విషయం ఒకసారి మా స్నేహితుడితో చెప్పాను. వాడికి ఏమీ అర్థం కాలేదు. నేను పదే పదే ఈ విషయం వాడిని అడగడంతో వాడికి విసుగెత్తి.... "... ఏయ్-పోవోయ్ నిన్ను చూచి ఎందుకు నవ్విందో నాకేం తెలుసు" అన్నాడు. ఆ తరువాత సీతను గురించి నేను పెద్దగా పట్టించుకో లేదు. అలా కొన్ని రోజులు గడిచేకా అనారోగ్య కారణంగా సీత పదిరోజులు స్కూల్‌కి రాలేదు. నాకు చాలా బాధేసింది. ఆ బాధలో సీతపై కోపంపోయి ఇష్టం ఎక్కువైంది. కొన్ని రోజుల తర్వాత సీత స్కూల్‌కి వచ్చింది. "సీతా ఆరోగ్యం సరిగ్గా వుందా........" మామూలుగానే అన్నాను. "ఆఁ...." విసిపించినట్లుగా జవాబు చెప్పింది. నాకు మనసు కొంచెం కుదుట పడింది. "జరిగిపోయిన పాఠాలు ఎలా నేర్చు కుంటావ్?" అన్నాను. "ఏం చేస్తాం! నాకు చెప్పేవాళ్ళు ఎవరున్నారు?" దీనంగా పలికిన మాటలకు నాకు బాధవేసి— "నేను చెప్తాను. చెప్పించుకుంటారా?" భయంతో గుండెను గుప్పెట్లో పెట్టుకుని అన్నాను.

తను ఒక్కసారిగా నా వైపు చూసింది. నాకు శరీరంలో చెమటలు పట్టాయ్. అక్కడి నుంచి పరిగెత్తుకుంటూ వెళ్ళిపోవాలనుకున్నాను. "అర్థం అయ్యేటట్లు

చెప్తావా" అన్న సీత మాటకు కొండంత ధైర్యంవచ్చి "ఆఁ! చెప్తాను...."అన్నాను,

ఆ రోజు నుంచి ప్రతిరోజు వాళ్ళ ఇంటికి వెళ్ళి పాఠాలు చెప్పడం, ఆ రోజు హోమ్ వర్క్ పూర్తి చేసుకోవడం సహజమైంది. వాళ్ళ తల్లి దండ్రులూ ఏమీ అనుకునే వాళ్ళు కాదు. రానురాను మా పరిచయం ఎక్కువైంది, అమితమైంది; నా కథ గంగలో కలిసి పోయింది. ఒకసారి స్కూల్ రీసెస్ బెల్‌కు అందరూ చెట్లు క్రింద కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. నేను చెట్టుక్రింద నిల్చొని దూరంగావున్న సీతను 'ఇలా రా'... అన్నట్లుగా పిలవడంతో ఏమిటి....అన్నట్లు దగ్గరగా వచ్చి నిల్చున్న సీతను చూస్తున్న నేను కట్టలు తెంచుకొని ప్రవహిస్తున్న నదిలా ఆనందంతో పరవశించాను. "అక్కడ ఏం చేస్తున్నావ్" అన్నాను జవాబు చెప్పింది. "ఈ రోజు సాయంత్రం సినిమాకి వెళదాం నాతో వస్తావా...." అని అన్నాను. అంతే ఒక్కసారిగా ఆమె నా వైపు చురచురా చూసి, "హుఁ!" అని విదిలించుకొని, పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయింది. ఆమె అలా ఎందుకు వెళ్ళిందో నాకు అర్థం కాలేదు. క్లాసులో కూర్చున్నా మునుపటిలాగా నా వైపు చూడలేదు. నాకు ఏమీ అర్థం కాలేదు. నాకు తెలిసినంత వరకూ ఆమెతో నేను తప్పుగా ఏమీ మాట్లాడలేదు, ప్రవర్తించలేదు. అప్పటినుంచీ ఆమె నాతో పలకనూ లేదు. నన్ను చూసి భయపడనూ లేదు కనీసం నా వైపు చూడను కూడా లేదు.

ఇక ఆమెతో మాట్లాడ కూడదు అనుకున్నాను. ఆరోజు నుంచి నా బెంచీ మార్చి చివరి బెంచీలో ఒక్కడినే కూర్చొనే వాడిని. ఆమె ఇపుడు ఎలావుందో నాకు తెలియదు. కాని నాకు ఒకటే తెలియని అనుమానం - ఆమె అందరి ఆడపిల్లల్లాంటిది కాదు. ధైర్యంవున్న పిల్ల నాతో రావటం ఇష్టం లేకపోతే వెంటనే చెప్పవచ్చుగా, లేదా నేనేదైనా తప్పు మాట్లాడితే నిర్భయంగా అడగవచ్చుగా అనే సందేహం, సందేహంగానే మిగిలిపోయింది. ధైర్యంవున్న వ్యక్తి తన మనసులో మాటను దాపరికం లేకుండా ఎందుకు చెప్పలేకపోయిందా అనే సందేహం నా వూహకు అందక పోవడంవల్ల ఆ అమ్మాయి నాకు అప్పుడప్పుడు గుర్తొస్తుంటుంది. మరెవరికైనా ఈ సందేహానికి సమాధానం, ఆమె నా మీద కోపం చెందటానికి కారణం తెలుస్తుందేమో చూడండి!—



ప్రభు ప్రార్థన

పరలోకమందున్న దేవుని ప్రేమించే బిడ్డలు ఆయనతో "ప్రార్థన" ద్వారా సంబంధము కలిగియుంటారు. ముందుకాళ్ళమీద నిలబడి, కళ్లు తెరచి లోకంవైపు చూచే మనుష్యులకన్న, మోకాళ్ళను వంచి కళ్ళు మూసికొని దేవుడితో మాట్లాడే మనుష్యుడు, ఈ లోకాన్ని ఎక్కువగా అర్థం చేసుకోగలడు.

యేసుక్రీస్తు శిష్యులుకూడ ప్రార్థనాపరులే అయితే ప్రభువైన క్రీస్తు ప్రార్థించిన పిమ్మట, మార్చబడిన పరిస్థితులను చూచి వారు విస్తుపోయ్యారు. ప్రభు ప్రార్థించగ ప్రకృతిశక్తులు ఆయనకు లోబడేవి. కల్లోలమైన సముద్రం శాంతించి పెనుతుఫాను అణచబడేది. దుష్టశక్తులు పారిపొయ్యేవి. ఆయన ప్రార్థింపగ పరలోకపు వెలుగుతో ఆయన ముఖం రూపాంతరం పొందేది. మృతుడుకూడ లేచి జీవముతో నిలబడేవారు ఆయన ప్రార్థింపగా దేవదూతలు దిగివచ్చి ఆయనను బలపరచేవారు. తండ్రియైన దేవుడుకూడ ఉరుము ఉరిమినట్లు ఆకాశమునుండి బదులు పలికేవాడు. ఏదో ఒక పద్ధతి ప్రకారం పలికే ప్రార్థనలకు, పరలోకమును ప్రకృతి శక్తులను కదలించే ప్రార్థనలకు, తేడా కొట్టొచ్చినట్లు కనిపించేది.

ప్రార్థనలో ఇటువంటి అద్వితీయ శక్తిని అతని శిష్యులు "ప్రభువా! ఇలా ప్రార్థించటం మాకుకూడ నేర్పమని" వేడుకొనియున్నారు. అయితే క్రీస్తు కలిగిన మనస్సుతో, క్రీస్తుకున్న ఆత్మతో ప్రార్థించిన ప్పుడు మనముకూడ మన ప్రార్థనలకు జవాబులు పొందగలమని చెప్పుటకు ఎటువంటి సందేహమూ లేదు.

తన శత్రువులను ప్రేమించి, తన్ను హింసించినవారికోసం ప్రార్థించి పాపములో నశించిపోతున్న మానవాళిని ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో ప్రేమించి తన ప్రాణాన్ని వారికోసం సమర్పించిన క్రీస్తుగూర్చి తెలుసుకొన్నారా?

ఉచితం !

కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర మానవాళికి ఆయన చేసిన కమనీయ బోధలు తెలియజేసే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా వెంటనే మాకు వ్రాయండి. పోస్టుఖర్చులు మేమే భరించి వెంటనే మీకు పుస్తకం పంపుతాము.

ఉచితం !

డా. ఎన్. జాన్ దేవిడ్,
పోస్టు బాక్సు నెం. 14,
చిలకలూరిపేట
గుంటూరు జిల్లా.

GOSPEL MESSAGE INSERTED BY FARCORNERS

మళ్ళింపు

ఇంద్రగంటి జానకీబాల



నేను ఉలిక్కిపడి లేచాను. అంతా నిశ్శ
్దంగా వుంది. రివ్వున తిరిగే ఫ్యాను
శబ్దం ...టిక్ టిక్ మంటున్న గడియారం.
మళ్ళీ తలుపుమీద ఎవరో కొట్టిన శబ్దం.

మంచంమీంచి లేచి లైటు వేశాను. రా
ఒంటిగంటైంది. శ్రీలేఖ ఆదమరచి నీ
పోతోంది. బాబు దూరంగా జరిగి మం
మీంచి కిందపడేలా వున్నాడు. పా

మంచం మధ్యగా జరిపి ముందుగదిలోకి వెళ్ళాను.

"ఎవరూ" అన్నాను.

"నేనే"–

రాజు కంఠం నాకెప్పుడూ గుర్తే. చటుక్కున తలుపు తీశాను.

ఎదురుగా రాజు చిన్న బ్యాగ్‌తో నిలబడి వున్నాడు.

"అరే, ఇంత అర్ధరాత్రి దిగావేమిటి? ఎక్కడినుంచి" అన్నాను.

"హైద్రాబాద్‌నుంచి" అంటూ లోపలికొచ్చాడు. అతన్ని చూసి ఒక్కక్షణం ఆశ్చర్యపోయాను.

బాగా చిక్కిపోయాడు. గడ్డం పెరిగి వుంది. అలసటగా వున్న కళ్ళల్లో నిద్రలేమి వల్ల ఎర్ర జీరలు. సూర్యాస్తమయ సమయంలో నీలాకాశంలో మబ్బుల చాటు నుంచి చెదిరిన కిరణాల రేఖల్లా వున్నాయి. ముఖమంతా పీక్కుపోయినట్లుంది.

"వదిన నిద్రపోతోందా" అన్నాడు.

"అర్ధరాత్రి నిద్రపోక ఏం చేస్తారు" అని నవ్వాను.

"ఏమిటి విశేషాలు, ఎన్ని గంటలకి బయలుదేరావ్?"

"సాయంత్రమే బయలుచేరాను. బస్సు ఫెయిలయి లేటయింది."

"ఏమైనా తిన్నావా"

"మధ్యలో భోజనం చేశాను" అన్నాడు కాని నాకు నమ్మకం కుదరలేదు. అయినా ఆ సమయంలో బలవంతం చెయ్యదల్చుకోలేదు. రాజు నాకు సొంత తమ్ముడు కాకపోయినా అంతకంటె ఎక్కువగా వుంటాడు. నన్ను అన్నయ్యా అని పిలవడు కిరణ్ అనే అంటాడు. శ్రీలేఖని వదిన అంటాడు. తేలగ్గా, దాపరికం లేకుండా వుండే రాజంటే నాకెంతో యిష్టం. మా కలయిక, స్నేహం ఎప్పటినుంచి అంటే తేదీలు, వారాలు చెప్పలేముగాని చాలా కాలంగా మేము మిత్రులం. వాడు చేసే కొన్ని పనులు చికాకు కలిగించినా, వాడిమీద ప్రేమ చెదిరిపోదు, ఆప్యాయత అణగారిపోదు. "పడుకో, అలసిపోయినట్లున్నావ్" అన్నాను బద్ధకంగా ఆవలిస్తూ.

"లేదు. నిద్రపోవటానికి రాలేదు. నీతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడదలచి వచ్చాను" అన్నాడు గంభీరంగా.


నేను ఆశ్చర్యపోయాను. అర్ధరాత్రి దిగిన వెంటనే ఏదో చెప్పాలంటున్నాడంటే ఏదో వుందనిపించింది. నా భావాలు బయటికి కనిపించకుండా–వాడిపక్కనే సోఫాలో కూర్చుంటూ

"రేపు మాట్లాడుకోకూడదూ" అన్నాను భుజంమీద చెయ్యి వేసి–నాకు యింకా బద్ధకం వదల్లేదు. రాజు నా వొళ్ళో తల దాచుకొన్నాడు ఏడుస్తున్నట్లు అనుమానం వేసింది నాకెలాగో అనిపించింది. ఒక మగాడు మరొక మగాడిదగ్గర అంత తేలిగ్గా ఏడ్వడం కొంచెం యిబ్బందిగా అనిపించింది కాని వాడి స్థితికి చలించిపోయాను. ఎంతో బాధ, లోపల యిముడ్చుకోలేని ఆవేదన వున్నాయని గ్రహించాను. నిశ్శబ్దంగా వాడిని ఓదార్చాను. ఇద్దరం మూడో అంతస్తుపైకి, డాబామీదకి వెళ్ళాం,- అమావాస్య వెళ్ళిన తొలి రోజులు–అర్ధరాత్రి దాటిన సమయం–వెన్నెలకాని మసక వెలుగు వ్యాపించి వుంది–నలుపు, నీలం కలిసి ఆకాశం విరిగిన పాలు వొలకబోసినట్లుంది. గాలిలో సన్నగా చలి కలిసి, హాయిగా వుంది. నాలుగు గోడల మధ్య ఫ్యానుగాలిలోంచి ఆరుబయట కొస్తే ఎ.సి. లోకి వచ్చినట్లుగా అనిపించింది. నాకు నిద్రమత్తు వదిలింది. రాజు చెప్పబోయేది ఏమైనా వినాలని సిద్ధంగా వున్నాను. ఇద్దరం పిట్టగోడమీద కూర్చున్నాం.

రాజు నిశ్శబ్దంగా సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు.

"ఊం- చెప్పు" అన్నాను.

నాకేసి నిశితంగా చూస్తూ "నేను ఒక అమ్మాయిని ప్రేమించాను" అన్నాడు.



అది అంత అనూహ్యమైన విషయం కాకపోయినా కొంచెం వులిక్కిపడ్డాను. నా నరాల్లోంచి రక్తం వేగంగా ప్రవహిస్తున్నట్లనిపించింది—

రాజు చెప్పడంలో కనబరిచే దర్పం, ఆర్టిఫిషియాల్టీ, ఏోజూ నాకొంచెం చిరాకు కలిగించినా సరిపెట్టుకుని వూరుకున్నా.

"భేష్ బాగుంది. ఆలస్యమెందుకు?" అన్నాను.

"దేనికి ఆలస్యం" ఎదురు ప్రశ్న వేశాడు.

"పెళ్ళికి" అన్నాను.

"అదంత సులభంగా జరిగేది కాదు" అన్నాడు విషాదంగా ముఖం పెట్టి.

"ఏం? కుల మతాలా" అన్నాను.

నేను అనుకోకపోయినా కొన్ని విషయాలు మాట్లాడుతుంటే నా కంఠస్వరం వ్యంగ్యం ధ్వనిస్తుందేమోనని నాకే అనుమానం వేస్తుంటుంది. ఎన్నోసార్లు సరిదిద్దుకోవాలని అనుకుంటూ వుంటాను-అది నా స్వభావం? అందుకే దిద్దుకోలేకపోతున్నాను. ముఖ్యంగా ఈ ప్రేమ వ్యవహారాలంటే నాకు పరమ అసహ్యం, చిరాకు. మనుషుల్లో మానసిక బలహీనతల వల్ల వచ్చే రోగాల్లో ప్రేమ ఒకటని నేను పూర్తిగా నమ్ముతాను. ప్రేమించటం, వాళ్ళకోసం విరహ ముఖంపెట్టి కూర్చోడం, వాళ్ళ కోసం గడ్డాలు పెంచడం, తాగిపడిపోవడం లాంటివి నాకు మరీ అసహ్యం కలిగిస్తాయి. అందుకే ఆ మాటలొస్తే నాలో హేళన, వ్యంగ్యం తలెత్తుతాయి.

ఒక్క నిమిషం నిశ్శబ్దంగా వూరుకుని "ఆమెకి యింతకు పూర్వమే పెళ్ళయింది" అన్నాడు తాపీగా—

నా పక్కలో బాంబుపేలినట్లు వులిక్కిపడ్డాను. ఇది పూర్తిగా వ్యతిరేకించే విషయం నాకిలాంటి సమస్యలంటే మరీ చిరాకు,

"అయితే ఇంక ప్రేమేమిటి" అన్నాను.

"ఏం ఎందుకుండకూడదు ? పెళ్ళయితే ప్రేమించటానికి అర్హత కోల్పోతారా ?" అన్నాడు.

నాలో కోపం చర్రున లేసింది, "పిచ్చిగా మాట్లాడకు, జీవితాల్లో సమస్యలు సృష్టించుకొని, అశాంతిపాలై అదేదో ప్రేమో, దోమో అవడం నాన్సెన్స్ " అన్నాను దురు

సుగా,

రాజు కాస్త డల్ అయ్యాడు. నెమ్మదిగా అన్నాడు. "అంతే కాదు ఆమెకి ఇద్దరు పిల్లలు వున్నారు" అని

ఈసారి నేను షాకై పోయాను, ఒళ్ళు మండిపోయింది. సాచి లెంపకాయ కొట్టాలన్నంత కోపమొచ్చింది. తమాయించుకున్నాను, అయినా అందులోంచి రాజు సంస్కారమేదో లాగలని "విడో నా" అన్నాను.

"కాదు" అన్నాడు తలొంచుకుని—

నాకు మొట్టమొదటిసారిగా రాజుఅంటే ఎక్కడలేని అసహ్యం, ఏవగింపు కలిగాయి. వెంటనే నేనేమీ మాట్లాడలేకపోయాను. అతనివంకే పరీక్షగా చూస్తూ కూర్చున్నాను. నా మనోభావాలు చదవగలిగిన రాజు నిట్టూర్చి

"నన్నీ ప్రపంచంలో ఎవరూ అర్థం చేసుకోలేరు" అన్నాడు విరక్తిగా:

నాకు వాణ్ణిచూస్తే ఎంతో జాలేసింది. ఎంతో కొంత బాధా ఆవేదనా, తెగని సమస్య పెట్టుకుని నాకోసంవచ్చాడు, వాణ్ణి సముదాయించడం, వాడి కష్టంలో పాలు పంచుకుని, ఓదార్చడం, పరిష్కరించడానికి ప్రయత్నంజెయ్యడం నా కనీసధర్మం అనుకుని నన్ను నేను తమాయించుకుని

"అసలు సంగతేమిటి" అన్నాన.

నేనిచ్చిన మాట ఆసరాకి రాజు ధైర్యాన్ని కూడతీసుకుని.

"ఆమె కిద్దరు పిల్లలు, ఆమె లేనిదే నేను బ్రతకలేను. ఆమె కూడా అంతే, ఆమెకి భర్తంటే అసహ్యం—కాని పిల్లలు కావాలి-నేనామె పిల్లల్ని ఎంతవరకు భరించగలనో తేల్చుకోలేకుండా వున్నాను ఆమెమాత్రం నాతో నరకానికైనా రావడానికి సిద్ధంగా వుంది-, ఆమెకీ నాకూ విడదీయరాని మానసికానుబంధం ఏర్పడింది. బహుశ అది ఈ జన్మదికాదేమో, ఏన్నో జన్మల అనుబంధం కావచ్చు" అన్నాడు భావుకతలో తేలిపోతూ-

"ఛట్, నాన్సెన్స్-పిచ్చికబుర్లు, జన్మజన్మల అనుబంధాల సినిమాకబుర్లు చెప్పకు. నాకున్న కాస్త ఓర్పు నశిస్తుంది, విషయం చెప్పు" అన్నాను కటువుగా.

"ఏముంది చెప్పడానికి" అంటుంటే రాజు కళ్ళల్లో నీరు తళుక్కుమంది. అంత గంభీర వాతావరణంలోనూ నాకు నవ్వొచ్చింది, కాని ఆ క్షణంలో నేను నవ్వితే రాజు ఆ మూడో అంతస్థు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటాడేమోనని ఆపుకున్నాను.

"అసలేం జరిగిందో చెప్పు" అన్నాను

రాజు చెప్పటం మొదలుపెట్టాడు—

"నాకు మెలకువ వచ్చేసరికి బాగా పొద్దు పోయింది కళ్ళు మంటలుగా వున్నాయి. మంచం మీంచి లేవబుద్ధి కాలేదు. బద్ధకంగా పడుకునే వుండిపోయాను రాత్రి రాజు చెప్పిన విషయాలు ఒక్కొక్కటీ జ్ఞాపకం రావడం మొదలుపెట్టాయి కొత్త కథేమీ కాదు. అందమైన ఆమెతో పరిచయం—ఎవరో ఏమిటో తెలీకుండా తొలిచూపులో ప్రేమించేయడం, దాని ఆమె recepro-cate చెయ్యటం—ఆ తర్వాత ఆమె భర్తంటే యిష్టం లేదని, ఆమె అతని దగ్గర నానా అవస్థలు పడుతున్న వైనం—ఎలాగైనా తనదానిగా చేసుకోటానికి రాజు పడే ఆరాటం—ఒక్కొక్కటీ చిత్ర విచిత్రమైన రంగులతో నాకళ్ళముందు కదలటం మొదలుపెట్టాయి.

ఈ పెళ్ళి అనేమాటకి అర్థం ఏమిటి? ఇద్దరు వివాహం చేసుకున్నాక అభిప్రాయాలు కలవక పోతే? ఇష్టం ఏర్పడక పోతే విడిపోవడమేనా? ఇలాంటి అవకతవక అనుబంధాలు పెంచుకుని జీవితాన్ని నాశనం చేసుకోవడమేనా? వారిమధ్య పసి హృదయాలు నలిగి నాశనమవడమేనా? అసలు భార్యాభర్తల మధ్యనే కాదు. ఏ యిద్దరి వ్యక్తుల మధ్యనైనా ఏకాభిప్రాయాలు వుంటాయా? ఏవో కొన్ని కలుస్తాయి. ఏవో భేదాభిప్రాయాలుంటాయి

ఇద్దరి ఆఫీసర్ల మధ్య, ఇద్దరు మినిష్టర్ల మధ్య—ఇద్దరి డాక్టర్ల మధ్య—మరిద్దరు వుపాధ్యాయుల మధ్య, అక్కా తమ్ముళ్ళ మధ్య—తండ్రీ కొడుకుల మధ్య, తల్లీ కూతుళ్ళ మధ్య, ఏ యిద్దరి మధ్య మాత్రం అంత విడదీయరాని పొత్తు వుంటుంది? అయితే ఏ యిద్దరిలో ఎలాంటి భేదాభిప్రాయాలున్నా ఫర్వాలేదు. కాని భార్యాభర్తల మధ్య వుండకూడదు. వుండటానికి వీల్లేదు. ఎంత అసంభవం? ఎంత దురదృష్టం—, వారిద్దరిమధ్య ఏ గొడవలున్నా అవి లోకానికి కావాలి, అందులో ఎందరో కొందరు తలదూర్చాలని వాటిని ఆసరాగా చేసుకుని తమ స్వలాభం చూసుకోవాలని వేచివుంటారు.

ఆలోచనల్లో సతమతమైపోయాను. నా పడకగది తలుపు ఓరగా వేసి వుంది. ఆ సందులోంచి శ్రీలేఖ సన్నంగా, నాజూకుగా ఎంతో అందంగా కనిపిస్తోంది. డైనింగ్ టేబుల్ మీద ఏవో సర్దుతోంది నాభార్యగా కాకుండా చూస్తుంటే, ఒక పిల్లాడు పుట్టినా ఆమెలో అందం ద్విగుణీకృతమైందేగాని, తగ్గలేదు. ఈమెలో వున్న ఏ కొన్ని అసంతృప్తులనో ఆసరాగా చేసుకుని, ఆమెని ఎవరైనా వక్రమార్గం పట్టిస్తే? ఈమె నా శ్రీలేఖ నాక్కాకుండా, నా బాబుకి లేకుండా ఎక్కడికో- ఏ దూరతీరాలకో వెళ్ళిపోతే- ఆ ఊహ నాగుండెను చురుక్కుమని కాల్చింది.

ఒక్కసారివులిక్కిపడి లేచికూర్చున్నాను. అదే సమయానికి శ్రీలేఖ లోపలికొచ్చింది. నవ్వుతూ, ఆప్యాయంగా నా దగ్గరకొచ్చి

"ఏమిటా నిద్ర, ఎంత టైమయిందో తెలుసా, రాత్రంతా కబుర్లే అనుకుంటా- లేవండి, అరగంటలో తెమలాలి ఆఫీసుకి" అంది నా భుజంమీద తడుతూ-

ఇందాకటి నా పైశాచికమైన ఊహ పటాపంచలైంది-

లేస్తూనే గడియారంకేసి చూశాను తొమ్మిదిన్నర-చకచకా నాపనిలోపడ్డాను.

గ్యారేజులోంచి కారు తీస్తుంటే నాతో కూడ వచ్చింది శ్రీ.

"రాజు ఇంతవరకు లేవలేదు" అంది. నేను మాట్లాడకుండా వూరుకున్నాను అమాయకంగా, నిష్కపటంగా వున్న శ్రీలేఖ ముఖం చూస్తే నాకెంతో సంతోషం కలిగింది. నేనెంతో అదృష్టవంతుణ్ణి అనుకున్నాను కారుతో గేటుదాకా వచ్చి.

"త్వరగా వచ్చేయండి సాయంత్రం అంతా ఎక్కైనా వెళ్దాం" అంది నన్ను సాగనంపుతూ.


"ఓ. కే-" అన్నాను నా కారు స్పీడు అందుకుంది. నా మనసునంతా రాజు సమస్య చుట్టేసివుంది ఒక్కొక్క క్షణంలో చిరాకుగా వుంది. మరో క్షణంలో జాలేస్తోంది. కొంచెం ఆలోచిస్తే, రాజునెలా రక్షించాలా అని భయం వేస్తోంది వదిలేస్తే రాజు గాలివాటుకి కొట్టుకుపోయి ఏమైపోతాడా అని బెంగేస్తోంది- మనసంతా కలగాపులగంగా అయిపోయి అశాంతిగా వుంది.

ఆఫీసుల్లో ఏవో కొన్ని ముఖ్యమైన కాగితాలు మాత్రం చూశాను. నిజానికి రాజు సమస్యని నేనేవిధంగానూ పరిష్కరించలేను. నోరుమూసుకుని ఆ విషయం మర్చిపొమ్మంటే వొప్పుకోడు. తాను సారథ్యం వహించి చెయ్యాల్సినంత గొప్పపనేం కాదు ఇది. పైగా చాల న్యూనతగా, అవమానంగా అనిపిస్తోంది. నామనసుకి ఏమాత్రం నచ్చని విషయానికి నేనే విధంగా మద్దతు ఇవ్వగలను?—

అనుకున్న దానికంటె ముందుగానే యింటికొచ్చేశాను. నాకు గుమ్మంలో శ్రీలేఖ ఎదురైంది.

"రాజుకి వొళ్లు తెలియని జ్వరంగా వుంది, మూసిన కన్ను తెరవలేదు" అంది గాభరాగా.

నేను బట్టలైనా మార్చుకోకుండా రాజు పడుకున్న గదిలోకి వెళ్ళాను. అతని ముఖం మరీ ఎర్రగా కందగడ్డలా వుంది. నుదుటిమీద చెయ్యివేశాను. పేలిపోతోంది. ఒక్క-



సారి నా హృదయం జాలితో చలించి పోయింది. దుఃఖం గుండెలో గుబగుబలాడింది. నాకన్నకొడుకు యిలాంటి అర్థరహితమైన సమస్యలతో సతమతమవుతుంటే ఏం చేస్తాను?—అని ప్రశ్నించుకని—

ఎలాగైనా కాపాడుతాను—అనుకున్నాను. ఇది నాకొక సవాల్ అనిపించింది.

డాక్టరు వేణుగోపాలరావు నాకుమంచి మిత్రుడు, మేమిద్దరం కలిసి ఇంటర్ చదువుకున్నాం. అదీకాక ఇద్దరం ఒకే వూళ్లో స్థిరపడటంతో మా స్నేహం వృద్ధి అయింది. అతనికి స్నేహితులంటే ప్రాణం. స్నేహానికి ఎంతో విలువ ఇస్తాడు, స్నేహం కోసంతన గుండెతీసి చేతిలో పెట్టమన్నా పెడతాడు.

వెంటనే రాజుని తీసుకుని వేణు దగ్గరకి వెళ్ళాను—ఈ మధ్య మేమిద్దరం కలసిచాలా కాలమైంది. నన్ను చూసి ఎంతో ఆనంద పడిపోయాడు. రాజుకి జ్వరం చూసి, మందులురాసి, ఇంజక్షన్ కూడా చేశాడు.

నేనింక వెళ్ళిపోదామనుకుంటే "పేషెంట్లు ఎక్కువలేరు ఒక అరగంటలో అయిపోతారు. వుంటావా, కలిసి చాలా రోజులైంది" అన్నాడు.

అతనా మాటలు అంటుంటే నా మనసులో చిత్రమైన ఊహ తళుక్కుమంది నాకలాంటి మంచిమిత్రుడున్నందుకు ఆనందం వేసింది:

"డోంట్‌వర్రీ. నాకార్లో రాజుని యింటి దగ్గర దింపేసి రమ్మంటాను" అని డ్రైవర్ని పిలిచి చెప్పాడు.

నేను రాజుదగ్గరకెళ్ళి "ఒక గంటలో వస్తాను నువ్వెళ్ళి **rest** తీసుకో" అన్నాను.

అక్కడున్న మెడికల్ మేగజైన్లు తిరగేస్తూ కూర్చున్నాను. అది వేరొక ప్రపంచం అందులోనే నిరంతరం ఈదుతూ, అప్పుడప్పుడు ఈ మరో ప్రపంచపు గట్టు మీద కాస్సేపు సంచరిస్తారు డాక్టర్లు అనిపించింది.

వేణు పని ముగించుకుని వచ్చాడు. ఇద్దరం అతని ప్రైవేట్ రూమ్‌లోకి వెళ్ళి కూర్చున్నాం—అతను కాస్సేపు తన రొటీన్ గురించి చెప్పాడు. పాలిటిక్స్ గురించి, కాలేజీ సీట్ల గురించి ప్రవాహంలా మాట్లాడేస్తున్నాడు—నేనూ మాటకారినైనా ఆరోజు ఎందుకో ఎక్కువ ఉత్సాహంగా మాట్లాడలేక పోతున్నాను. వేణు రెండు మూడు సార్లు అదే అన్నాడు. "ఎందుకింత డల్‌గా ఉన్నావు? వంట్లో బాగుండటం లేదా?" అన్నాడు చివరికి. నేను నవ్వాను. "సిన్సియరైన డాక్టరు వనిపించుకున్నావు" అన్నాను.

"లేకపోతే ఏమైనా అనుమానముందా?" అన్నాడు. నెమ్మదిగా రాజు విషయం చెప్పడం మొదలుపెట్టాను. అతను నేనూహించినంత ఆశ్చర్యపడలేదు. ఇలాంటివి సహజమేనన్న ధోరణిలో వున్నాడు. నాకున్న అభిప్రాయాన్ని జోడించి

చెప్పాను. వేణు నవ్వి

"సీకళ్ళతో విషయం చూస్తే, అర్థం లేనిదిగా వుంటుంది. అందులో ఇరుక్కు-పోయినవారి బాధ మనం చెప్పలేం—" అన్నాడు "అది సరే కాని నేనొక్క అభ్యర్థన చెయ్యబోతున్నాను—నువ్వు నాకు సహాకరిస్తావా" అన్నాను.

"దేన్నికైనా నేను సిద్ధమే—ఈక్షణంలో తిరుపతిలో పెళ్ళి చేద్దామన్నా నేను రెడీ" అన్నాడు.

"దేవస్థానాలు అపవిత్రం చెయ్యడమెందుకులే. అసలు నాప్లాను విను" అని మొదలు పెట్టాను. నేను చెప్తున్నంతసేపు భయపడుతూనే వున్నాను అంతా వినేసి పగలబడి నవ్వుతాడేమోనని,

అయితే వేణు నవ్వలేదు. గంభీరంగా వూరుకున్నాడు—

ఇద్దరం అయిదు నిముషాలు నిశ్శబ్దంగా ఆలోచిస్తూ కూర్చుండిపోయాం—,

ఓ.కే," మిగిలిందంతా, నేను చూసుకుంటాను" అన్నాడు ఒక్కసారి నిద్రలోంచి మేలుకున్నట్లు.

"సో! ఐ విల్ మీట్ యు టుమారో" అన్నాను.

ఆ జ్వరం నాలుగు రోజులకి గాని తగ్గలేదు. రాజు మరీ చిక్కి శల్యమైపోయాడు. ఆ సాయంత్రం నేను రాజుని తీసుకొని వేణు దగ్గర కెళ్ళాను వేణు మళ్ళీ రాజుని పరీక్ష చేసి—ప్రశ్నల వర్షం కురిపించటం మొదలు పెట్టాడు—నేను చెవులు అటువైపే వేసి, ఏదో చూస్తూన్నట్లు కూర్చున్నాను.

"చాలా రోజులుగా మీకు సాయంత్రాల వేళ కొంచెం జ్వరం తగులుతోందా"

"ఏమో నేనెప్పుడూ చూసుకో లేదు"

"పోనీ జ్వరం వున్నట్లు ఫీలయ్యారా"

"వుండేదను కుంటాను" అన్నాడు.

"మీకు దగ్గు వస్తూవుంటుందా" వేణు ప్రశ్నకి రాజు చిన్నగా నవ్వి

"నేను చైన్‌స్మోకర్ని. నాకు దగ్గువస్తే ఆశ్చర్యమేముంది" అన్నాడు.

"ఆశ్చర్యం లేదు. ఆపద వుంది" అన్నాడు వేణు సీరియస్‌గా-

నాకొక్కసారి కోపం వచ్చింది.

"రాజూ-నువ్వేం చంటి పిల్లాడివి కాదు. అడిగిందానికి సరిగ్గా సమాధానం చెప్పడం నీ బాధ్యత" అన్నాను.

"ఓ కే" అన్నాడు.

వేణు రక్త పరీక్షకి రక్తం తీసుకున్నాడు రేపు X ray తీయాలని చెప్పాడు. నాలుగు రోజులు తన observation లో వుండాలన్నాడు. అతని మాటలు వింటుంటేనే రాజు ముఖంలో ఆందోళన కనిపించింది-అయినా నిర్లక్ష్యంగా

"మీరనుకున్న రోగాలేమీ నాకుండవు" అన్నాడు.

"మంచిదే-అదే కావల్సింది. అయినా మా దగ్గరకొచ్చాక పూర్తిగా మా విధి మేము నిర్వర్తించాలిగా" అన్నాడు—కొన్ని మందులురాసి నాకిచ్చాడు. ఇద్దరం బయలుదేర యింటికొచ్చేశాం-


నేను స్నానంచేసి వస్తుంటే రాజు అద్దం ముందు నిలబడి తన ప్రతిబింబాన్ని పరీక్షగా చూసుకోవడం కనిపెట్టాను. నన్ను దూరంగా చూసి అద్దం ముందనుంచి వచ్చి మంచంమీద వాలిపోయాడు. నాకెంతో జాలేసింది.

o o o

"నాకిలాంటి రోగం వస్తుందని కలలో కూడా అనుకోలేదు" అన్నాడు భయాందోళనలతో.

"అన్నీ మనం అనుకున్నట్లే జరగవు. ముందు ఆరోగ్యం ముఖ్యం" అన్నాను హితవు చెప్తూ.

రాజు దగ్గరనుంచి తల తిక్క సమాధానమేమీ రాలేదు. అతని ముఖం చూస్తే పశ్చాత్తాపంతో వేగి పోతున్నాడని అర్థమైంది. అదే అదననుకొని చిన్న వుపన్యాసం దంచాను - నీ అశ్రద్ధవల్ల, లేనిపోని సమస్యల్ని తెచ్చి పెట్టుకోవడం వల్ల ఇలా జరిగిందని గట్టిగా చెప్పాను.




ఇదిగో!
పెప్పర్‌మెంట్ రుచి కలిగిన ఒక చాక్‌లెట్ బిస్కట్

స్క్రంచ్

కరకర తినే చక్కని తినుబండారం

భారతదేశంలో ఈ రకం రెండు రుచుల తియ్యని తినుబండారం ఇదే మొదటిసారి—చాక్‌లెట్ మరియు మింట్ కలసినది. మృదువయినది. రుచికరమైనది. ఎక్కువ చాక్‌లెట్ క్రీమ్‌తో వున్నది—గోధుమవన్నెగల కరకరలాడే రెండు అందమైన బిస్కట్ల మధ్యవున్న పెప్పర్ మెంట్ రుచిగల చాక్‌లెట్. ఇటువంటి దానిని మీరు యింతవరకు ఎప్పుడు రుచి చూడలేదు. ఇప్పుడే ఒక్క ప్యాకెట్ బిస్కట్ తీసుకోండి. కరకర నములుతూ తినండి. స్క్రంచ్... స్క్రంచ్...స్క్రంచ్...



స్క్రంచ్ కరకర తినే చక్కని తినుబండారం

ట్రూ బిస్కట్లు తయారుచేసేవారు అందచేస్తున్న సరిక్రొత్త తినుబండారం

HTM-AFL-2345

రాజు రూంలో అన్నీ అతని కోసం ప్రత్యేకంగా అమర్చాము. బాబు చనువుగా రాజు దగ్గరకు వెళ్ళబోయినా అతను బాబుని కనీసం తాకకుండా తిప్పి పంపే వాడు....,

రాజు మూడు వేళలా శ్రీలేఖ యిచ్చిన మందులు, పాలు, గుడ్లు తీసుకుంటున్నాడు. తన మందుల పేర్లు కూడా అడక్కుండా తన మందు తనే అతి శ్రద్ధగా తెల్ల మందు, పచ్చబిళ్ళ, ఎర్ర బిళ్ళ అంటూ వేసుకుంటు న్నాడు - సమయం దొరికి నప్పుడల్లా అద్దంలో చూసుకుంటూ కనిపించేవాడు.

రాజుని మరో నెల్లాళ్ళు వుంచే గలవు గురించి మాట్లాడటానికి హైద్రాబాద్ బయలు దేరాను.

రాజు ముఖంలో విరహంతగ్గింది. అతను ఏ విషయం గురించి వూగిపోతూ వచ్చాడో అది వల్చబడింది. ఆ వూపు తగ్గింది - కొన్ని సందర్భాలలో ఒక విషయం గురించి యోచించి యోచించి చివరికి విసుగొచ్చి ఇదంతా ఏమీ జరక్కుండా వుంటే బాగుండునని అనిపిస్తుంది. అతి కష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చి నప్పుడు కొన్ని గంటలు, రోజులు మధన పడ్డాక విరక్తి, విసుగు కలిగి ఆ సమస్య నుండి పారిపో వాలనిపిస్తుంది -

రాజుని నిశితంగా పరిశీలిస్తే అదే స్థితిలో వున్నాడని పించింది. నాక్కావల్సింది కూడా అదే. అందుకే మాట్లాడకుండా వూరుకున్నాను.

నేను హైద్రాబాద్ నుంచి తిరిగొచ్చే సరికి రాజు బాగా కోలుకున్నాడు కాని అతనిలో అనారోగ్య భయం పూర్తిగా పోలేదు. అసలే బేల మనస్తత్వం కలవాడ వడంతో మరీ బెంబేలు పడిపోయాడు—

చూసే వాళ్ళకి అతను బాగానే వున్నా అతనికి మాత్రం సంతృప్తి కలగడం లేదు.

రెండు నెలలు గడిచి పోయాయి. రాజు ఇప్పుడు బాగున్నాడు. వేణు అతనికి జాగ్రత్తలు చెప్పి, మందు లేవో రాసిచ్చాడు. ఆ రోజే నా కేరాఫ్ కి రాజుకి వైజాగ్ ఒదిలీ అయినట్లు ఆర్డరు వచ్చింది - హైద్రాబాద్ వెళ్ళి రిలీవ్ అయి వైజాగ్ వెళ్ళాలి.

రాజు స్వేచ్ఛగా వూపిరి పీల్చుకోవడం-నేను గమనించాను. రాజు వెళ్ళిపోతే ఇల్లంతా బోసి పోయింది.

o o o

"నాకెంత పెద్ద పార్టీ యిస్తావో మరి" అన్నాడు వేణు నవ్వుతూ.

"పార్టీ ఎందుకు?" అన్నాను దబా యింపుగా.

"ఎందుకా! లేని రోగానికి వైద్యంచేసి నందుకు" అన్నాడు.

"వెరి సింపుల్... ఎక్కువళ్ళు వస్తుంటే ఏదైనా షాకింగ్ న్యూస్ చెప్పి, మళ్ళిస్తే అవి పోతాయి - ఇదీ అంతే"

"పైగా మనిషి తనని తను ప్రేమించు కున్నట్లు ఎవ్వరినీ ప్రేమించడు, ఎదుటి వారిని ప్రేమించినా, అందులోనూ స్వార్థం వుంటుంది. ప్రేమించ కుండా వుండలేని మనసుకి ప్రేమించడం సుఖం - ఆ సుఖం కోసం ప్రేమిస్తాడు అంతే" అన్నాడు.

నా వాదం ఎంత తల తిరుగుడుగా వుందో వేణు కనిపెట్టాడు.

"అంత సులువుగా తీసేయకు. అంతా రాజులా వుండరు. అతను సున్నితమైన వాడు, భయస్తుడు. అందుకని నీ ప్లాను నెగ్గింది" అన్నాడు వేణు.

"సరే-లేని రోగానికి మందిచ్చిన ఘనత నీకే దక్కింది"- అన్నాను.

వేణు పకపకా నవ్వేశాడు "ఆ మందులు ఎవరికైనా యివ్వచ్చు, అతనికి మందుల పరిజ్ఞానం బొత్తిగా లేక పోవడం కూడా మన అదృష్టమే" అన్నాడు.

ఆ రోజు రాత్రి నాకు చాల కాలం తర్వాత బాగా నిద్ర పట్టింది.

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు డబ్బు

(హారిక ప్రయత్నించేలోగా గాంధీ విడుదల అయ్యాడు పోలీస్ స్టేషన్ నుంచి. తన కున్న ప్లాను ప్రకారం ఎంత డబ్బు సంపాదించచ్చో లెక్కలు కట్టాడు-దానికి ఒక గ్రాఫ్ గీసింది. గాంధీ ప్లాను కొనుక్కోడానికి ఓ కుర్రాడు వచ్చాడు... బెడ్ షీట్ల బిజినెస్; ఆ తరువాత వచ్చిన మనిషి ఓ బాధ్యత గల తండ్రి—అతనికి ట్యుటోరియల్ కాలేజ్ విత్ సెక్స్ ఎడ్యుకేషన్ అనే ఫస్ట్ ప్లాన్ అమ్మేడు గాంధీ... అనక మరో రామ్‌తీర్థ....ఆ తరువాత గాంధీకోసం చిన్న లెటర్... ఆ ప్రకారం హారిక ఇంటికి వెళ్ళి తీరా చూస్తే.... ఆ అమ్మాయికి పెళ్ళిచూపుల హడావుడి—గాంధీ షాకయ్యాడు. రాజా రామ్మోహనరావు గారు షాకవ్వలేదు.)


— ఇక మొదలెట్టండి —

పెళ్ళిచూపులకు వచ్చినవాళ్ళకి తనని నౌకరుగా పరిచయం చేసినందుకు కాదు. అతడు బాధపడుతున్నది. తనతో ఒక కాంట్రాక్టులోకి ప్రవేశించి, ఆ గడువు తీరకముందే దాన్ని ఆయన ఉల్లంఘిస్తున్నందుకు.

అతడు ఆవేశంతో తలుపు విసురుగా తోసుకొని లోపలికి ప్రవేశించాడు. అప్పటికే వాళ్ళందరూ టీ తాగుతున్నారు. పెద్ద సోఫాలో పెళ్ళికొడుకు, అతడి తండ్రి, వారికెదురు సోఫాలో రామ్మోహనరావు, ఆయన పక్కగా కుర్చీలో హారికా కూర్చొని వున్నారు. తలుపు చప్పుడవటంతో అందరూ ఒక్కసారిగా తలెత్తి అటు చూసేరు. లేయెండలో గాంధీ మొహం మరింత ఎర్రగా ప్రతిబింబిస్తూంది. రామ్మోహనరావు చప్పున లేచి నిలబడ్డాడు.

"ఇది అన్యాయం" అన్నాడు గాంధీ పళ్ళు బిగించి. "నాతో అగ్[redacted]ంటు గడువు పూర్తవకుండా మీ అమ్మాయిని ఇంకొకరికి ఇవ్వటం...."

ఆ గదిలో ఒక్కసారిగా నిశ్శబ్దం పేరుకుంది. ఆయనకూడా ఈ హఠాత్పరిణామానికి విస్తుబోయినా వెంటనే తేరుకుని, జీవితం నేర్పిన అనుభవంతో, గాంధీ మరింత ఆవేశపడటానికి ముందే "రాంసింగ్" అని పిలిచేరు. కొంచం ఎత్తుగా బలంగా ఉన్న ఒక సర్దార్జీ లోపలికి వచ్చేడు. ". ఇదిగో ఇతడి సంగతి ఏదో కాస్త బైటకు తీసుకెళ్ళి మాట్లాడు" అని సైగ చేసేరు. అతడు వచ్చి తనని లాగేసే లోపులో గాంధీ అరిచేడు. "....అయిదు సంవత్సరాలు నాకు గడువు పెట్టి ఈలోపులో మీ అమ్మాయిని ఇంకొకరికివ్వటం అన్యాయం. దీనిగురించి కోర్టుకి వెళ్ళటానికి నాదగ్గిర డబ్బు లేకపోవచ్చు కానీ మీమీద నైతికమైన బాధ్యత వుంది ...". అతడింకా మాట్లాడబోతూంటే రాంసింగ్ అతడి నోరు మూసి బైటకి లాక్కెళ్ళాడు గాంధీ అతడి చేతులమధ్య గింజుకుంటున్నాడు హారికని పెళ్ళి చేసుకోవాలనీ-ఆయనకి అల్లుడు కావాలనీ అతడికి ఆశ ఏమీ లేదు. కానీ ఆయన పందేన్ని పూర్తిగా నిర్లక్ష్యపరచటం, అతడికి రోషం కలిగిస్తున్నది. రాంసింగ్ చేతుల్లోంచి అతడు విడిపించుకోబోతూ వుంటే హఠాత్తుగా తలుపులు తెరుచుకొని తండ్రీ కొడుకులు బైటకొచ్చేరు. వెనుకే వస్తూన్న రామమోహనరావు మాటలు వినిపించుకోకుండా వాళ్ళు కారువద్దకు నడవటం, కన్ను మూసి తెరచేటంతలో కారు వెళ్ళిపోవటం జరిగింది. రాంసింగ్ గాంధీని వదిలేసేడు కారు శబ్దం నెమ్మదిగా దూరమయింది. ఆ తరువాత అక్కడ సూది పడ్తే వినిపించేటంత నిశ్శబ్దం పేరుకొంది. ఆ నిశ్శబ్దంలోంచి రామ్మోహనరావు నెమ్మదిగా వెనుదిరిగేడు. నౌకర్లు, రాంసింగ్, ఇతర గుమాస్తాలూ అందరూ



కళ్ళప్పగించి చూస్తున్నారు. ఆయన గాంధీదగ్గిరగా వచ్చాడు. ఊహించనంత వేగంగా ఆయన చెయ్యి వచ్చి అతడి చెంపని తాకింది. ఛెళ్ళుమన్న శబ్దం....గాంధీ వరండా స్థంభం దగ్గిరకి వెళ్ళి పడ్డాడు. పడి, అక్కడ నిలదొక్కుకోలేక క్రింద క్రోటన్ మొక్కల మీదకు జారేడు.

అతడు వెంటనే లేవలేదు. మట్టి దులుపుకునే ప్రయత్నం చేయలేదు. తల పైకెత్తి చూసేడు ఇద్దరి చూపులూ కల్సుకున్నాయ్.

...తీసుకుంటాను ఈరోజు మీరు చేసినదానికి ప్రతీకారం తీర్చుకుంటాను. చాలా పెద్ద ఎత్తులో!! నా బీద ప్రపంచంలో ఇప్పటివరకూ ఎవరూ శత్రువులు లేరు, మొదటి శత్రువు మీరే మీరే!!

గాంధీ నెమ్మదిగా లేచి బట్టలు దులుపుకొని, గేటువైపు సాగిపోయేడు. రామ్మోహనరావు అతను కనుమరుగయ్యేవరకూ అలాగే చూస్తూ నిలబడ్డాడు. ఆ తరువాత కళ్ళతోనే పి. యస్ ని దగ్గిరకి రమ్మన్నట్టు సైగ చేసేడు. పర్సనల్ సెక్రటరీ పరుగెత్తుకుంటూ దగ్గిరకొచ్చాడు. "... అతడేం చేస్తున్నాడు? ఎక్కడుంటాడు?? అతడితోపాటు ఇంకా ఎవరున్నారు మొదలైన వివరాలన్నీ నాకు కావాలి. అంతేకాదు. ప్రతీ మూడు నెలలకొకసారి అతడి చర్యలమీద రిపోర్టివ్వాలి" పి. యస్ తలూపి గాంధీ వెళ్ళినవైపు పరుగెత్తాడు.

రామ్మోహనరావు బిజినెస్‌మన్. అవతలివాడి మొహంలో భావాల్ని పసిగట్టడం ఆయనకి వెన్నతో పెట్టిన విద్య. బోనులో సింహాన్ని పుల్లతో పొడిచినప్పుడు కనపడే కసిలాంటిది గాంధీ కళ్ళలో క్షణంపాటు కదలటాన్ని ఆయన గమనించేడు. మొట్టమొదటిసారి ఆయనికి తను పందెం కాయటంద్వారా తప్పు చేసేనేమో అన్న అనుమానం కలిగింది. అయినా వెంటనే సర్దుకున్నాడు.

డబ్బు సంపాదించటం కష్టం కానీ సంపాదించేవాణ్ణి ఆపుచెయ్యటం అంత కష్టం కాదు. అందులోనూ యాభై లక్షలు

ఆయన పెదవులమీద చిరునవ్వు వెలిసింది.

ఫైట్ జరుగుతున్న ఈ గొడవంతా లోపల హారికకి తెలుస్తూనే వుంది. అయినా ఆమె కదల్లేదు. అలాగే మోకాళ్ళమధ్య చేతులు వుంచుకుని, తలవొంచుకొని కూర్చొని వుంది. మొదట గాంధీ ఆ గదిలోకి ప్రవేశించినప్పుడు మాత్రం లీలగా ఆమె మొహంమీద నవ్వు కదలాడింది. కానీ తరువాత జరగిన సంఘటనతో ఆమె కదలిపోయింది. వంచిన తల కొనకంటి నీటిచుక్కను దాచేసింది. ఆమె చాలాసేపు అలానే అచలనంగా కూర్చొని వుండిపోయింది.

మంచి వ్యాపారస్తుడెప్పుడూ, ఎంత విషమ పరిస్థితిలోనూ తొణక్కూడదు.

ఎప్పుడు నేర్చుకుంటావ్ గాంధీ? ఎప్పుడు నేర్చుకుంటావ్?

o o o o o

కొద్ది రోజుల్నుంచీ గాంధీ అదోలా వుండటాన్ని లక్ష్మి గమనించింది. అయితే ఆమె వెంటనే కారణం కనుక్కోలేదు. తనంతట తానే బైటకి వస్తాడని భావించింది. అలా అతడు రాక పోవటంతో విషయం కదిపింది.

"....ఏమైంది నీకు? నాల్రోజుల్నుంచీ అదోలా వుంటున్నావ్."

గాంధీ తడబడి "అలాటిదేమీ లేదే" అన్నాడు. ఆమె ఓ క్షణం మౌనంగా వుండి అన్నది. "నేను నీకు చెప్పేటంత గొప్పదాన్ని కాదు. నీ కష్టం ఏమిటి అని కూడా అడగను. కానీ దాని గురించి ఆలోచించకు అని సలహా చెప్పేపాటి చనువు నాకుందని అనుకుంటున్నాను. డిప్రెషన్‌లో ఎక్కువ కాలం గడపితే అది సినిసిజానికి దారితీస్తుంది. తొందర్లో దాంట్లోంచి బైటకిరా. దాని గురించి ఆలోచించి మనసు పాడు చేసుకోక— దాంతో ఫైట్ చేసి దాన్ని పారద్రోలు - నాకు సైకాలజీ ఎక్కువ తెలీదు. కానీ ఒకటి చెప్పగలను. అన్ని కష్టాల్లోకెల్లా పెద్ద కష్టం ఏమిటి? ప్రాణం పోవటం! అంతకన్నా పెద్దది లేదుగా. అక్కణ్ణుంచి ఆలోచిస్తే నీ సమస్య చాలా చిన్నదిగా కనపడ్తుంది ఆలోచించు. యాభై లక్షలు సంపాదించలేవనా నీ బాధ—దానివల్ల నష్టంలేదే పందెం ఓడిపోతావ్. అంతేకదా. ఒక వేళ నీ సమస్య అది కాకపోతే — ఆ సమస్య నిన్ను ఎటు తీసుకెళుతుంది - దాని వల్ల నువ్వు ఏం నష్టపోతావ్? దీనికి కారకులు ఎవరూ? ఇవన్నీ అనలిటికల్‌గా ఆలోచించు అంతా మంచు విడిపోయినట్టుగా విడిపోతుంది. కష్టం కన్నా కష్టంలోవున్నానన్న భావమే మనని ఎక్కువ బాధ పెడ్తుంది. అవునా"

గాంధీ ఆమె వైపు కన్నార్పకుండా చూసేడు. ఎంత తెలివైనదీ అమ్మాయి ... ఎంత సున్నితంగా, ఎంత దృఢంగా చెప్పింది! అంతా తనకు తెలిసిన విషయమే కానీ ఆ వివరణలోనే వుంది కిటుకు. ఆమె చెప్పిందంతా అతడు రెండుసార్లు మననం చేసుకున్నాడు. అతడి మనసుకి ఆ మాటలు హత్తుకు పోయాయి. ....సమస్యేమిటి? అది నిన్ను ఎటు తీసుకెళుతుంది? దాని వల్ల నువ్వేం నష్టపోతావ్—

—ఆ తరువాత అతడు చాలాసార్లు పెద్ద పెద్ద సమస్యల్ని ఎదుర్కోవలసి వచ్చింది. నిజంగా పెద్ద సమస్యను మనిషిని మ్రింగతీసే సమస్యలు. అప్పుడు ఈ అమ్మాయి - చిరిగిన పరికిణీ ఓణీ వేసుకున్నది - తన ముందు నిలబడి పెద్ద ఆరిందాన్లా చెప్పిన మాటల్ని మననం చేసుకొనేవాడు. ఆ మాటలు కావల్సిన బలాన్ని ఇచ్చేవి. పోరాటానికి కావల్సిన శక్తినిచ్చేవి.

నిజానికి ఏం జరిగింది? ఆ ఇంట్లో నౌకర్ల ముందు అవమానం! నిజంగా అది అవ

1981 Top Selling Novels

నూతన నవలా కానుకలు

ప్రేమకాంతి	కొమ్మూరి వేణుగోపాలరావు	15-00
ప్రేమనక్షత్రం (సినిమాగా రాబోతున్న నవల)	,,	15-00
భూమి గుండ్రంగా వుంది	బీనాదేవి	12-50
రంగుల రామచిలుక	పురాణం	10-00
అందగాడు	మాదిరెడ్డి సులోచన	16-00
దేవీ చంద్రగుప్త	,,	16-00
కడుపుతీపి	కె. రామలక్ష్మి	16-00
గురుదక్షిణ	,,	12-50

Available at all Leading Book Shops

అడ్వాన్సు పంపిన V.P.P. లో పంపబడును

నవభారత్ బుక్ హౌస్

ఏలూరురోడ్, విజయవాడ-2

PIN: 520002. PHONE: 77587

మానమేనా? తప్పు చేసింది ఆయన! అయినా తను ఇలా పెళ్ళికొడుకుడా వుడక్కండి పెద్ద హీరోలా ధడాలున తెరచుకుని సీను మధ్యలో ప్రవేశించాడు. .. అతనికి అంత విషాదంలోనూ నవ్వొచ్చింది ఎందుకెళ్ళాడు తను? హారిక వ్రాసింది కాబట్టి హారిక ఎందుకు వ్రాసింది? పెళ్ళి చూపులు పెద్ద ఫంక్షన్ కదే అయినా రమ్మని వ్రాసిందంటే....

అతడికి చప్పున ఏదో అర్థమయింది.

పెళ్ళిచూపుల మధ్యలో తను వస్తే అంతా అస్తవ్యస్తం అవుతుందని తెలిసే తనని ఆహ్వానించిందంటే... ఆ పెళ్ళి చూపులు అస్తవ్యస్తం అవ్వాలని ఆమె కోరుకుందన్న మాట. అంటే...అంటే... ఆమెకు పందెం గురించీ—పందెంలో బహుమతి గురించీ తెలుసునన్నమాట....

ఎవరో చేత్తో తీసేసినట్టు గాంధీ మొహంలో విషాదం ఒక్కసారిగా పోయింది ఎప్పుడో కాలేజీలో చదువుకున్న రోజుల్లో వేసేవాడు. మళ్ళీ ఇప్పుడు వేసేడు—సన్నగా విజిల్.

11

తరువాత పదిరోజుల పాటు రకరకాలైన ఆలోచనలతో సతమతమయ్యేడు గాంధీ. చాలా ప్లాన్లు ఆలోచించేడు గానీ ఒక్కటి నచ్చలేదు కొన్ని న్యాయబద్ధమైనవి కొన్ని అన్యాయమైనవి. ఏమైనా పర్లేదు, తొందరగా డబ్బు సంపాదించి పెట్టాలి. అదొక్కటే రామతీర్థకి కావాల్సింది. అతడు సంపాదించుకోలేడని కాదు తన మేధస్సుకి ఇదొక పరీక్ష. ఇందులో నెగ్గి తీరాలి. దోపిడీ దొంగతనం ఇలాంటి సలహాలు అతడికి అక్కర్లేదు

గాంధీకి అతడితో చేతులు కలపాలనీ—అతడితో భాగస్వామి అయి లక్షలు సంపాదించాలనీ కోర్కె లేదు. అతడికి ఒక ప్లాను అమ్మాలి, అంతే, అది సామాన్యమైన ప్లాను అయివుండకూడదు, రామతీర్థ సామాన్యమైన మనిషి కాదు. అతడి తెలివితేటలకి సరిపోయే ప్లాన్ చెప్పాలి.


రోజులు గడుస్తున్నాయ్!

సంతృప్తికరమైన ప్లాన్ దొరకటంలేదు. అంతకు ముందు ఇద్దరూ చిన్నవాళ్లు కాబట్టి వెంటనే చెప్పగలిగేడు ఇప్పుడు కుదరటంలేదు.

తనని పోలీసులు గమనిస్తున్నారని అతడికి తెలుసు దానికి అతడు భయపడటం లేదు. న్యాయానికి సంబంధించినంత వరకూ తనేం తప్పూ చెయ్యలేదు ఆ ధీమా అతడికుంది. అయితే అతడికి తెలియని విషయం ఇంకొకటి వుంది. రాజా రామ్మోహన్‌రావ్ తాలూకు మనుష్యులు కూడా తనని గమనిస్తున్నారని... ఎప్పటికప్పుడు ఆయనకి రిపోర్టు పంపిస్తున్నారని. అయితే ఆ రిపోర్టులో—గాంధీ ఏమీ చెయ్యటం లేదని—అసలు యాభై లక్షలు సంపాదించే ఆలోచన వున్నట్టే లేదనీ వుంది. గమనిస్తున్న వాళ్ళకి గాంధీ ఎంత తీవ్రంగా ఆలోచిస్తున్నాడో తెలీదు. ఆ నిశ్శబ్దాన్ని వాళ్ళు ఓటమిగా తీసుకున్నారు. ఆ తరువాత కొంత కాలానికి నిఘా మానేసేరు.

ఒకరోజు [illegible] తను పనిచేసే ఇంటి నుంచి ఒక పేపరు తీసుకొచ్చింది. అందులో ఇలా వుంది.

"ఆర్చిబిషప్ అరులప్ప అనే ఆయన్ని గణేష్ అయ్యర్ అనే అతడు అయిదు సంవత్సరాలపాటు వదిలి పెట్టకుండా "మోసం చేసిన వైనం" అన్న కేసు గాంధీ ఉత్సుకతతో ముందుకు వంగి చదివేడు.



"గణేష్ అయ్యర్" తనో ప్రొఫెసర్ ననీ, క్రైస్తవ మతం ముందు భారతదేశం
పుట్టిందనే నిజాన్ని నిరూపించే తాళపత్రాల గ్రంథాలు తన దగ్గర వున్నాయనీ ఆర్
బిషప్‌ని నమ్మించాడు. (ఆతరువాత పోలీసు ఎంక్వయిరీలో గణేష్ ఎనిమిదో క్లాసు వరకు
చదివాడని తెలిసింది). భారత దేశపు కొన్ని గుళ్ళు ఒరిజినల్‌గా చర్చీలనీ, ప్రసిద్ధ రచయి
తిరువళ్ళువార్ క్రిస్టియన్ అనికూడా నమ్మించాడు కాశీ కూడా క్రైస్తవులదే అ
ఋజువు సంపాదించటానికి కాశీ వెళ్ళాడు. గణేష్ తన రిసెర్చి నిమిత్తం జర్మనీ, ఫ్రాన్స్
వెళ్ళటం కోసం చర్చి తరఫున ఏర్పాట్లు చేసాడు ఆర్చిబిషప్—గణేష్ వాటికన్ సిటీలో
పోప్‌పాల్‌ని కూడా కలుసుకున్నాడు. ఈ వ్యవహారాలన్నిటి పట్లా వళ్ళుమండిన మిగతా
చర్చి మెంబర్లు కంప్లెయింట్ ఇవ్వటంతో మొత్తం అంతా బైటకి వచ్చింది. అప్పటికే
గణేష్ 15 లక్షలు స్వాహా చేసేడని ధృవీకరణ మైంది."

"ఇంత మూర్ఖంగా ఎలా ప్రవర్తించేడు ఆర్చి బిషప్?" చదవటం పూర్తిచేసి అడి
గేడు గాంధీ. లక్ష్మి నవ్వి "క్రీస్తు భారత దేశంలోనే పుట్టాడన్న బ్రహ్మాండమయిన
రహస్యం బైటకి తెస్తే, తన పేరును సువర్ణాక్షరాల్తో లిఖి పబడ్తుందనుకున్నట్టున్నాడు"
అంది

"మరీ ఇంత మూర్ఖంగా నా—"

"ఇంతకన్నా మూర్ఖులు ప్రజలు. ఉదాహరణకి డిపాజిట్లు తీసుకో! నూటికి
పన్నెండు రూపాయల వడ్డీ అంటే ఎవరూ వెయ్యరు ఎనిమిది సంవత్సరాల్లో మీ పెట్టు
బడి రెట్టింపు అవుతుందంటే ఎగబడ్తారు" అంది గాంధి మెదడులో ఏదో మెరిసినట్టయింది.
అప్పటి వరకూ స్ఫురించని ఆలోచన ఒక్కసారిగా రూపు దిద్దుకుంది.

ఆ సాయంత్రం అతను రామ్ తీర్థని కలుసుకున్నాడు.

o o o o o

"చెప్పు ఏమైనా ఆలోచించావా?" రామ్‌తీర్థ అడిగేడు. ఎయిర్ కండిషన్డ్ రూమ్
ఎదురుగా గాంధీ కుర్చీలో కూర్చొని వున్నాడు. చక్కటి టేబిల్. టేబిల్ మీద కొన్ని

ఇంజనీరింగ్ పుస్తకాలు.

గాంధి తలూపేడు.

"ఏమిటి—"

గాంధీ వెంటనే జవాబు చెప్పలేదు. కొంచంసేపు మవునంగా వుండి అన్నాడు—" ఒక పదిహేను మంది క్లర్కులు కావాలి. గ్రాడ్యుయేట్లు. వాళ్ళకీ మనకీ ఏ సంబంధమూ వుండకూడదు. అంటే పేపర్లో ఉద్యోగాలకి ప్రకటన ఇచ్చి వాళ్ళని తీసుకోవాలన్నమాట. మన ఆపరేషన్ మొత్తం వారం రోజులపాటు నడుస్తుంది. తరువాత ఆ వారం రోజుల జీతమూ ఇచ్చి వాళ్ళని ఉద్యోగంలోంచి తీసేస్తాం."

"ఇంతకీ మనం పెట్టబోయేదేమిటి?" రామ్‌తీర్థ అర్థంకాక అడిగేడు.

చేతిగోళ్ళ వైపూ, పేపర్ వెయిట్ వైపూ చూస్తూ గాంధీ నెమ్మదిగా "—స్టేట్ బ్యాంక్ ఆఫ్ బెంగుళూర్ బ్రాంచిని ఒక దాన్ని మనం గాంధీనగర్ కాలనీలో ఓపెన్ చేస్తున్నాం. మనవూరి ఎమ్మెల్యేగారు దాన్ని ప్రారంభిస్తారు" అన్నాడు. రామ్‌తీర్థ పక్కలో బాంబు పడ్డట్టు ఉలిక్కి పడ్డాడు. "మనం... మనం బ్యాంక్ పెడ్తాము."

"అవును. బ్యాంక్ ఆఫ్ బెంగుళూరు నూటతొంభై ఏడవ బ్రాంచీ గాంధీ నగర్‌లో ప్రారంభం కాబోతూంది." గాంధీ నవ్వేడు. "స్టేట్ బ్యాంక్ ఆఫ్ బెంగుళూరు చాలా సుస్థిరమైన బ్యాంకు. ఇందులో ఫిక్స్‌డ్ డిపాజిట్ వేస్తే ఆరేళ్ళలో రెట్టింపు అవుతుంది. లెడ్జర్ సిస్టమ్ ద్వారా మీ చెక్కులు రెండు నిముషాల్లో కాష్ చెయ్యబడ్తాయి. డ్రాఫ్టు కమీషన్ కూడా చాలా తక్కువ. బలహీన వర్గాలకోసం మా బ్యాంకు ఎంతో సేవచేస్తుంది. మా బాంక్‌లో ఖాతా తెరవండి. తరువాత సురక్షితంగా నిద్రపొండి మొదటి వారం కస్టమర్ల వారం. ఈ వారంలో డిపాజిట్ వేసిన వాళ్ళకి లాటరీలో మంచి బహుమతి కూడా. విశిష్టసేవకై విశ్వసించండి - బ్యాంక్ ఆఫ్ బెంగుళూర్."

ఆడ్వర్టయిజ్‌మెంట్‌లా గాంధీ గడగడా చెప్పుకుపోతూంటే రామ్‌తీర్థ మొహంలో చిరునవ్వు వెలిసింది. "అర్థమైంది అర్థమైంది" "..కానీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ వుంది తప్ప బెంగుళూరు లేదే"

"ఆ విషయం ఎంతమందికి తెలుసు?" అన్నాడు గాంధీ "ఉన్న బ్యాంకు పేరు ఉపయోగించడం కన్నా—కొత్తపేరు సృష్టించడం మంచిది."

"గాంధీనగర్ ఎందుకు? మెయిన్‌రోడ్‌లో పెడ్దాం" ఉత్సాహంగా అన్నాడు రామ్ తీర్థ.


"గాంధీనగర్‌లో కన్నడులు ఎక్కువ".

o o o o o

ఆ తరువాత పనులు చాలా చురుగ్గా జరిగినయ్. ప్రకటన ద్వారా పదిమంది దాకా క్లర్కులు తీసుకోబడ్డారు. ఇల్లు అద్దెకి తీసుకోబడింది. కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. బిల్డింగ్‌కి రంగులు వేసేరు. "బ్యాంక్ షార్ట్‌లీ ఓపెనింగ్" అన్న గుడ్డ కట్టేరు, బ్యాంక్ ఆఫ్ బెంగుళూర్ పేరుమీద చెక్కు పుస్తకాలు నాసిక్‌లో ప్రింట్ అయి వచ్చాయి. ఫిక్సెడ్ డిపాజిట్ రసీదులూ, డ్రాఫ్టులూ, ఫర్నిచరూ అన్నీ తయారయ్యాయి.

ప్రారంభోత్సవం తేదీ వచ్చింది.

ఎమ్మెల్యేగారు చాలా ఉద్రేకంతో ఉపన్యాసం ఇచ్చారు. బ్యాంకులే దేశాభివృద్ధికి సోపానాలన్నారు. ప్రతి వీధివీధికీ ఒక బ్యాంకు వుండాలన్నారు. దానివల్ల నిరుద్యోగ సమస్య తేలిపోతుంది అన్న సత్యాన్ని నొక్కి వక్కాణించారు ఆ కాలనీ వెల్‌ఫేర్ ఫండ్స్ ఆ బ్యాంకులోనే వేయిస్తాననిహామీ యిచ్చారు.



ఆ తరువాత ఆ బ్రాంచి మానేజరు మాట్లాడేడు. అతడొక తమిళుడు. మరో బ్యాంక్‌లో పది సంవత్సరాలు పనిచేసి రేసుల్లో డబ్బు పోగొట్టుకొని, ఆ డబ్బు బ్యాంకికి తిరిగి కట్టలేక తీసివేయబడ్డాడు. తన బ్రాంచీ కస్టమర్ల కిచ్చే అదనపు సౌకర్యాలగురించీ 'కస్టమర్ల వారం' గురించీ ఉపన్యసించేడు.

ఆ తరువాత గాంధీనగర్ మహిళా సంఘం ప్రెసిడెంటు తాయారమ్మగారు వెయ్యి రూపాయల ఫిక్సెడ్ డిపాజిట్ ఆర్డర్లపాటు వేయటంతో బ్యాంకు దినచర్య ప్రారంభం అయింది. కరెంటు అకౌంట్లు ఓపెన్ చేసేవాళ్ళు—సేవింగ్ అకౌంట్స ప్రారంభించేవాళ్ళు మొదటిరోజు అప్పుకోసం వచ్చి మర్యాదగా తిరస్కరింపబడ్డవాళ్ళు. అందరితో బ్యాంకు కళకళలాడింది. గాంధీ, రామ్‌తీర్థ వీధి మొదట్లో కూర్చొని వున్నారు. ప్రొద్దున్న మీటింగ్ ప్రారంభం అయిన దగ్గర్నుంచీ వాళ్ళు ఆ కార్లోనే కూర్చొని వున్నారు. బ్రాంచిముందు వేసిన షామియానా సందుల్లోంచి ఎమ్మెల్యేగారు మాటాడటం చూసేరు. లోపలికి మాత్రం వెళ్ళలేదు. ఆ బ్రాంచి మానేజరుకి రామ్‌తీర్థ ఎవరో తెలీదు. అయితే బాంక్‌లో ఉన్న ఒక్క ఆఫీసరూ, ఒక్క క్యాషియరూ, వీళ్ళిద్దరూ మాత్రం రామ్‌తీర్థ మనుష్యులు. పోలీసులు పట్టుకుంటే ముందు మానేజర్నే చిత్రహింస పెట్టి రహస్యాలు రాబడ్తారు. అందుకే ఎటువంటి పరిస్థితుల్లోనూ అతడి మనిషిని మానేజర్‌గా పెట్టవద్దని సలహా ఇచ్చాడు గాంధీ. ఆఫీసరూ, క్యాషియరూ కలిసి సాయంత్రం డబ్బు రిజర్వ్ బ్యాంక్‌కి పంపుతారు. అది రామ్‌తీర్థ తీసుకుంటాడు. అదీ ఏర్పాటు.

అంతా బాగానే వున్నా గాంధీ మనసులో ఒక మూల భయపడ్తూనే వున్నాడు. పది సంవత్సరాలు పనిచేసినా బాంకు మానేజరుకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ బెంగుళూరు లేదన్న అనుమానం రాకపోవచ్చు కానీ వూళ్ళో వున్న ఏ ఒక్కరికి అనుమానంవచ్చి పోలీసు రిపోర్టిచ్చినా, ప్రారంభోత్సవంరోజే అరెస్టులు తప్పవు. అందుకే ఆ పరిసరాల్లోకి వెళ్ళకుండా దూరంగా కార్లో కూర్చొని గమనించే ఏర్పాట్లు చేసాడు. అయితే అతడు భయ

పడినట్టుగా ఏమీ జరగలేదు. సాయంత్రం అయిదింటికి వరకూ అన్ని మామూలు బ్యాంకుల్లాగే అదీ నడిచింది.

సాయంత్రం క్యాషు బైటకొచ్చింది. పదివేల చిల్లర.

రామ్‌తీర్థ అగ్రిమెంటు ప్రకారం గాంధీకి అయిదు వేలిచ్చాడు.

అప్పటికి గాంధీ పందెం తాలూకు గడువు అయిదు సంవత్సరాల్లోనూ మూడు నెలలు గడిచేయి.

o o o o o

"తొంభై రోజుల్లో అయిదువేల మూడొందలు సంపాదించేం. పది పైసలు మరుసటి రోజుకి రెట్టింపు అవుతుంది అన్న లెక్క ప్రకారం చూస్తే దాదాపు పద్దెనిమిదో రోజుకి సంపాదించాల్సిన డబ్బు ఈ అయిదువేలు అంటే మనం చాలా వెనుకబడి వున్నాం."

"అయిదువేల మూడొందల్లో సగం నీ పార్ట్‌నరుకి వెళ్తుంది కదా" అది లక్ష్మి.

చీకట్లు దట్టంగా అలుముకున్నాయి. చల్లటి గాలి రివ్వున వీస్తూంది. వర్షం వచ్చేలా వుంది. బాగా గాలి వీచినప్పుడల్లా పాక పై కప్పులోంచి దుమ్ము రాలుతూంది. పక్క మీద పడుకొని, తెరచిన తలుపు గుండా బైటకు చూస్తూ "నేను ఆ బిచ్చగత్తె తాలూకు డబ్బు 2,650 రూపాయలూ ఇచ్చేద్దామనుకుంటున్నాను" అన్నాడు గాంధీ సాలోచనగా.

"అంటే—"

"వచ్చిన లాభంలో సగం ఆవిడకి నిజాయితీగా ఇవ్వాలి కదా."

"ఇప్పుడే ఇవ్వటం ఎందుకూ? ఇంకా బిజినెస్ వుందిగా."

"ఆమె డబ్బు ఆవిడకిచ్చేస్తే అయిపోతుందిగా"

లక్ష్మి స్థాణువై అతడివైపు చూసింది. వీస్తున్న గాలి స్తంభించినట్టయింది. "నువ్వు పార్ట్‌నర్‌షిప్ రద్దు చేసుకుంటున్నావా గాంధీ" అని అడిగింది.

"అవును అందులో తప్పేముంది" అని అన్నాడు గాంధీ "ఇండియన్ పార్ట్‌నర్‌షిప్ ఆక్ట్ 'ఎట్ విల్' అనే క్లాజు ప్రకారం భాగస్వామి ఎప్పుడన్నా రిటైర్ అవ్వొచ్చు. ఇద్దరు భాగస్వాములున్న ఫర్మ్‌లో ఒకరు రిటైర్ అయితే వెంటనే ఆ ఫర్మ్ డిజాల్వ్ అవుతుంది" అని, అట్నుంచి సమాధానం రాక పోవటంతో తలతిప్పి చూసేడు. లక్ష్మి వెంటనే మాట్లాడలేదు. షాక్ తగిలినట్టు అలాగే చాలాసేపు చూసి, "ఆకలిగా వుందన్నావని దయతో పది పైసలు ఇచ్చిన బిచ్చగత్తెతో ఇండియన్ పార్ట్‌నర్‌షిప్ ఆక్టు మాట్లాడగల్గిన గాంధీ! జోహార్లు" అని చప్పున అటు తిరిగి పడుకొంది.

గాంధీ పక్కమీద లేచి కూర్చొన్నాడు. అతడి మొహంలో రక్తం ఇంకిపోయింది.

"...నేను .. నేను .. నా వుద్దేశ్యం అదికాదు,"

ఆమె చప్పున లేచి కూర్చొంది. మొహం రోషంతో ఎర్రబడింది. "నీ వుద్దేశ్యం నాకర్థమయింది. మూడుకోట్లు సంపాదించవచ్చంటున్నా ఆ బిచ్చగత్తెని ఇప్పుడు వదిలించేసుకుంటే రెండువేలతో పోతుంది. దానికి నిజాయితీ అని పేరుపెట్టి 'లీగల్'గా ఆమెని వదిలించేసుకుంటున్నావ్! ఆమె ఏ 'లీగాలిటీ' ఆలోచించి నీకు డబ్బు ఇచ్చింది గాంధీ? ఒకవేళ ఇచ్చిందే అనుకో దాన్ని ఓ దానం కింద తీసుకోకుండా ఆమె నా పార్ట్‌నర్ అని ఎందుకు అన్నావ్! ఇప్పుడు నీ మీద నీకు కొద్దిగా నమ్మకం కలగ్గానే నీ భాగస్వామిని వదిలేయాలని అనిపించిందా. ఆలోచించు గాంధీ మనిషి జీవితంలో 'న్యాయమే' కాదు. మనసుకూడా వుంది" అని మరి మాట్లాడకుండా అటు తిరిగి పడుకుంది.

(ఇంకా వుంది)

వేసినది సైడు హీరో వేషాలే అయినా, పది తెలుగు సినిమాలు చూసిన వాడికైనా నన్ను సినిమా యాక్టరుగా గుర్తుపట్టడం ఏమంత కష్టతరమైన పనేం కాదు. అందులో నాకు తగ్గ అభ్యర్థిత్వం కూడానే యిప్పటి వరకూ నటింప చేసారు కూడా దర్శకులు. అలాంటిది ఆ పూట్యో మా రవిగాడు చెప్పేదాకా ఒక్కళ్ళూ నన్ను సినిమా నటుడిగా గుర్తించ లేక పోయే సరికి నేను విపరీతంగా నిరుత్సాహ పడిపోయాను. అయినా నన్ను గుర్తించడం ఆ సందర్భంలో అంతగా ప్రధానమైనది

కన్యాదాత సుఖం వధూ వరులను మించి కళ కళ లాడడం గతంలో నేను చాలా పెళ్ళిళ్ళలోనే చూసాను. రవిగాడి మొహం సూర్యబింబ లా వెలిగి పోతోంది. తల్లి, తండ్రిలేని చెల్లాయి పెళ్ళి అమేక్షి మైన వ్యక్తితో చేస్తున్నందుకు వాడి ఆనందానికి పట్ట పగ్గాలు లేవు.

ప్రొద్దున్న తొమ్మిది గంటల ఏళయి నిముషాలకు సుముహూర్తం. ఈ లోగా ఆహ్వానితులందరికీ ఒక కోటా ఉప్మా కాఫీ లయ్యాయి నాకయితే స్పెషల్ ఉప్మా, కాఫీ లందాయి. కారణం నేను రవిగాడి

వెండితెర

తులసి బాలకృష్ణ

కాదు కాబట్టి నాకు నేనే సర్ది చెప్పుకున్నాను.

ముసరు తాటాకులు దట్టంగా అల్లిన పందిర చల్లటి నీడలో, కొబ్బర ఆకులు వింజామరలై వీస్తున్న హాయి అయిన గాలిలో, పచ్చి మామిడి ఆకుల అందమైన తోరణాల కమ్మని సువాసనలో, ఆహ్వానితుల ఛలోక్తులలో, ఆడవాళ్ళ పట్టు చీరెల రెపరెపలతో, బాజా భజంత్రీల మోతలలో, పురోహితులు ఉచ్చైశ్వరంతో చెబుతున్న మంత్రాలతో రవి చెల్లెలు సుందరి పెళ్ళి ధూమ్మని జరిగిపోతోంది.

ప్రాణస్నేహితుడినవడం మాత్రం కాదు. దానికో కిటుకు వుంది. నా చిన్నప్పట్నుంచీ కూడా బాగా తెలిసున్న వాళ్ళ పెళ్ళికి దేని వెళ్ళినా వంటల దగ్గర చేరటం నాకు అలవాటు అలాగే యిక్కడ కూడా వంటల దగ్గర చేరాను నర్తనశాలలో భీముడి లాంటి వ్యక్తొకాయన చీఫ్ కుక్. ఆతగాడ్ని కబుర్లలో దింపాను నేను సినిమా నటుడినని విని మరింత యింట్రెస్టు చూపించాడతను. తనకి కొద్దిగా నాటకానుభవం వుందనీ, ఎప్పట్నుంచో సినిమాల్లో భీముడి వేషం వేయాలని వున్నదనీ ఎవ్వరూ వినకుండా

సామ్యుందు గుమ్మరించాడు తన మనసుని

"ఆ, దానికేముంది మళ్ళీ మావాళ్ళు నర్తనశాల తీసే ప్రయత్నంలో వున్నారు ఎవర్ గ్రీన్ సబ్జెక్ట్ కదా అది అందులో వలలుడి వేషం నీదే" అన్నాను హామీ యిస్తూన్న ధోరణిలో నమ్మకంగా.

ఆనందంతో కన్నీళ్లు తిరిగాయి అతని ఉత్సాహంలో నుంచి పువ్వులుగా బయటకు రాగా, ఆపుకోలేక బిగ్గరగా భీముడి ఫక్కీలో ఓనవ్వు నవ్వేసాడు కూడా ఆ పైన జీడి పప్పులు, నెయ్యి మస్తుగా ప్పించిన వేడి వుప్మా, సోలగ్లాసుతో స్పెషల్ కాఫీ స్వయంగా అందించాడు. నిజంగా ఆ రుచులు మరిగితే కీచకుడు సైరంధ్రిని తప్పక మరచి పోతాడు. ఆవిధంగానైనా పూర్తి బ్రతుకు బ్రతికి వుండేవాడు-ఫూర్ ఫెలో మనసులోనే చీఫ్ కుక్ కి థాంక్స్ చెప్పి, పందిట్లోకి చేరాను.

పందిరి పకపక లాడుతోంది.

ఒక ప్రక్కగా పందిరి రాటకు జేర్లబడి పెళ్ళితంతు గమనిస్తున్నాను.

సుందరని పరికించి చూడటం అదే మొదటి సారి నాకు.

పెళ్ళికూతురు అలంకరణలో సుందరి రంభని "పెనాల్టీ కిక్" యిచ్చినంత అందంగా వెలిగి పోతోంది చెప్పొద్దూ—నా కళ్లు చెదిరిపోయాయి. మనసు వశం తప్పింది. ఒళ్లు తేలికయిపోతోంది... ....

మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నాయి, హృదయాలు డోలలూగేలా.

పోటీలుపడి మంత్రాలు చదువుతున్నారు యిరుపక్షాల పురోహితులు.

బంగారపు తాళిని ఆప్యాయంగా చూస్తూ, అపురూపంగా పట్టుకుని, వధువు కంఠసీమని అలంకరింపజేసి, పసుపుత్రాటిని మూడుముళ్లు వేస్తున్నాడు వరుడు.

"ఆగు!!!"

అదిరిపడ్డారు వధూవరులు.

అంతకు మించి కన్యాదాత.

వారితో బాటే ఆహూతులు.

"ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు"—వరుడి తండ్రి.

తెల్లబోయేరంతా.

"ఆ మంగళ సూత్రం కట్టకు. అక్కణ్నుంచి కదలిరా. ఈవిడగారు యింతకు ముందే ఎవడితోనో ప్రేమ వ్యవహారం సాగించిందట చాలా దూరమే సాగిందిట గ్రంథం. ఇప్పుడే మన శ్రేయోభిలాషి ఒకాయన చెప్పాడు నాకీ విషయం. ముచ్చట్లన్నీ తీరాక మూడు ముళ్ళ కోసం నువ్వు కావలసి వచ్చావు కాబోలు. ఛీఛీ.... రారా బయటకు."

పరుగున పోయి ఆయన కాళ్ళను చుట్టేసుకున్నాడు రవి.

"అయ్యా, నా చెల్లెలు ఏ పాపం ఎరుగదు. ఆమెకు ఎవ్వరితోనూ గతంలో సంబంధంలేదు. కిట్టని వాళ్ళెవరో మీతో అబద్ధం చెప్పి, పీటలమీద పెళ్ళి చెడగొడుతున్నారు. నామాట నమ్మండి."

"పోవోవయ్యా. చెప్పొచ్చావు. గాలి కబుర్లు నమ్మడానికి నేనేం బొడ్డూడని వాణ్ణి కాదు, పదరా. యింకా చూస్తావేం?...."

—కదలిపోయేరు వరుడి తరపువాళ్లు వరుడితో సహా.

ఆహూతులు అందరూ క్షణంలో "హుష్ కాకీ" అయిపోయేరు.

కుప్పకూలి పోయాడు రవి

శిలా ప్రతిమలా కూర్చున్న చోటనే చేష్టలుడిగి కూర్చుండి పోయింది సుందరి.

నెమ్మదిగా ముందుకు అడుగులు వేసాను నేను. రవి చుబుకాన్ని పట్టుకుని పైకెత్తి చిరునవ్వు నవ్వాను. వడివడిగా నడచి, పెళ్ళి పీటల మీదకు వెళ్ళి సుందరి మెళ్లో తాళి కట్టాను. హృదయం వువ్వెత్తున లేచిన సముద్ర తరంగమై పోగా నా గుండెలమీద వాలిపోయింది సుందరి. పరుగున వచ్చి నా కాళ్ళను చుట్టేసుకున్నాడు రవి......

.."ఒరేయ్' ఏమిటి నీ పరధ్యానం?.... ఏ హీరోయిన్ గురించి ఆలోచన? పెళ్ళవు



ను. నే భోజనాలు వడ్డించెయ్యాలి. ఆ సెక్షన్
నీకే అప్పగించాను. వంటలెక్కడిదాకా
వచ్చాయో కనుక్కో."
—కిలికిల్లపడి, బజంమీద పడ్డ చే.

దానికి సంబంధించిన మనిషిని చూసాను.

రవి.

హడావుడిగా చెప్పేసి, మరోవైపు పరుగెట్టాను.

గబుక్కున వేదికవైపు చూసాను.

నును సిగ్గు దొంతరలలో వధువు సుందరి.

ప్రక్కన రీవిగా వరుడు.

చాలా సిగ్గుపడిపోయేను.

నా ఛండాలపు ఆలోచనకు నాకే చచ్చేంత అసహ్యం కలిగింది.

సినిమా మనిషిని కావడంతో అన్నీ ఇటువంటి పుచ్చు సినిమా ఆలోచన్లే....

శుభమా అంటూ వివాహం జరుగుతూంటే, అది చెడిపోవాలని, నేను ఆమె మెళ్లో తాళి కట్టి, హీరో ననిపించుకోవాలని కలగన్నానే గాని సినిమాల్లోలాగ నిజ జీవితంలో జరుగుతుందా? అయినా శుభ కార్యం సజావుగా సాగాలని కోరుకోవాలి గాని, అందంగా కనిపించిందని స్నేహితుడి చెల్లెల్ని పెళ్ళిపీటలమీదుండగా భార్య కావాలని కోరుకోవడం-ఎంత దారుణం?

అంత అందమైన పిల్ల నాకు దక్కాలనే స్వార్థం, అటువంటి పిల్లకు అన్యాయం జరిగితే ఆదుకోవాలనే త్యాగగుణం, రెండూ వున్నాయేమో నా వూహాలో.

వడివడిగా నడుచుకుంటూ, వంటశాల వైపుకు వెళ్లాను.

వలలుడిగారి ఆధ్వర్యంలో వంటలు శర వేగంతో సాగుతూన్నాయి. నాసికా పుటాలు పూరించి గుండెలనిండా ఆ కమ్మని వాసనలని పీల్చుకున్నాను.

పందిట్లో మంగళ వాయిద్యాలు ఒక్కసారిగా మిన్ను ముట్టాయి.

"మాంగల్య ధారణ" అన్నారెవరో ఉత్సాహంగా.

చేతిలో పని ఆపు చేసి, పందిట్లోకి లేడి పిల్లలా పరుగెత్తింది ఓ ఆడ వంటమనిషి, "చూడాలి" అంటూ.

"హార్నీ .... మిస్ అయిపోయానే" అనుకుంటూ నేనూ పరుగెత్తాను.

నేను వేదిక చేరడం, అందరూ కోలాహలంగా ఉవ్వెత్తున లేవడం ఒకేసారి జరిగిపోయాయి. ఏదో గడబిడ గోల, అరుపులు కంగారుగా.

మనసు ఆందోళన చెందుతుండగా అందర్నీ తప్పించుకుంటూ మధ్యకు చేరాను.

"చాల్లేవయ్యా పెద్ద మనిషీ తాహతు లేకపోతే అంతస్థుకి తగ్గవాణ్ణే కోరుకోవాలి. ఏ ధైర్యంతో ముహూర్తం సమయానికి సొమ్మంతా పువ్వుల్లో పెట్టి అప్పజెప్తానని మాటిచ్చావు? మేం అంత చేతకాని దద్దమ్మలం అనుకున్నావేమిటి?"— రంకెలేస్తున్నాడు పెళ్ళికొడుకు తండ్రి.

కన్నీళ్ళతో తలవంచుకుని నిల్చున్నాడు రవి.

"నీ చెల్లెలి యింతోటి అందానికి ముగ్ధుపోయి, మా వాడు తండ్రిని ధిక్కరించి తాళి కట్టేస్తాడులే అనుకున్నావా? లేక నీ దొంగ ఏడుపుతో ఆ కట్టుకుందాం అనుకున్నావా? ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు యింకెవరి దగ్గరా వెయ్యకు." అని ఆయన పెళ్ళికొడుకువైపు చూడగానే అతగాడు కిమ్మనకుండా బయటకు నడుచుకొచ్చాడు.

"ఛీ ఛీ" అంటూ అందరూ బయటకు నడిచారు.

మొదలు నరికిన చెట్టులా విరుచుకు పడిపోయాడు రవి.

భూమిలోకి తొక్కబడుతూన్న బలి చక్రవర్తిలా, తలని పాదాల మీదకు వంచుకుని చలన రహితంగా కూర్చుని వుంది సుందరి.

ఇదీ కలేనా? లేక నిజమా?


అంతా అయోమయం.

చేతిమీద గిల్లుకుని చూసుకున్నాను.

నిజమే!

కలకాదు.

పాడు ఆలోచన, అలా జరగదు, జర



కూడదు అనుకున్నానే ఎలా జరిగిందీ?!!

ఇస్తానన్న కట్నం సమయానికి ఇవ్వలేక పోవడం వలన చెడిపోయిందన్న మాట పెళ్ళి.

ఉక్కిరి బిక్కిరిగా వున్నట్లుగా వుంది నాకు

చుట్టూ చూసాను. జన సందోహంతో కిలకిల కిటకిట లాడిన ప్రదేశం క్షణాల్లో భయంకర నిశ్శబ్దాన్ని సంతరించుకుని. స్మశాన వాటికలా వుంది.

ఇప్పుడు నేనేం చెయ్యాలి?!

వాట్ టు డు?!

రవికి ధైర్యం చెప్పి, పీటల మీదకు వెళ్ళి, సుందరి మెళ్ళో తాళి,... ...

యస్....ఐషుడ్ ....

అఁ....నోనో....ఇదేం చవట పని . ఐషుడ్ నాట్....ఇంత డబ్బు, పేరు గడించుకుని,....అంత మంది అమ్మాయిలు నాకోసం పడి చస్తూండగా....అయినా....అలా చేస్తే బంగారు మామయ్య గతేంకాను... తన కూతుర్ని నాకివ్వడం కోసం, తలలు పగల కొట్టి, కొంపలు కూల్చి. ఆయన కూడ బెట్టేన్న డబ్బంతా గంగపాలే కదా. అందులో సినిమా ఛాన్సులు పెరిగేకొద్దీ నా "డిమాండూ" పెరుగుతోందే. అయినా సినిమాల్లో యిటువంటి పనులు చేసినవాణ్ని హీరో అంటారు కానీ, నిజజీవితంలో అయితే "వెర్రి వెంగళాయి" అంటారు.

కానీ సుందరి అప్సరస్సే....రవి ప్రాణ స్నేహితుడే ...

ఛఛ ... ఈ ఆలోచనలే మెదడులోకి రానివ్వకూడదు . ఇవన్నీ సినిమాల్లోనే.... మనానికి రంగు పులుముకున్నప్పుడే నీతులు వల్లించాలి .. ఇప్పుడు నాకేం ఖర్మ....—రవి వైపు అడుగులు వేసి, వాడిముఖాన్ని పైకి ఎత్తి, అతి విచారాన్ని అద్వితీయంగా నటిస్తూ, "బి బ్రేవ్ ఫ్రెండ్" అని భుజంతట్టి నాగది వైపు గబగబా నడిచి, బాగ్ తీసుకుని, బయటకొచ్చి, ఆటోలో దూరి. "రైల్వే స్టేషన్‌కి పోనియ్యి త్వరగా" అన్నాను.



అతడికి 3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయికి కావలసినది ఫారెక్స్

పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

3 నెలల వయస్సు-ఘన ఆహారం ప్రారంభించవలసిన సమయం.

3 నెలలు నిండాక, పాపాయి పెరిగే అవసరాలకు కేవలం పాలు మాత్రమే సరిపోవు. పాపాయి చురుకుగా, తొందరగా పెరుగుతూంటాడు. అందుచేత కేవలం పాలు ఇవ్వగలిగే వాటికన్నా ఎక్కువ కాలరీలు మరియు ఐరన్ అతడికి కావాలి. పాలు తాగడాన్ని తగ్గించి, హెచ్చు కాలరీలు ఇచ్చేది, నమలడం అలవాటు చేసేది అయిన ఘన ఆహారం పాపాయికి అవసరం.

డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారు చేయబడిన ఆహారం ఫారెక్స్. దీనిలో కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు ఉన్నాయి. పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ఐరన్ కూడా ఫారెక్స్‌లో పుష్కలంగా వుంది. వీటన్నిటివల్లా ఫారెక్స్ పాపాయి సంపూర్ణమైన పెరుగుదలకు ఆదర్శవంతమైన ఘన ఆహారం.



డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్

దువ్వెన

మినీ కథ

ఈదుప్పగంటి లక్ష్మణరావు

ఇటీవలే ఓ వివాహమహోత్సవానికి భాగ్యనగరం వెళ్ళడం జరిగింది.

వసతి ఏర్పాట్లన్నీ స్టార్ హోటళ్ళలోనే జరిగాయి. వచ్చినవాళ్ళలో వయోవృద్ధుణ్ణి నేనే అనుకుంటా. పెళ్ళికి ముందు కుర్రాళ్ళంతా ముస్తాబవుతున్నారు, రకరకాల మేకప్‌లతో. కాని అందరి జేబుల్లోనూ తప్పనిసరిగా దువ్వెనలు మాత్రం ఉంచుకోడంలో ఎవరూ వెనుకబడలేదు. ఒకరి దువ్వెన మాత్రం కనబడలేదట—ఆ దువ్వెన లేకపోతే పెళ్ళి ఆగిపోతుందన్నేలా ముఖం పెట్టి బెల్ కొట్టి బేరర్‌ని పిలిచాడు - అప్పటికి 11 గంటలు అవడంతో 10 గంటలకే సర్వీస్ క్లోస్ అని తెలిసి దిగాలు పడుతున్నాడు.

నాలో నాకు నవ్వొచ్చి "Is it assencial?" అన్నాను. "Yes it is, It you dont mind, you please give your comb" అన్నాడు.

ఆనందంగా నా సంచిలో మా శ్రీమతి నా కోసం ఉంచిన కొమ్ము దువ్వెన తీసి యిచ్చాను.

"యిదేం దువ్వెనండీ అమ్మమ్మలనాటి దువ్వెన" అంటూ (అప) హాస్యం చేశాడు.

నేను నవ్వుకుంటూనే "నాయనా యీ దువ్వెన తయారుచేయబడ్డ కొమ్ముగల పశువులు బ్రతికీ చచ్చీ కూడా పదిమందికి ఉపయోగపడుతున్నాయి. మనము దానితో పోల్చుకుంటే చచ్చాక ఎలాగూ ఉపయోగపడడంలేదు. బతికుండగానే ఏదైనా ఓ మంచిపని చేసి మానవజన్మ అన్నింటిలోనూ చరితార్థమైనదని నిరూపించు పోనీ" అన్నాను.

ఐతే తను "తప్పనిసరిగా కళ్ళదానం చేస్తా"నని శపథం చేసేడతను.

హాట్స్ ఆఫ్ టు కొమ్ముల దువ్వెన. ■

బంగారుబొమ్మ

తిమ్మనచర్ల రఘువేంద్రరావు



సాయంత్రం హరించిపోతూ ఉంది - రాత్రి అవుతుందనగా ఆకాశం ముస్తాబవుతోంది. వెన్నెల రేఖలు, చుక్కల తళుక్కులు అంబరాన్ని అపురూప సౌందర్యవతిగా తీర్చిదిద్దటానికి ప్రయత్నాలు ప్రారంభించాయి.

నా చూపు ఆకాశంవైపు....

నా ఆశలు, ఆశయాలు ఆ దృక్కుల వెంట, గగన మార్గం వైపు

నేను నిలుచున్నది ఎం. ఏ. డిగ్రీ మీద. ఆ డిగ్రీ నన్నెక్కడికీ తీసుకు వెళ్ళదని తెలుసు. అది నావకాదు. పోనీ జీవిత నౌకను నడపగలిగిన చుక్కాని అసలే కాదు.

అది నిస్సహాయ, నీరవస్థితి.

నేను ఆశలు పెంచుకోలేదు.

అలా అని ఆశయాలు తుంచుకోలేదు.

లకడ కలిగిన జీవితం.

నిర్భాగ్యులకు కొంత వరకూ సాను భూతి చూపగలిగే సామర్థ్యం. ఇవీ కోరు కున్న వరాలు.

ఆ సాయంత్రం అలా వినీల గగనం కేసి చూస్తూ నుంచునా ను, డాబామీద.

ఇంతలో పసిడి వాసనలు.

ఒక బంగారు బొమ్మ అలా నడుస్తూ నా వైపు రావటం గమనించాను.

నా మనస్సు ప్రశాంతిని కోల్పోయింది. అశాంతికి నిలయమైంది.

ఆ కాంచన శిల్పం నన్ను చూసి నవ్వు తోంది.

ఆ నవ్వు నా హృదయంలో శల్యంలా గుచ్చుకుంది.

ఆ నవ్వు అర్థం నాకు తెలుసు.

నా అల్పత్వాన్ని, నా లేమిని, నా నిస్సహాయ స్థితిని గుర్తు చేసి నవ్వింది.

ఆ హాసం పరిహాసంతో కూడింది.

"ఏమిటి చూస్తున్నావ్" అంది ఆ బొమ్మ.

"ఆకాశాన్ని"

"ఎందుకు"

"అందంగా ఉంది"

"నా కంటేనా" గర్వం ఆ శిల్పం కళ్ళల్లో.

ఆ కళ్ళల్లోకి చూడ లేక పోయాను.

అంత వెలుగును చూసే శక్తి నాకు లేదు.

ఆ గర్వం ఇంకో చోట ప్రకాశించదు.

ఆ బొమ్మకు గర్వం అందాన్నివ్వటం నా కాశ్చర్యాన్ని కలిగించింది.

అప్పటికే వెన్నెల.

పరచిన పువ్వుల దొంతర్లలా, విరజిమ్మ బడిన క్షీరంలా.....

ఆ క్షీరంమధ్య నిలబడ్డ అమ్మూల్ కన్య కాదు ఆ బొమ్మ.

అప్పటికి నా పాలిటి విషకన్య.

నాలో సముద్రపు అలల్ని సృష్టించింది.

మండుకున్న అగ్నిని ఓసికొల్పింది.

నాకంటే అందంగా ఏముందని ధీమాగా ప్రశ్నించిన ఆ సుందర శిల్పం మాటలకు నేనేమని జవాబు చెప్పను.

అచేతనంగా నుంచున్న నన్ను చూసి మరోసారి ఆ బొమ్మ మువ్వల రవళిలా నవ్వు నవ్వడిని వినిపించింది.

"నువ్వెప్పుడయినా యామినీ కృష్ణ మూర్తి నృత్యం చూశావా"

"లేదు" అన్నాను.

"రవిశంకర్ సితారు వాద్యం విన్నావా ?"

"పర్వీన్ సుల్తానా గానం"

ఇవన్నీ రేడియోల్లో విన్నానని చెబితే నవ్వుతుందని మౌనం వహించాను.

"పతి, డబ్బు లేక పోవటంవల్ల సౌందర్యానికీ, సౌభాగ్యానికీ నోచుకోని నీలాంటి వాళ్ళంటే నాకు జాలి" అంది.

ఇది నా మీద ఆ సువర్ణ ప్రతిమ చేసిన మెరపు దాడి. భరించలేక పోయాను.

జీవితంలో రసాస్వాదన చెయ్యక పోవటం రసజ్ఞత లేక కాదు. లేమి.

లీనా ఉదాసీనపు చూపులకు భరించే శక్తిలేక జవాబు చెప్పలేదు.

ఐశ్వర్యం లేనివార్ని కాస్తకూడా గౌరవించరు.

ఇదా లీనా నాకు చెప్పాలనుకున్న పాఠం! మనిషిని మనిషిగా నిలపటానికి ఇంకేమీ లేదా?

ఇన్నేళ్ళు మద్రాసులో చదుకుని డిగ్రీ

తీసుకుని వచ్చిన లీనా ఇలా మాట్లాడడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఉండటానికి ఓ స్వంత ఇల్లు, చేతిలో ఎం. ఎ. డిగ్రీ ఇదీ నా పరిస్థితి.

"లోకంలోని సౌందర్యం, సౌఖ్యం నీకు కావాలంటే డబ్బుండాలి. నిన్నే సుందర మైన స్త్రీ వరిస్తుంది? సౌందర్య శూన్య మైన జీవితం ఎలా గడుపుతావు."

అది వెన్నెలే అయినా స్పష్టంగా ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాను. ఏదో భీతి.

యవ్వనం, విపరీతమైన తన శక్తిని, అందులోను సౌందర్య శక్తిని ప్రదర్శించ టానికి లీనాను ఎన్నుకుంది.

దూరాన రైలు వెళుతోంది, తీవ్రమైన శబ్దంచేస్తూ, అలా రైలు వేగంగా వెళు తుంటే నాకు కావలసిన వాళ్ళెవరో అందులో ప్రయాణిస్తున్నట్టు ఒక విచిత్ర మైన అనుభూతి.

ఈ అనుభూతిలోని ఆంతర్యం ఏమిటో?

లీనా కదిలింది.

అపరంజి బొమ్మలోని కదలికలు ఎలా వర్ణించటం, లీనా ప్రముఖ వాణిజ్య వేత్త రామనాధం కూతురు, మా ఇంటికి ఎదురుగా ఉన్న బంగళాలో ఉంటున్నారు. ఆ కుబేరుడి కూతురు లీనా. నా చిన్ననాటి స్నేహితురాలు. అయితే పై చదువులకు మద్రాసు వెళ్ళింది. బి. యే. పట్టా పుచ్చు కుని వచ్చింది. చిన్న తనంలో ఈ సంపద అంతరం ఇద్దరి మధ్యా ఉండేది కాదు. మద్రాసులో చదువుకుని వచ్చాకా లీనా మనో స్థితి ఇది.

ఐశ్వర్యం అగ్ని లాంటిది. తాకటానికి ప్రయత్నిస్తే కొందరి చేతులు కాలి పోతాయ్. మరి కొందరికి చల్లగా తగిలి వశమౌతుంది.

లీనా తన చుట్టు నిప్పు తెరల్ని నిర్మించు కుంది.

లీనా వచ్చి వారం రోజులయింది.

ఆ సాయంత్రం డబ్బు విలువను గురించి నాకు ఉపన్యాసం ఇచ్చింది. కానీ లీనా చెప్పిన సంగతులు ఏ ఆర్థిక శాస్త్రంలోనూ లేవు. వయసు, సంపద లీనా వైఖరినే మార్చివేశాయ్.

ఆలోచిస్తూ నిలబడ్డాను.

"వస్తాను" అంటూ డాబా మెట్లుదిగి కిందకు వెళ్ళింది.

లీనా నడుస్తుంటే చూశాను ఆ నడ కలో హుందా ఉంది. మత్తు ఉంది రాజ్యా లేలగల రాణికున్న శక్తి ఉన్నది.

ఇవన్నీ ప్రదర్శించటానికి నన్ను వెతు క్కుందా? తన గొప్పతనం, ఆధిక్యతా భావం చూపించటానికి.

ఈ ప్రవర్తన నన్ను దెబ్బతీసినమాట నిజమే

సంపదను మాత్రమే గౌరవించని వాడిని. ఈ సంగతి లీనా తండ్రి రామ నాధం గారికి తెలుసు. నేనంటే అభిమానం ఉన్నవాడు.


ఎన్నోసార్లు ఇద్దరం అనేక విషయాలు చర్చించేవాళ్ళం. వాదించుకునే వాళ్ళం. నేను కోరితే రామనాధంగారు నాకు ఉద్యోగం ఇవ్వగలరు. ఇన్నిరోజులు అతణ్ణి నాతో సమానంగా చూసినవాడిని. అతని దగ్గర ఉద్యోగమా? ఈ ఊహ నాకు ఎందుకు కలిగిందో చెప్పలేను.

లీనా శరీరంలోని ప్రతి అణువూ సంప దతో పెరిగింది. డబ్బు కొంత సంస్కారపు గుబాళింపు నిచ్చినమాట నిజమే.

లీనా ఎప్పుడయినా ఆదర్శాలను గురించో మాట్లాడుతుందేమోనని ఎదురు చూశాను. కనీసం ఆ అవధిలో లీనాను నాకంటే ఎన్నోరెట్లు తక్కువగా నిరూ పించవచ్చు. ఆ అవకాశం రాలేదు. అన్ని అందాలు, సౌఖ్యాలు డబ్బు మాత్రమే ఇవ్వగలదన్న భ్రమలో లీనా ఉండి పోయింది.

లీనాను జయించాలి. విజ్ఞానానికి ఐశ్వ ర్యం తోడయి నా వ్యక్తిత్వం ప్రకాశిం చాలి.

నాకప్పుడు బంగార్రాజు జ్ఞాపకం



వచ్చేడు. వాడు డబ్బున్న వాడు.

నన్ను డబ్బుగల వాడిని చేస్తానన్నాడు ఎన్నో సార్లు. నేను నవ్వి ఊరుకున్నాను.

కానీ లీనా ఆ రాత్రి నన్ను జ్వలింప చేసింది. డబ్బిచ్చే అనుభవాల దొంతరలమీద నిలబడి లీనాను ధిక్కరించాలన్న ఆక్రోశం నాలో ఎందుకు కలిగిందో చెప్పలేను.

ఆ రోజు రాత్రి పది గంటలకు బంగారాజు ఇంటికి వెళ్ళాను. రాజ భవనం లాటి వాడి ఇల్లు నన్ను ఆహ్వానించింది. ఎన్నో సార్లు ఆ ఇంటికి వెళ్లాను కానీ ఆ ఇల్లు కొత్తగా కనిపించింది. ఇంద్రసభలో శచీంద్రుడిలా కొలువు దీర్చి ఉన్నాడు. చుట్టూ నలుగురు స్నేహితులు కుర్చీల్లో కూచుని ఉన్నారు. వాడు సోఫా మీద ఆసీను డయ్యాడు.

ఎదురుగ్గా టీ పాయ్ మీద రక రకాల మద్యాలు-ఆ గదిలోకి అడుగు పెట్టాను.

స్నేహితులందరూ ఆశ్చర్య పడ్డారు, వాళ్ళంతా డబ్బున్న వాళ్ళే. ఎం. ఎ. లో సహాధ్యాయులు. నేను రాసిక నోట్సులు పట్టుకెళ్ళి చదివి థర్డు క్లాసులో పాసయ్యారు. తండ్రుల ఆస్తులకు వారసులయ్యారు. నా మీద గురుభావం ఉన్న వాళ్ళు.

బంగారాజు రాజయితే, నేను మంత్రిని.

కానీ వాళ్ళ మధు సేవల్లో, మగువ వేటల్లో పాల్గొనే వాడిని కాదు, అందుకని బాధపడే వారు. నా ఋణం ఎలాగయినా తీర్చుకోవాలనే ఉబలాటం ఉన్న వాళ్ళు

"రాజ పురోహితా, రా రమ్మని". అన్నాడు రాజు నాటకంలో లాగా.

అది వాళ్లు ముద్దుగా నాకు ఇచ్చిన బిరుదు.

"ఈ పురోహితుడెందు కొచ్చాడు మన విలాస గృహానికి" రాజు ప్రశ్న.

"అవును మన గాన పాన మందిరంలోకి" అన్నారు మిగిలిన నలుగురూ.

"ఒరేయ్ బంగారం నేను కూడా తాగాలి" అన్నాను.

"గురూ" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

"అవున్రా, డబ్బిచ్చే సౌఖ్యాలను నన్ను కూడా రుచి చూడనీ" అన్నాను గంభీరంగా.

బంగారాజు ఆనందానికి అవధులు లేవు.

ఓ పెగ్ అందించాడు.

నెమ్మదిగా పుచ్చుకున్నాను.

"గురూ ఈ ద్రవం ఎక్కడిది, ఎప్పుడు తయారయిందో కాని నువ్వు తాగటం వల్ల పవిత్రమైంది. అది నా అదృష్టం"

మరో పెగ్ అందించాడు.

కొద్దిగా మత్తు.

"బంగారం, నేను డబ్బు తాగాను కదూ" అన్నాను ముద్దుగా.

వాడు సంతోషించాడు. ఆనందించాడు నా మాటలు వేద వాక్యాలుగా తోచాయ్.

"చిత్తం" అన్నాడు సేవకుడిలా.

ఒక డబ్బు కలవాడు నాకు సేవకుడు.

"ఒరేయ్ రోజూ ఈ డబ్బు చూపించే సౌఖ్యాలు, చమత్కారాలూ నాక్కావాలి."

నా కళ్ళల్లోని ఎర్రని జీరల్లో వాడికి శాసనం కనిపించింది.

"నువ్వు రాజ పురోహితుడివి. నీ ఆజ్ఞ కాదనను. అది నా విధి."

మిగిలిన నలుగురూ అవునన్నారు.

నన్ను కావిలించు కున్నారు.

"గురూ ఇన్ని రోజులూ నేను పాపాలు చేస్తున్నానని తెగ భయపడి పోయాను. ఈపని నువ్వు కూడా చేస్తున్నావంటే తప్పకుండా ఇది పవిత్ర మయినదే."

బంగార్రాజు కావిలింతను బలవంతాన వదిలించు కున్నాను.

బయటికి వచ్చాం.

కారులో కూచున్నాం.

బంగార్రాజు కారు నడుపుతున్నాడు.

వాటి మత్తు కాస్త దిగింది.

గురూ కల్యాణి దగ్గిరకా"

న్నాడు వసంత్.

"కాదు రీటా"

"ఖరీదెక్కువ"

నా "మన వాడు రాజు పురోహితుడు. గుర్తించుకో"

"అవును మొదటి సారి డబ్బు ఎలాంటి ఆడదాన్ని కొంటుందో, అంటే రీటానే కావాలి" అన్నాడు వసంత్. గుజరాతీ వాడు. వ్యాపారి.

ఇవన్నీ వింటూ కూచున్నాను.

లీనా నన్నవ మానిస్తుందా?

డబ్బు ఇచ్చే సౌఖ్యంతో నా శరీరాన్ని ప్రకాశింప చేసు కుంటాను.

చక్కటి రోడ్డు మీద వెళుతోంది. కారు. దీపాల తోరణాలు. నగరం అంద మయిన ఆడదానిలా ఉంది. డబ్బును, డబ్బున్న వాళ్ళను శాసించే అధికారం ఆ రాత్రి సంపాయించాను.

నా సౌఖ్య యాత్రలో ఇదొక మజిలీ.

"ఒరేయ్ ఒంగారూ రేపట్నుంచే నేను డబ్బు కలవాడిని కావాలి"

"నువ్వే వద్దన్నావ్. డబ్బున్న వాళ్ళను చీదరించుకున్నావ్. ఒరేయ్ గురూ నేను తలచు కుంటే నిన్ను లక్షాధి కారిని చెయ్యగలనురా. ఇది నా ప్రతిజ్ఞ"

మిగిలిన నలుగురూ "నీ ప్రతిజ్ఞకు మా సాయం" అన్నారు.

ఓ భవంతి ముందు కారు ఆగింది.

""హలో బంగారం", అంటూ ఓ యువకుడు వచ్చాడు.

అందరం హాల్లోకి వెళ్లాం.

"రీటా ఉందా"

"ఎందు కుండదూ. నువ్వు కబురం పావ్‌గా"

"ఈ రోజు రీటా మొగుడు 'మా గురుడు.'"

అతను వంగి సలాం చేశాడు.

హాల్లో కూచున్నాం, మెత్తని సోఫాల మీద.

మెట్లు దిగుతూ వచ్చింది రీటా.

అటు చూశాను,

డబ్బును శాసించగల మరో మనిషి.

మధ్య ఆశియా నుండి వచ్చిన ఉమర్ ఖయ్యాం సఖిలా ఉంది.

ఆమె అందాన్ని వర్ణించటం అసాధ్యం.

"ఈ రాత్రికి నీ మిత్రుడు" నన్ను చూపించాడు రాజు.

ఆమె కళ్ళెగర వేసింది.

బంగార్రాజూ, మిత్రులూ వెళ్ళి

పోయారు. వెళుతూ రాజు నా చేతికి ఓ చెక్ పుస్తకం అందించాడు.

"ఇది నీదే" అన్నాడు.

రేపటి నుంచి వాడి వ్యాపారంలో భాగస్తుడిని.

నేను రీటా వెనుక, మెట్లెక్కి పైకి వెళ్లాను.

ఆ రాత్రి డబ్బిచ్చే మరో సౌఖ్యం నా తనువులు పరవశింప చేసింది.

పొద్దున్నే ఇల్లు చేరాను.

నా మదిలో లీనా మెదుల్తూనే ఉంది.

దార్లో డబ్బు లేనివాళ్లు కనిపించారు.

లీనా దృష్టితో వాళ్ళను చూశాను.

"రాత్రి ఎక్కడకు వెళ్ళావ్" అంది అమ్మ

"బంగార్రాజు దగ్గరకు" అని జవాబిచ్చి ఆమె వైపు చూశాను. ఆ మె కళ్ళల్లో విషాదం.

"రాత్రి ప్రమాదం జరిగింది. లీనా అగరొత్తు లంటిస్తుంటే చీర అంటు కుంది. మొహం సగ భాగం, చేతులూ కాలాయ్. ఇంట్లో ఉంది. పెద్ద డాక్టర్లు ఇంటికే వచ్చి చూశారు" అంది.

నా జవసత్వాలు ఉడిగినట్లు అను భూతిని చెందాను.

లీనా ఇంటికి పరుగెత్తాను,

హాల్లో రామ నాథం గారు కూచుని ఉన్నారు.

"బాబూ లక్ష్మీ పతీ" అన్నాడు.

"లీనా" అన్నాను. నా కంఠ స్వరంలో వణుకు, మేడ మీద గది వైపు చేయి చూపించాడు.

మెట్ల మీదుగా పరుగెత్తి లీనా గది చేరాను.

తెల్లటి స్వచ్ఛమయిన పడక మీద లీనా పడుకుని ఉంది తలకు, చేతులకు తెల్లటి బట్ట చుట్టారు.

"లీనా" దగ్గరకు వెళ్ళాను

కళ్ళెత్తి చూసింది.

చిత్రంగా నవ్వింది.

కారణం

భిక్షువు
కడుపులోని
ఆకలి బాకలి
ప్రేవులను
పిండుతున్నాడు!
అందుకే
కన్నుల్లోంచి
నీళ్ళు

కందాళై రాఘవాచార్య

"పతీ, నిన్న సాయంత్రం"

"లీనా రాత్రి నేను ఇంట్లో లేను."

"ఎక్కడి కెళ్ళావ్"

"డబ్బు ఇచ్చేసౌఖ్యాన్నందుకోవటానికి"

లీనా విషాదంగా నవ్వింది.

"ఎంత డబ్బు ఖర్చు పెట్టినా నా తొలి రూపం రాదని డాక్టర్లు చెప్పారు. ఏ డబ్బు నయితే అంతగా గౌరవించానో అది నన్ను మోసగిస్తోంది."

"లీనా—డబ్బు మనుష్యుల్నెప్పుడూ మోసగిస్తూనే ఉంటుంది" అన్నాను. నేను మోసపోయి ఓడి పోయిన గత రాత్రిని తలచుకుంటూ.

డబ్బు ఇచ్చేది మత్తు, మదం.

"ఇప్పుడు నన్నూ, నా ఐశ్వర్యాన్ని మనుష్యులు అసహ్యించుకుంటారు కదూ", అందిదీనంగా.

"లీనా" ఆమె చేతుల్ని నా చేతుల్లోకి తీసుకున్నాను.

"నువ్విలా అయ్యావని, నిన్ను తాకే ధైర్యం తెచ్చుకున్నానని అనుకుంటున్నావా" అన్నాను.

"పతి" ఆమె మొహాన్ని నా చేతుల్లో దాచుకుంది. ఆ పిలుపులో నాకు ఎన్నో అర్థాలు గోచరించాయ్.



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి



ముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్య

ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమం

లక్షలాది కష్టజీవులకు వరప్రసాదం

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం, వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సుస్థిరమైన ప్రగతికి సంకేతం ఇది బడుగు వర్గాల అభివృద్ధికి జరుపుతున్న కృషిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించి లక్షలాది మంది బలహీన వర్గాల ప్రజలలో కొత్త ఆశలను చిగురింప జేసింది

వా స్తవాలే యిందుకు దర్పణం రికార్డు స్థాయిలో ఆహారోత్పత్తి :

1978-79 లో రికార్డు స్థాయిలో 106 6 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేశారు. తుఫాను, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ తాత్కాలిక ప్రణాళికలను త్వరితగతిని అమలు జరపడంతో 79 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి సాధించ గలిగారు

ప్రజలకు చౌక వస్త్రాలు :

అరవై శాతం మంది చేనేత పనివారలను సహకార పరిధిలోకి తెచ్చారు :

1977-78 లో 189 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తి చేయగా 1978-79 లో 2 3 లక్షలు 1979-80 లో 330 లక్షల చదరపు మీటర్లు చౌక వస్త్రాలను ఉత్పత్తిచేసి ఇప్పుడు 388 కేంద్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు.

చౌకధర దుకాణలద్వారా అత్యవసర సరుకులు :

ఇప్పుడు 22,009 చౌకధర దుకాణాల ద్వారా ప్రజలకు అత్యవసర సరుకులను సరఫరా చేస్తున్నారు

భూ సంస్కరణలు :

రాష్ట్రంలో భూ సంస్కరణలను తీవ్రతరంగా అమలు జరుపుతున్నారు. ఇందువల్ల 3 79 లక్షల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1 74,125 కుటుంబాలకు భూమి పంపిణీ చేశారు. వారిలో చాలా వరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

బలహీన వర్గాలకు ఇళ్ళు :

ఈ పథకాన్ని ద్విగుణీకృతోత్సాహంతో అమలుజరుపుతున్నారు. 2.5 లక్షల కుటుంబాలకు 5,000 కొత్త వాడలలో వసతి కల్పించారు. 12 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ళస్థలాలు కేటాయించారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు.

22–DIPR No. 1244/Advt. 1/C3/81 dt. 10–9–1981

ముట్టు

కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి

గొప్ప వాళ్ళ యింటి ముందు, "కుక్కలున్నాయి జాగ్రత్త" బోర్డులాగా రోడ్డు ఆ యింటిని అంటి పెట్టుకొని వుంది. పుర ప్రముఖులైన కనక నిచ్చెనల సుబ్బారావు గారి యింటి ముందున్న రోడ్డు అట్లా వొదిగి వుండటం ఎంతేనా సమంజసమే నని చెప్పక తప్పదు. మునిసిపల్ ఛైర్మన్‌గా గత యేడేళ్ళుగా యెడతెరపి లేకుండా వారు చేస్తోన్న ప్రజాసేవకు తార్కాణంగా రోడ్డుకైనా ఆమాత్రం కృతజ్ఞత అవసరమే మరి. అధికారం వుంది గాదా అని సుబ్బారావు గారున్నూ, వారి ఆశీస్సులు వున్నాయి గదా అని సన్న బియ్యం కన్నయ్య గారున్నూ రోడ్డు మీద యిల్లు కట్టేసుకున్నారని గిట్టని వాళ్ళంటారు కానీ ఆ ఆరోపణను యే కోర్టూ రుజువు చేయలేక పోయింది. లంకంత యిల్లు రోడ్డు మీద కట్టేరంటే కవి హృదయం అర్థం చేసుకో గలదు కానీ కోర్టు హృదయం అర్థం చేసుకో గలదా?

అది ఫలానా వేళా విశేష మనడానికి వీల్లేదు గానీ వారు యిల్లు అక్కడ తయారించిన దరిమిలా ఆ రోడ్డంట వెళ్ళేలారీ, బస్సు డ్రైవర్లలో నిర్లక్ష్యం పేట్రేగి పోయింది. మూడేసి నెలలకు వో సన్నపాటి యాక్సిడెంటూ, సంవత్సరానికొక్కటైనా వోలావు పాటి యాక్సిడెంటు చేయడం వాళ్ళు విధిగా పెట్టుకున్నారు. ఇదుగో యీ మూణ్ణెల్లూ డ్రైవర్లు వొళ్ళు దగ్గర పెట్టుకొని బళ్ళు నడిపేరని సంతోషించ బోయేలోగానే, ఛైర్మన్ గారి లోగిల్లో యెక్కడో విహరిస్తోన్న దున్నపోతును, ఎ. పి. డి. 2848 లారీ డ్రైవరు కుట్రపన్ని, రోడ్డుపైకి లాక్కొచ్చి, లారీ కిందకు తోసేశాడు. ఆ పూట ఛైర్మన్ గారు యింటి పట్టునే వున్నారు వారి ప్రాపకంలోని వొక్కగా నొక్క దున్నపోతు చావుకే వారు యెంత తల్ల కిందు లయ్యారో, వారి దుఃఖాన్ని చూచిన వాళ్ళకు తప్ప మరోవాళ్ళకు అర్థం కాదు. రెండు వేలు ఖరీదు చేసే సదరు జీవికి (మరి ఛైర్మన్ దున్న ఆమాత్రం చేయదా) నాలుగు వేల రూపాయలు పరిహారం ముట్టినా వారు దుఃఖించడం మానలేదు. మరో రెండు వేలు దానికి కలిసాక కానీ వారు దుఃఖాతిరేకాన్ని వో రకంగా




నిభాయించుకోలేకపోయారు.

యీలోగా యితరుల యిబ్బందులను సొమ్ము చేసుకునే అవకాశవాదులు కొందరు' యిట్లాంటి ప్రమాదాల్ని అడ్డు పెట్టుకొని ఛేర్మెన్ గారిని దెబ్బ తీయడానికి వొక బృహత్పథకం వేసేరు. ఛేర్మెన్‌గారి యింటి మీదుగా పోయేరోడ్డు పెద్ద జాడీ బండ్లు పోవడానికి అనువుగా లేదనీ, అంచేత మళ్ళింపు రోడ్డు వొకదాన్ని వేయించాలని ప్లాను గీయించి మహజర్లు పంపుకున్నారు ప్రభుత్వానికి. అయితే యీ రాజకీయ కుట్రను ఛేర్మెన్ గారు యే మాత్రం నిర్లక్ష్యం చేయలేదు. ఛేర్మెన్‌గారి యింటి ముందున్న రోడ్డుగారి పలుకుబడి తగ్గిం దంటే ఛేర్మెన్‌గారి పలుకుబడి కూడా తగ్గినట్టేకదా! అంచేత వారు తమ ప్రతిభా విశేషాదులనుపయోగించి, సదరు ప్రతిశక్తుల కుట్రను సకాలంలో యెదుర్కొని, విశాలమైన ఛేర్మెన్‌గారి యింటి ముందటి రోడ్డును((యిక్కడ అన్వయ క్లిష్టత వుండడం న్యాయంకాదు, వైశాల్యం నమ్మకంగా ఛేర్మెన్ గారిదే, రోడ్డు గారిది కాదు) మించిన రోడ్డు యిండియాలోనే లేదనిపించేరు. అంతటి శక్తి సముద్రులైన ఛేర్మెన్‌గారు ఆరోజు వొక జీవనదిని తమలో కలిపేసుకొనే మహత్కార్యం సంకల్పించేరు. సన్న బియ్యం కన్నయ్యగారి షడ్డకుడున్నూ, మొన్న మొన్నటి దాకా తన ప్రత్యర్థి దొంతి కుండల కొండారెడ్డి కుడి భుజంగా పేరుకెక్కిన వాడున్నూ, పదిహేను లక్షలకు తలవంచని తెల్లని ధనాన్ని కేవలం యిద్దరు నల్ల కూతుళ్ళ వెచ్చాల నిమిత్తం వృద్ధిచేస్తున్న వాడున్నూ అయిన ఆసుమాను రామయ్యగారి రెండో కూతుర్ని తన మూడో కొడుక్కు ముడెయ్యడం ద్వారా శత్రు సంక్షేపణం, ధన నిక్షేపణం సాధించదలచేరు.

తెల్లవారితే ముహూర్తం. వచ్చే జనం, పోయే జనం. ముసిరే ఈగా; కోసిరే కాకీ. మొరిగే కుక్కా; యెగిరే విస్తరి, మోసేయెద్దూ: పనులన్నీ సజావుగానే జరుగుతోన్నట్లున్నా, ఛేర్మెన్‌గారు వురుముతూనే వున్నారు. వురుము వురుముకూ యెవరో ఒకరు ఉలిక్కిపడి పరుగెడుతూనే వున్నారు యెందరు పరుగెత్తినా యింకా కొందరు పరుగెడితే కానీ పని జరగదన్నట్లు కన్నయ్యగారు హడావిడి చేస్తునేవున్నారు. వూళ్లో నీళ్ళ రేషనంటే మాత్రం ఛేర్మెన్ గారింటికి రేషనంటే కుదురుతుందా అని పంపుతున్నారు. యిరవై తొమ్మిది డ్రమ్ములకు నీళ్లోసి, మున్ఫైవ్యో దాన్ని ఖాళీగా వొదిలేసి నందుకు, నీళ్ళకూ డ్రమ్ములకూ సంబంధం లేని వాడి నెవడివో పట్టుకొని దులిపేస్తున్నాడు. దులపరింపు పాకాన పడినపుడల్లా తన అధారిటీకి తానే పరవశించిపోయి సకిలిస్తున్నాడు.

ఛేర్మెన్‌గారి పెద్ద కూతురూ, పెద్ద కోడలూ వోవేపూ, కన్నయ్యగారి కోడలూ, భార్యా మరోవేపూ, గంట గంటకూ చీరెలు మారుస్తూ, నగలు మెరిపిస్తూ ఫ్యాషన్ పెరేడ్‌లో మోడల్స్‌కు మల్లే పడుతూ, లేస్తూ, నడుస్తున్నారు. మా మూలు రోజుల్లో యింటి యీ చివర్నుండి ఆ చివరకు ఆగకుండా నడిస్తే చాలు, ఆయాస పడిపోయే శరీరాలవి. అయినా ఆయాస మనుకుని హడావిడి మానుకుంటారా? హవ్వ! అప్రతిష్ట కాదూ! చీరెలూ, నగలూ, ఆ మాత్రం వగలూ కురిపించక పోతే "అదేం పెళ్ళి?" అని అలాగా జనం నోళ్ళు పడిపోయేలా నొక్కకోరూ?

ఛేర్మెన్‌గారి వురుములకూ, ఆడవాళ్ళ నరువులకూ అడ్డుపడుతూ పది పన్నెండు మంది క్షురాళ్ళు యింటి ముందు పందిరి పీకి మరో యిళ్ళువేసే సందడిలో వున్నారు. అంతా అయిదారేళ్ళు దాటని బాపతే. అయితేనేం. అల్లరిడోసూ, మురిపెండోసూ అహం డోసూ, అయిస్క్రీం డోసూ, కిండర్ గార్టెన్‌డోసూ నషాళం అంటినవాళ్ళే.



అరటి బోదెను హాకీ స్టిక్కుగా మార్చే ప్రయత్నంలో వున్న వాడొకడూ, పంది రెక్క పాకుతూ, తూలుతూ వుండే బస్తీమే సవాల్ కళాకారుడొకడూ, పోతే యిద్దరు బౌలర్లూ, యిద్దరు బాట్స్‌మెన్ క్రికెట్‌లో పీకెలదాకా మునిగివున్నారు. వాళ్ళ అంపైర్లిద్దరూ యింకాస్తా ముందుకుపోయి క్రికెట్ రూల్స్‌మీద జుట్టూ జుట్టూ పట్టుకోవడంలో నిమగ్నులై వున్నారు. వీళ్ళందరికీ అతీతంగా ఛేర్మన్‌గారి మనుమడూ, కన్నయ్యగారి మనుమడూ పందిరిముందు వొత్తుగా పరిచిన యిసుకలో పోటీలుపడి వొహార్నొహారు సన్మానించేసు కుంటున్నారు.

వాళ్ళకు కొంచెం యెడంగా, గేటుకు అటుగా వోమూల చెత్త కుండీకి దగ్గరగా, వాళ్ళ యీడువాడే, వాళ్ళనెవళ్ళనూ ఖాతరు చేయడానికి పురసత్తు లేనంత బిజీగా వున్నాడు. యెవరో దానంచేసిన రెడీమేడు లాగూ, నిక్కరులో వున్నాడులా వుంది, యెంగిలి విస్తళ్లగంప వొకవేపూ, వొకచిన్న బుట్ట మరోవేపూ పెట్టుకొ దీక్షగా పనిచేసు కుంటున్నాడు, విస్తళ్ళలోంచి మైసూరుపాకు తుంపులూ, లడ్డు ముక్కలూ, వడలూ, యేరి బుట్టలో విడి విడిగా పెట్టుకుంటున్నాడు. వాడికేసీ విస్తళ్ళకేసీ రెండు వూరకుక్కలు కసిగా అక్కసుగా, ఆశగా, దయనీయంగా చూస్తున్నాయి. అవి అప్పటికే వాడిరాళ్ళ దెబ్బలు విరివిగా రుచి చూడ్డంమూలాన దగ్గరకు రాకుండా తగుజాగ్రత్తలో వుండే యెంగిలాకులపై వాడి నియంతృత్వాధికారాన్ని సవాలు చేస్తున్నాయి. వాడు వాటిని వోకంట కనిపెడుతూనే చకచకా పనిచేసుకు పోతున్నాడు.

వాడికీ ఆపెళ్ళికీ యేకోశానా సంబంధం లేదు. యెంగిలాకులకూ, వాడికీ అంతకన్నా అనుబంధంలేదు. ఆమాటకొస్తే మన తాత ముత్తాతల కాలంనుండీ, యింకా అంతకు ముందునుండి గూడా వంశపారంపర్యంగా యెంగిలాకుల్ని అనుభవించే హక్కు కేవలం కుక్కలకే వుంది. మన


ర్మశాస్త్రాలూ, స్మృతులూ, పురాణాలూ కొన్ని యీహక్కును సమర్థిస్తూనేవున్నాయి కలి ప్రభావం వల్ల యిప్పట్లో మెజారిటీ మనుషులకూ, ఊరకుక్కలకూ అట్టే తేడా లేదని సామ్యం తెచ్చినా, ఆ యెంగిలాకుల మీద వారికి యెంత నైతికమైన హక్కుందో, వూర కుక్కలకూ, అంతే హక్కు వుండాలి గదా? అయితే హక్కులను ఖజాన పేసుకొని వూరేగినంత మాత్రాన యేదైనా వొరగబడుతుందనే భ్రమ వుంటే—సదరు వూరకుక్కల భ్రమ—ఈ దృశ్యంతో కడతేరివుండాలి. వున్న తిరకాసల్లా తమ అమ్మ ఛేర్మెన్ గారింట్లో పనిమనిషి పదవైనా చేబట్టక పోవడంలో వుంది, అని వాటికి అర్థం అయివుండాలి. వూరకుక్కలు అమ్మ అంతటి అదృష్టానికి నోచుకోలేదు. వాడి అమ్మ ఆ దురదృష్టాన్నుండి యిప్పుడప్పుడే తప్పించుకోనూ లేదు.

ఛేర్మెన్‌గారి పురుముల్లోంచీ, కన్నయ్యగారి సకిలింపుల్లోంచి, ఆ దా౦ ఫ్యాషన్ పెరేడ్‌లోంచీ, కుర్రాళ్ళ క్రికెట్‌లోంచీ దారి చేసుకుంటూ అచ్చోసిన ఆవులా అటూయిటూ యేదో మోస్తూనో, తీస్తూనో, తెస్తూనో, ఆ సంకుల వివాహ రంగంలో, యిందుగల దందుగలదనిపిస్తోన్న సంగి వాడి అమ్మ. ఆమె మునిసిపల్ ఆఫీసు ప్యూను పెళ్ళాం. వాడు ఆఫీసులో ప్యూనయితే, యిది ఛేర్మెన్ గారింట్లో ప్యూను. ఛేర్మెన్ గారింట్లో అందరూ తినగా తినగా తినగా మిగిలిన తిండీ, అందరూ కట్టగా, కట్టగా కట్టగా విసుగెత్తి పారేసిన గుడ్డా దాని జీతం. అయినా అది తెలివిగా ఆ రెంటినీ డబ్బు చేసుకుంటూనే వుంది. తిండి మిగిలినరోజు, రిక్షావాళ్ళకూ, ఫ్యాక్టరీ కూలీలకు అన్నం ముద్దలు అమ్మే కాకా హోటల్ కాశింగాడికి చేరేస్తుంది. మరి కాస్త గట్టిగుడ్డ చేతికి వచ్చినరోజు రాజుగాడి సెకండ్ హాండ్ గుడ్డల దుకాణానికి అమ్మేస్తుంది. అట్లా అది యిప్పుడు రెండొందల దాకా పాతరేసి వుంచింది. ఆడబ్బుతో చాలా చాలా చేయాలని దాని ఆశ. వాటిల్లో కొడుకు వెంకట్రావుడ్ని పెద్ద చదువులు చదివించాలనే ఆశ మిగిలిన ఆశల్ని జయించడంవలన ఆ రెండొందలూ యింకా మిగిలేవున్నాయి.

పెళ్ళికి ఛేర్మెన్‌గారు దానికో చీరె, రవికే దయచేశారు. వెంకట్రావుడిక్కూడా వోలాగూ, చెడ్డీ తీయించేరు. కొత్త చీరా, రవికెల్లోనే అది పెళ్ళింట్లో నానా హైరానా పడుతోంది. వెంకట్రావుడు మాత్రం ఛేర్మెన్ గారి పెద్దకూతురు తన కొడుక్కు బిగుతుగా వున్నాయని దయచేసిన రెడీమేడ్ డ్రెస్సులో వున్నాడు.

సంగి హడావిడికి యివ్వాళ ఓ ప్రత్యేకత కూడా వుంది. అది కాకా హోటల్ కాశింగాడితో ముందుగనే వొప్పందం చేసుకొని వచ్చింది. యెప్పటి సరుకును అప్పుడు తాజాగా వాడికి బదిలీచేయించే యేర్పాటు కూడా చేసింది. అందుకే అది గుంటవెధవ వెంకట్రావుడ్నిగూడా ముగ్గులోకి దించింది. యీ రెండ్రోజులు యింకాస్త అదనంగా వొళ్లు హూనం చేసుకుంటే దానికి మామూలు యీనాం లేకాక; కాకా కాశిం గాడి ద్వారా పాతికా, ముప్పై పైచిలుకు రాబట్టుకునే దారి యేర్పడింది. అందుకే అది పెద్ద చదువులు చదివించదలచిన వెంకట్రావుడ్ని చెత్తకుండీ పక్కన యెంగిలాకులు దేవుళ్లాడ్డానికి కేటాయించింది. కుక్కల మధ్య, యెంగిలాకులమధ్య ఈగలమధ్య, కంపోస్టు మధ్య వెంకట్రావుడ్ని చూసి దాని కడుపుదేవేసినట్లయినా ఈ రెండ్రోజులేగా— అని సర్దిచెప్పుకుంది—

ఇసుక సన్మానాలకు విసిగి, క్రికెట్ టీముతో బెడిసి, పంది గెక్కబోయి పళ్లురాలగొట్టుకొని, యింకేం చేయాలో దిక్కుతోచని నికృష్టస్థితిలో విశాల ప్రపంచం మీదికి దృష్టి సారించిన ఛేర్మెన్‌గారి మనుమడు, హఠాత్తుగా మూడు కె. జి. బి. కుట్రలూ, ముప్పై సి. ఐ. ఎ. కుట్రలూ. వొక్కసారిగా కళ్ళకు కట్టినట్టయి టకీమని



లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే పరిశుభ్రంగా ఉంటారు మీరు. ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి...
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది
LIFEBUOY
for health
హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి.

లేచి నించున్నాడు. వాడు ముమ్మూర్తులా తాతలాగే వుంటాడని యింటిల్లిపాదీ మురిసిపోతుంటారు. వాడు మహా గంభీరంగా అడుగులో అడుగు వేసుకుంటూ గేటు దాకా వెళ్ళి గోడనానుకొని వెంకట్రావుడి కుట్రను నిశితంగా పరిశీలించడం మొదలెట్టేడు.

అప్పటికి వెంకట్రావుడు మొదటి లోడు కాకా ఖాళీంకు దఖలుపరిచివచ్చి; వాడి అమ్మ అందించిన రెండో యెంగిలాకుల బుట్టను సర్దుకుంటున్నాడు. వాడు వచ్చే దాకా చెత్తకుండీలో ఆకుల్ని కెలికి కెలికి, యేమీదొరక్క విసుక్కొంటోన్న కుక్కలు వెంకట్రావుడి చేతిలోని యెంగిలి విస్తళ్ళ గంపను చూసి తమ పాత యెత్తుగడను టకీమని మార్చేశాయి. అప్పుడే పదవీస్వీకారం చేసి విచ్చేసిన మంత్రివర్యుని ఆప్యాయంగా పలకరించే ఆప్తవర్గంలాగా తోకలాడిస్తూ పక్కకు వొదిగినించున్నాయి. ఛేర్మన్‌గారి యింటిచుట్టూ వుండే కుక్కలవడంమూలాన ఆ మాత్రం లౌక్యం వాటికబ్బడంలో అబుర్బపడాల్సిందేమీ లేదు. కానీ వెంకట్రావుడి గుణం వాటికి బొత్తుగా తెలీదల్లే వుంది. వాడు తనకు దక్కినవాటిలో భగవంతుడిగ్గూడా చచ్చి గీపెట్టినా వాటా యివ్వడు గాక యివ్వడు. వొక్క నాలుగురాళ్ళతో కుక్కల్ని చేతివేటు దూరానికితోలేసి విస్తళ్ళ వేర్పాటు వుద్యమంలో నిమగ్నుడయ్యేడు వాడు. యీపనామ్రతపు రాజీ ధోరణినైనా చూపెట్టని వాడికేసి కుక్కలు కాసేపు గుర్రుగా చూసి, దరిమిలా చూడ్డంగూడా దండగనుకొని, వియత్నాంలో అమెరికావాడు తోకముడిచినట్లుగా ముడుచుకొని వెళ్ళిపోయాయి.


ఛేర్మన్‌గారి మనవడికి వెంకట్రావుడ్ని కుక్కలు సంభావించిన తీరు మహాద్భుతంగా వుంది. వాడికి వూర కుక్కలంటే మా చెడ్డ భయం. అట్లా అవస్థలో వాడు వుండగా, కేవలం పనిమనిషి కొడుకు కుక్కల వ్యూహంలోకి జొరబడి, నాలుగే నాలుగు రాళ్ళతో వాటిని తరిమేశాడంటే తమ యింటో పని చేసేదాని కొడుక్కు తనకు మించిన ధైర్య సాహసాలుండడం వాడికి తలవంపులుగా వుంది. తనను అవమానించిన కుక్కల్ని అవమానించిన వెంకట్రావుడ్ని అగుడు పట్టించి కుక్కల మీది పగా, వాడి మీద ద్వేషమూ తీర్చేసుకోవాలని వాడు తీర్మానించుకున్నాడు. వెంకట్రావుడు తమ పని మనిషి కొడుకు కాబట్టి వాడిని అగుడు పట్టించడం కంటే తేలికైన పని మరోటి లేదని వాడికి నొకరు చెప్పక్కర్లేదు మరి.

అభ్యుదయ పరం పరాభివృద్ధిగా తాను చేపట్టిన మహా కార్యాన్ని చూడ్డానికీ, ఆనందించడానికే, యితర్లకు వివరించడానికీ కనీసం ఒక్క ప్రేక్షకుడైనా లేకపోవడం వాడికి వెలితిగా తోచింది చుట్టూ చూసి నీళ్ళ డ్రమ్ముల మధ్య దాగుడు మూతలాడుకుంటున్న కన్నయ్య మనవడిని వొడిసి పట్టుకున్నాడు. 'యెక్కడికిరా?' అని వాడు గోల పెడుతోన్నా, సరాసరి వెంకట్రావుడి ముందొచ్చి ఆగేదాకా ఛేర్మన్ గారి మనవడు వాడి చెయ్యిది వొదిలేదు కాదు. అయితే విస్తళ్ళ-యెంగిళ్ళ వేర్పాటు ఉద్యమంలో మునగానాం తేలానాంగా వున్న వెంకట్రావుడు వీళ్ళద్దర్ని శీలగానైనా గమనించనే లేదు.

తన్ను చూడగానే జడుసుకుంటాడనుకున్న వెంకట్రావుడు నిమ్మకు నీరెత్తినట్లుగావుండిపోయేసరికి భగ్గుమంది ఛేర్మన్ గారి మనవడికి.

"ఏయ్! ఏంచేస్తున్నావ్?" అన్నాడు జబర్దస్తీగా యెంగిలాకుల గంపను కాలితో నెట్టుతూ.

వెంకట్రావుడు యిలాంటి అనూహ్యమైన దాడులకు సిద్ధంగానే వున్నట్లుంది. అసంకల్పితంగా వో చేత్తొ బుట్టనూ, మరో చేత్తొ వో రాయినీ పట్టుకొని తలెత్తి చూసేడు. యెర్రటి వాడిచూపులో మసక



మసగ్గా కనిపించేడు ఛైర్మన్‌గారి మనవడు. భయమేమీ లేదనుకున్నాడో యేమో రాయిని వొదిలేశాడు.

తాపీగా "యెంగిళ్ళు యేరుకుంటున్నా" అన్నాడు.

ఛైర్మన్‌గారి మనవడికి వొళ్ళు మండింది. యింత భయం భక్తి లేని జవాబా?

"అవి మావి. యిల్లాతే!" అన్నాడు రబ్బసంగా.

"యివ్వను."

"యిస్తావా? యివ్వవా?"

"బుట్టను తగిత్తే మర్యాద దక్కదు" అన్నాడు వెంకట్రావు కరుగ్గా.

ఛైర్మన్‌గారి మనవడు అవిధేయతను యిక యెంత మాత్రం సహించలేక పోయాడు. "యేం? తంతావా?" అంటూ బుట్టను మునివేళ్లతో తగిలేడు.

వెంకట్రావుడు యిహ తాత్సారం చెయ్యలేదు. ఛైర్మన్‌గారి మనవడిని గురి చూచి ముఖంమీద గుద్దేడు. వాడి చేతులకు అందకుండా బుట్టను యెదురుకొని గుండెలకు హత్తుకున్నాడు. వొకేవొక్క క్షణం యెంగిలాకులగంపలో యింకా మిగిలివున్న పదార్థాలకేసి చూసేడు. యిహ ఆలస్యం చేస్తే తన బుట్టలోనివి గూడా దక్కవను కొని రోడ్డుకు అడ్డంపడి చువ్వలా దూసుకు పోయేడు. అతిదగ్గర్లో వినిపిస్తున్న మోటారు హారన్‌నూ, హెడ్‌లైట్ల కాంతిని లెక్కచెయ్యకుండా.

వెంకట్రావు దెబ్బకు ఛైర్మన్‌గారి మనవడి అహం పదింతలైంది. "రేయ్! యెక్కడకు పోతావురా రాస్కెల్!" అని రోడ్డు మీదికి లంఘించాడు.

క్షణాల తర్వాత ఛైర్మన్‌గారి యింట్లో పెళ్ళి సందడిని మించిన గొంతుల్లో "రేయ్ అంటే "రేయ్" అన్న కేకలూ, "అమ్మో బాబోయ్!" అన్న అరుపూ, ఏ పి. డి 1584 కుడివైపు ముందు చక్రం క్రింద నుండి "అమ్మో" అన్న ఒకే ఒక ఆర్తనాదమూ, దాని వెన్నంటి అల్లంత దూరానికి యెగిరి వొచ్చిన వో కనుగుడ్డూ, చెల్లా చెదురుగా పడివున్న మైసూరుపాకు తుంపులూ, లడ్డు తుంపులూ, వినిపించేయి, కనిపించేయి.

రాకెట్‌లా యెదురువచ్చి నదిటికి కొట్టు

కొని కిందపడిన మైసూరుపాక్ ముక్కకేసి చూస్తూ, "అమ్మో, సంగి కొడుకే" అని కన్నయ్య మనవడు లబ లబ లాడు తుండగనే ఛేర్మెన్‌గారు లోగిల్లోంచి హుటా హుటిన బయటకువచ్చేశారు వారివెన్నంటి వచ్చిన కన్నయ్యగారూ, తదితర పరి వారమూ, ఏ. పి. డి 1584ను కోలాహలంగా చుట్టుముట్టేరు.

యెవరో టార్చిలైటు వేసేరు. యింకోరు పెట్రోమాక్స్ లైటు తెచ్చేరు.

"చూడండి" అన్నారు ఛేర్మెన్‌గారు గంభీరంగా.

టార్చి లైటు వాడూ, పెట్రోమాక్సు లైటువాడూ బండి ముందు చక్రం కిందికి వొంగి చూసేరు. "సరిగ్గా చక్రం క్రింద పడిందండీ తల" అన్నారు.

"ప్రాణం వుందా?"

"తల చితికి మెదడు యెళ్ళుకొచ్చింది. బాబూ, యింకెక్కడి పేనం?"

"సరే, యిహ వక్కకు వొచ్చేయండి. యిన్వెస్టిగేషన్ అయ్యేదాకా మీ రే మీ వేళ్ళు పెట్టి కెలక్కండి" అన్నారు ఛేర్మెన్‌గారు గంభీరంగానే. అంతట్లోనే అప్పుడే గుర్తుకు వచ్చినట్టు "అన్నట్టూ యెవరి పిల్లాడన్నారూ?" అన్నారు. కన్నయ్యగారు మనవడి మాట ఆయన స్పష్టంగానే విన్నారు. అయినా అడగడం ఆయన విధి కనుక అడిగారు. టార్చిలైటు వాడూ, పెట్రోమాక్సు లైటువాడూ ముఖ ముఖాలు చూసుకున్నారు.

కన్నయ్యగారు స్వచ్ఛందంగా ఆ అవకాశాన్ని వినియోగించు కొంటూ

"మన సంగి కొడుకండీ" అని చెప్పేరు ఉత్సాహంగా.

"సంగంటే?"- సంగి అంటే యెవరో తెలీక కాదు—మన పైక్కిమ్మినిష్టేరు కొడు కండీ అన్నంత కలివిడిగా చెబుతోంటే, చిర్రెత్తి, అడ్డుపుల్ల వెయ్యాలని వేశారు ఛేర్మెన్‌గారు.

"అదే-మన ప్యూను శీనుగాడు లేడూ, వాడి కొడుకు." కన్నయ్యగారు 'మన'ను వొదిలేరు కారు.

"అరెరె!" అన్నారు ఛేర్మెన్ గారు కాతర స్వరంతో, "అదా? యెంత పని జరిగిందే? పిలవండి. పిలవండి, అది యింట్లోనో దోడ్లోనో వుండాలి. పిలవండి."

సమయానికి యిట్లా ప్రజల్ని కొట్టీ, పట్టీ, తట్టీ, కర్తవ్యాన్ని బోధించే నాయకులుండబట్టి యీ మొద్దు దేశం యీమాత్రమైనా బతికి బట్ట గడుతోంది. అందాకా మొద్దు రాచ్చిప్పల్లా మొహాలు దించుకొని వున్న జనం వొక్క మారుగా కర్తవ్యాన్ని గుర్తించిన వారై దఫాకు పదేసి ముంది చొప్పున యింట్లోకి దూరేరు.

యెక్కడో వంటింట్లో వున్న సంగి కబురు అందుకోకుండానే యేదో కీడు శంకించింది. యెట్లా వొచ్చి పడిందో సుడి గాలిలా లారీని చుట్టుకుంది. "అయ్యో! నా కొడుకా!? అని గుండెలు బాదుకుంది తల పట్టుకుంది. జుట్టు పీక్కుంది. లారీని కావిలించుకొని జారి మట్టిలో ముద్ద కడుతోన్న నెత్తురులో గిల గిలా కొట్టు కొంది. పది మందీ పట్టుకున్నారు. మరో వంద మంది పట్టు దొరక్క చుట్టు కొన్నారు. అయినా సంగి ఆగలేదు. పది మందినీ తనతోపాటు లారీ క్రిందకు లాక్కుపోవాలని గుంజుకుంది.

దాని వొంటి నిండా చెమట నెత్తుకు పీల్చిన, మట్టిపూత కళ్ళనిండా నీళ్ళు, చేతుల నిండా పేరిన నెత్తురు, మొహం నిండా అట్టలు గట్టిన వెంట్రుకలు, గుండెల నిండా వెంకట్రావుడు—దాని వొళ్ళు గుడు సుళ్ళు పోతోంది.

దానినోరు తడారి పోయింది. గొంతు రాపిడి వారి పోయింది. గుండె బీటలు వారి పోయింది. ప్రాణం చివికి పోయింది.

చుట్టుకున్న జనం దాన్ని వొదల్లేదు. అదీ లారీక్రిందకు దూరి తన కొడుకును చూసుకోవాలన్న పట్టు వొగ్గలేదు. ఛేర్మెన్‌గారి గుండెలు బదా బదలైనాయి:

గౌతమీ ప్రజా వైద్యశాల ఫోన్ : 53737

డాక్టర్ సుంకు బలరామ్

L A M.& S. (మదనపల్లి డాక్టర్)

డాక్టర్ జయసూర్యమార్గ్, రామకోటి,

హైదరాబాద్-500 001

మా క్యాంపుల వివరములు

1, 16వ తేదీ ఒంగోలు	: గౌతమీ నర్సింగ్ హోమ్, తాతా బిల్డింగ్స్, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద	ఉ॥7 30నుండి ఉ॥ 9 30	
1వ తేదీ గుంటూరు	: కన్యకాపరమేశ్వరి ఆలయములో	ఉ॥8గం॥ నుండిమ॥ 2 గం	
1వ తేదీ విజయవాడ	: శ్రీ బృందావన్ లాడ్జిలో	సా॥ 5 గం నుండి రా॥ 8 గం	
2వ తేదీ గుడివాడ	: జిల్లా పరిషత్ బంగళాలో	ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం	
2వ తేదీ ఏలూరు	: శ్రీ ఆంజనేయస్వామి ధర్మశాల	మ॥ 1 గం నుండి 2-30 గం	
2వ తేదీ రాజమండ్రి	: హోటల్ అప్సర	సా॥ 6 గం నుండి రా॥ 9 గం	
3వ తేదీ విశాఖపట్నం	: హోటల్ మనోరమ	ఉ॥ 10 గం నుండి మ॥ 2 గం	
4వ తేదీ ఖమ్మం	: మయూరా లాడ్జి	ఉ॥ 8 గం నుండి మ॥ 12 గ	
10వ తేదీ చిలకలూరిపేట	: గంగాభవన్ లాడ్జి	మ॥ 1 గం నుండి మ॥ 3 గం	
25వ తేదీ నర్సరావుపేట	: శ్రీనివాసా లాడ్జి	సా॥ 3 గం నుండి రా॥ 6 గం	
14వ తేదీ అనంతపురం	: బృందావన్ లాడ్జి	ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం	
15వ తేదీ తిరుపతి	: హోటల్ విక్రం	ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం	
15వ తేదీ పలమనేరు	: ఆర్. అండ్ బి ట్రావెలర్సు బంగళా	సా॥4గం నుండి 6 గం	

N,B, :- ప్రతి నెల తేది 1 2,3,4,10,14 15 25,
మినహా మిగతా తేదిలలో డాక్టర్ గారు
హైదరాబాదులో వుంటారు.

"యిదుగో సంగీ! జరిగిందేదో, జరిగి పోయింది. చచ్చిన వాడు యేడిస్తే వొస్తాడా? మనకింతే ప్రాప్తమని సముదాయించుకోవాలి. దేవుడు మనకింతే రాసి పెట్టేడు ముందు జాగర్త లేకుండా యిప్పుడు లబ లబ లాడితే యేం లాభం? వాడిని రోడ్లంబడి వొదిలేసి యిప్పుడిట్లా అయిందను కుంటే యెట్లా?"

అందాకా యీచావులో తన పాత్ర యేమిటో గుర్తించ లేని సంగి శోకాలు తారస్థాయికి చేరేయి. "నిజమే బాబయ్యా! నేనే వాడిని సంపేసుకున్నాను బాబయా! ముదనష్టపుదాన్ని బాబయా! నేనూ దాని కిందే నస్తాను వొదలండి బాబయా! మీకు పుణ్యం వుంటుంది నన్నొదలండి బాబయా!" అంటూ యీడిగిల పడింది. అందిన ప్రతి కాలుకూ చుట్టుకొనిపోయి వెంకట్రావున్ని చంపి నందుకు క్షమాభిక్ష వేడుకొంది.

"నాకొడుకును నన్ను ఒక్కసారి చూసుకోనీండి బాబయ్యా!" అని దణ్ణాలు పెట్టింది.

"వూరుకో, వూరుకో! చూద్దువుగానీలే. పోలీసులూ, బ్రేకినస్పెక్టరూ రిపోర్టు రాసుకుపోనీ. అందాకా బండిని కానీ, వాణ్ణి కానీ తగల గూడదు." అన్నారు వొదార్పుగా ఛేర్మేన్ గారు.

అంతట్లోనే తన భుజస్కందాల మీద వున్న కార్య భారం గుర్తుకు వచ్చింది గావును, "అవునూ. ఆ డ్రయివరుగాడెక్కడ?" అనడిగేరు.

బండి వెనకాల్నుండి కాకీ యూనిఫాంలో కొంతా, వొళ్ళంతా పట్టిన చెమటల్లో మిగతా కూరుకుపోయిన తలవొకటి ఛేర్మేన్ గారికి కాస్తంత యెడంగా నిలిచి వారి కాళ్ళ కడ్డంగా దభీమని పడిపోయింది.

"ఛీ, ఛీ!" అన్నారు ఛేర్మేన్ గారు కాళ్ళను జాగ్రత్తగా వెనక్కు లాక్కుని: "చూశావురా దాని యేడుపు! మీదేం పోయింది? కళ్ళు మూసుకు బళ్ళుతోల్తారు. యేమన్నా అంటే కళ్ళు మూసుకునే కాళ్ళమీద పడతారు."

"లేదు బాబయ్యా!" అంది యూనిఫాం యింకా నేలమీది నీడల్లో ఛేర్మేన్ గారి కాళ్ళకోసం దేవుళ్లాడుతూ: "బండిటర్నింగ్ తిరుగుతూండంగా యెవరో తోసినట్లు బండి కిందకు వొచ్చి పడినారండీ. బ్రేకు కొట్టినా లాభం లేక పోయింది బాబయ్యా!"

"అవున్రా, వాడు నీ బండికిందే పడి చావాలని యిక్కడే కాచుక్కూచోని దూకి చచ్చేడు. అయినా నాకు తెలుసులే. మీరు యాక్సిడెంట్లు యిక్కడే యెందుకు చేస్తున్నారో! సత్తావుంటే నాతో ముఖాముఖి తేల్చుకోవాలి గానీ, ఇట్లా నోరులేని పిల్లల్ని, గొడ్లనూ, బండ్ల క్రిందకు తోసేస్తే లొంగి వస్తానను కున్నారా? వొరసని వొక్క నూరు యాక్సిడెంట్లు చేసినా నేను బతికుండగా మీ ఆటలు సాగుతాయా? అయినా యెవర్దీ బండి?"


"సాంబాబుగోరిదండి బాబయ్యా!"

"యే సాంబాబురా"

"రాజోరి పాళెం సాంబాబూగోరిదండీ"

అందాకా డ్రైవరుగాడి శరీర స్పర్శతో అపవిత్రం కాదల్చుకోని ఛేర్మేన్ గారి యెడమ పాదం డ్రైవర్ గాడి మొహాన్ని బలంగా సంభావించింది: "దొంగ ముండా కొడక! మీ లాంటి యెదవల్తో బంగారం లాంటి వొనర్లకు చెడ్డపేరూ, తిప్పలూను. బెల్లం కొట్టిన రాయల్లే వుండకపోతే యిందాకే నాతో ఆ కూత కూసి చావలేక పోయావ్. లెయ్. లెయ్ లేచి అట్లాచావు. మీ అయ్యగారి ఫోన్నెంబరెంతన్నావ్?" అంటూ హడావిడిగా డ్రైవర్ని వెంటేసుకొని యింట్లోకి వెళ్ళిపోయేరు ఛేర్మేన్ గారు

మరో పదినిముషాలకు సబినస్పెక్టరూ, బ్రేకినస్పెక్టరూ వొచ్చేరు. రాగానే ఛేర్మేన్ గారు వారిని తిన్నగా యింట్లోకి తీసు



కెళ్ళారు వొక్క అయిదు నిముషాల జనాంతిక సంభాషణలో విషయాలన్నీ వాటికి యెనుక పరిచి బయటికి తీసుకొచ్చేసేరు.

దరిమిలా ఛేర్మెన్‌గారు సంగిని కేకేసి చెప్పేరు. "యిదగో సంగీ! నేను యిన స్పెక్టరు బాబుతో అన్నీ మాట్లాడేను. వో అయిదు నిముషాల్లో వాళ్ళు రిపోర్టు రాసుకుంటారు. తర్వాత నీవు శవాన్ని యింటికి తీసుకుపోవచ్చు. కారు సిద్ధం చెయ్యమని డ్రైవరుతో చెప్పేను. వాడిని కార్లో తిన్నగా యింటికి తీసుకుపో. నీ మొగుడికి గూడా చెప్పిపంపేను యిక్కడికే వస్తాడు. అదట్లా వుంచు. ముందు నీతో వొక సంగతి చెప్పాలి యిట్లారా."

"నా కొడుకు బతికుండగా రిక్షా అయినా యెక్కి యెరగడు. చచ్చాకా కార్లెందుకులే బాబయ్యా. యీ చేతుల మీదనే మోసినాను. బతికుండగా లేనిది చచ్చినాక వాడు నాకు బరువౌతాడా? నాచేతల మీదనే తీసుకొని పోతాలే బాబయ్యా." వెక్కిళ్లు ఆపుకొంటూ అంది సంగి.

"అది నాకు తెలీదా యేం? యేదో పెద్దవాడిని. చెబుతున్నాను. వినాలి మరి. పోలీసులూ, గొడవలూ లేకుండా నేను చూస్తాగా."

"వొరే రాముడూ!" అంటూ సంగి రొమ్ములు బాదుకుందే తప్ప అక్కడి నుండి కదల్లేదు

ఛేర్మెన్‌గారు కార్యసాధకులు, యేశపులూ, పెడబొబ్బలూ వారిని కదిలించలేవు.

అటూ ఇటూ చూసేరు. పందిరి చివర్న నుంచోని శుభమా అని పెళ్ళి పెట్టుకుంటే- యిదేం పాడు శకునంరా బాబూ అని విసుక్కుంటోన్న భార్య కనిపించింది. వెంటనే ఆవిడ దగ్గరకు వెళ్ళి గుసగుసగా యేదో చెప్పేరు. ఆవిడ మెల్లగా సంగి దగ్గరకు వొచ్చి వీపున చెయ్యేసింది అనునయంగా. యెక్కడి నుండి వొచ్చిందో ఆమె ముహంలోకి వొప్పుదైకు దయవొచ్చి పడింది. "యిదుగో, సంగీ, నిన్ను చూస్తోంటే నా గుండె తరుక్కు పోతోందే. నాకూ తెలుసు కడుపుకోత. అయితే యేం చేసు

కోవాలట. నువ్విట్లా కాస్తా పక్కకురా."

"అమ్మగారూ" సంగి అవిడ కాళ్ళమీద పడి బలబల ఏడ్చింది.

ఆవిడ గోవర్ధన గిరి లాంటి తన శరీరాన్ని చివ్వున వంచి, సంగి చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొంది. దయనూ, అనుకంపనం మొహం మీదినుండి చెదరిన్నియకుండా కన్నీళ్ళలో, మట్టిలో, నెత్తురులో అట్టలు కట్టిన సంగిని లేవనెత్తి చుట్టూ చేతులు వేసి పొదువు కొంది. ఆక్షణంలో వాళ్ళను చూచిన వాళ్ళెనా వాళ్ళను అక్క చెల్లెళ్లో, తోడి కోడళ్ళో అనుకోక తప్పదు. నెమ్మదిగా ఛేర్మెన్‌గారి భార్య అంగలో అడుగు వేసుకుంటూ, తన అడుగులో యీడిగిల బడుతోన్న సంగి అడుగు విధిగా పడేటట్లు సర్దుకుంటూ, వున్న శరీర భారానికి తోడూ, సంగి బరువునూ, అనంతమైన దుఃఖ భారాన్నీ మోసుకుంటూ, సంగిని తిన్నగా వసారాలోకి చేర్చింది.

కాచుకునివున్న ఛేర్మెన్‌గారు చేయాల్సిన హితబోధ చేసేరు. "నేను బండి వోనరుతో మాట్లాడేను. వాడు వెయ్యి రూపాయలు వెంటనే యివ్వడానికి వొప్పు కున్నాడు. యిప్పటి ఖర్చులకు నేనే వో వంద యిస్తాను. తీసుకో మిగతా విషయాలన్నీ నాకొదిలెయ్."

సంగి వోట్లో కొంగు దోపుకొని ఏక్కింది తప్ప యేమీ మాటాడలేదు. సందేహంగా ఛేర్మెన్‌గారు వొక్క క్షణం దాని మొహంలోకి పరిశీలనగా చూసేరు. అందులో యేం పసి కట్టేరో కానీ గుండెల మీది బరువు దిగిపోయి నట్లుగా తృప్తిగా నిట్టూర్చేరు.

యింతట్లో ఛేర్మెన్‌గారి పెద్ద కూతురు గాభరాగా యింట్లోంచి వసారాలోకి వచ్చింది. "నాన్నా, సుధీర్ యింట్లో కనిపించడంలేదు నాన్నా!" అంది ఆందోళనగా.

"వాడు యిప్పుడు యింటో వుంటాడు టమ్మా సినిమాకి గానీ, ఆ గుంపులో యెక్కడో రాచకార్యాలు చక్కబెడుతూ వుంటాడు. ఆ సుబ్రాణ్ణి వెదకమను." అన్నారు ఛేర్మెన్‌గారు మురిపెంగా.

యింతలో పోలీసు కానిస్టేబుల్ వొచ్చేడు "సార్ శవాన్ని గుర్తించారట మీరు వొక్కమారు రావాలి."

"నేనెందుకయ్యా. నేను చూసి భరించ లేను. తల్లి గుర్తిస్తే చాలదా?" అని ఛేర్మెన్‌గారు అనేలోగానే సంగి రయ్యిన పరుగెత్తింది. "వోరె రాముడూ! నీకు భూమ్మీద అప్పుడే నూకలు చెల్లి నయ్యిరా నాయినా!" అంటూ.

పెట్రోమాక్సు లైట్ల వెలుతురులో యెర్రటి మాంసం ముద్దగా, వికృతంగా మెరుస్తోన్న శవాన్ని చూడగానే సంగి టక్కున ఆగిపోయింది. కళ్ళు బేలగా భయం భయంగా లాగినీ, శవాన్ని మార్చి మార్చి చూసేయి.


శవం పక్కనే మోకాళ్ళ మీద కూచుని శవంకేసి దిగులుగా, గుబులుగా చూసింది. వెనకాలే అభయం యిస్తోన్నట్లుగా ఛేర్మెన్‌గారికేసి చూసింది. మళ్ళీ యెందుకో శవంకేసి చూసింది.

విసుగ్గా చుట్టకోసం జేబులు తడుము కొంటున్న ఛేర్మెన్ "యేమిటే, వెర్రి చూపులు చూస్తున్నావ్?" అన్నాడు.

సంగి ముద్ద ముద్దగా రాలిపోతున్న శవాన్ని కదురుగా చేతుల్లోకి తీసుకుంటూ గొల్లుమంది. "యింత చిన్న వయసులో నీకు కడుపు కోత వచ్చింది గదే నాతల్లీ! సుజాతమ్మ తల్లీ!"

ఛేర్మెన్ చేతిలోని చుట్ట జారిపోయింది.

"నాన్నా, సుధీర్......." అంటోన్న ఛేర్మెన్ గారి కూతురు, సంగి తన పేరు పెట్టి దీర్ఘాలు తీయడం విని, యథాలాపంగా ఆ మాంసపు ముద్దకేసి చూసి తుపాకి గుండు తిన్నగా గుండెల్లో దిగిన గువ్వలా సొమ్మ పోడిగా రాలిపోయింది. ✦


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యం చిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎవ్వరూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన శుభ్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని శక్తిగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా మింటు రుచివలన బ్రష్ చేసుకుంటున్నప్పుడు ఎంతో హాయి.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
STOPS BAD BRE
సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ట్రైగార్డ్ టూత్‌బ్రష్‌నే వాడండి.
మూడింతలు మేలైనది
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పొరవారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL



కాన్సర్ వార్డ్

శకుంతల

జార్ నియంతృత్వాన్ని అంతం చేసి సమ సమాజ స్థాపన ఆశయంగా నిర్మించిన సోవియట్ రష్యాలో కమ్యూనిజం పేరిట వ్యక్తి స్వాతంత్ర్యం అణగదొక్కబడింది. 'సౌభ్రాతృత్వాన్ని' చాటి చెప్పిన దేశంలోనే 'వ్యక్తిపూజ' ఆరంభం అవటంతో అన్ని రంగాలలో అసంతృప్తి బయలుదేరింది. సమకాలీన రష్యన్ జీవితాన్ని బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా 'సెన్సార్‌షిప్' అమలులో పెట్టబడింది.

సాహిత్యానికి కూడా నిబంధనలు ఏర్పరచడంతో రష్యన్ సాహిత్య వికాసానికి అవరోధం ఏర్పడింది. అటువంటి సమయంలో "సమకాలీన సమాజాన్ని అలంబనం చేసుకొని, ఆ సమాజ సమస్యలను ప్రతిబింబించని, నైతిక సామాజిక ప్రమాదాలను ముందుగా గుర్తించి హెచ్చరించని సాహిత్యం సాహిత్యం అనిపించుకోదు" అంటూ స్టాలిన్ నియంతృత్వ ధోరణులను ఎదిరించి సాహిత్యంకోసం పోరాడిన రష్యన్ రచయిత 'అలెగ్జాండర్ సోల్జినిట్సిన్'.

సోల్జినిట్సిన్ మానవతావాదం, స్వేచ్ఛా పోరాటం అతనిని డాస్టోవ్‌స్కీ, టాల్‌స్టాయ్ వంటి ఉత్తమ రచయితల కోవలో చేర్చింది.

అలెగ్జాండర్ సోల్జినిట్సిన్ 1915 లో పుట్టాడు. రష్యన్ సైన్యంలో ఉన్న అతనిని స్నేహితునికి రాసిన ఉత్తరంలో స్టాలిన్ గురించి వ్యంగ్యమైన వ్యాఖ్య

లున్నాయన్న కారణంగా అరెస్టు చేసారు. చేసిన నేరానికి శిక్షగా ఎనిమిది సంవత్సరాలు లేబరు క్యాంపులు, మూడేళ్ళు రష్యా నుంచి బహిష్కరణ ...ఆ సమయంలో కాన్సరు వ్యాధి చికిత్సకై హాస్పటల్లో చేరి కొంత కాలానికి కోలుకున్నాడు 1967 లో సెన్సారుషిప్ ని బహిరంగంగా వ్యతిరేకిస్తూ లేఖలు వ్రాసాడు. కాంపులోని తన అనుభవాలని వాడించి "One day in the life of van Denisovich", "The First Circle" నవలలు రాసాడు. వీటిలో మొదటిది మాత్రమే రష్యాలో ప్రచురితమైంది. 1967 లో "కాన్సరు వార్డ్" మొదటిభాగం పూర్తి అయింది. ప్రచురణ కర్తలు నిరాకరించినప్పటికీ వ్రాతప్రతులు రష్యా దాటి పశ్చిమ దేశాలు చేరాయి. సోల్జెనిట్సిన్ రష్యా వ్యతిరేకి కాడు. అతని లక్ష్యం రాజకీయ అవరోధాలని అధిగమించి సోవియట్ వ్యవస్థను బలపర్చటం అతని ఆశయం సమకాలీన రష్యన్ సమాజానికి దర్పణం పట్టి ప్రజలలో మానవత్వం, సౌభ్రాతృత్వం రేకెత్తించి, నియంతృత్వ ధోరణులను అణగదొక్కడం ఈ ఆశయాల రూపకల్పనే నోబెల్ బహుమతి పొందిన అతని నవల "కాన్సరు వార్డు".


భయంకరమైన కాన్సరు వ్యాధితో బాధపడే వ్యక్తులు, వారి జీవితాలలోని



—నిరాశల మధ్య సాగిపోతుంది. "కాన్సరు వార్డ్". ఆ వ్యాధి సోకిన వ్యక్తికి భవిష్యత్తనేది శూన్యం-తగ్గినట్లే కనబడి మళ్ళీ ఉధృతంగా మీదపడి కబళించే వ్యాధి అని తెలిసినాగాని బ్రతుకుమీద తీపితో కలలు కనే ఆశావాదులు, ఏది జరిగినా ఒకటే అనుకునే వేదాంతులు, ఉన్నన్నాళ్ళూ హాయిగా బతుకుదామనుకునే విలాస జీవులు, ఇలా అనేక రకాల వ్యక్తులా వార్డులో ఉన్నారు. అన్ని రకాల వ్యక్తులనీ కలిపిఉంచే ఒకటే-చావు గురించిన భయం, ఏ మందూ తగ్గించని వ్యాధి ఏ మాయో, మంత్రమో తగ్గిస్తుందనే ఆశ. అందరికీ ఒకటే కోరిక-వ్యాధితో సంబంధం లేకుండా తమదంటూ ఒక జీవితం గడపాలని.

అందరిలోనూ ప్రత్యేకత కలిగిన వ్యక్తి ఒలెగ్ కోస్టొగ్లొటోవ్. ఒలెగ్ పాత్ర చిత్రణలో అడుగడుగునా సోల్జినిట్సిన్ గోచరిస్తాడు. స్టాలిన్ గురించి చేసిన వ్యాఖ్యలకు సంఘ బహిష్కారం పొందిన ఒలెగ్ కాన్సరు వ్యాధి ముదిరి వార్డులో చేరతాడు. నిరాశకు లోనయ్యే పరిస్థితిలో కూడా తన వ్యక్తిత్వాన్ని వదులుకోకుండా ప్రశ్నలతో కలవర పెడతాడు. సంఘంలో స్థానం లేని తను ఏదో ఒక విధంగా వార్డులోకి ఇతరుల మీద ఆధిక్యాన్ని చూపాలని తాపత్రయ పడతాడు. చదువుకున్న వాళ్ళని హేళన చేసే అవకాశం పోగొట్టుకొని ఒలెగ్ ప్రతి క్షణం తన చుట్టూ జరిగే సంఘటనలని ప్రశ్నించి, పరిశీలించి కొత్త విషయాలని నేర్చుకునే మనస్తత్వం కలవాడు. ఆ కుతూహలం తన జబ్బు విషయంలో కూడా ఉండటంతో వైద్య గ్రంథాల్ని చదివి అర్థం చేసుకున్నాడు. కాన్సరువలన తన జీవిత మెలా పరిణమిస్తుందో తెలుసుకున్న ఒలెగ్ హాస్పటల్ నిబంధనలకి కట్టుబడి ఉండలేక పోయాడు. ఒక వ్యక్తికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే హక్కు డాక్టర్లకు కూడా లేదని అతని వాదన. అతని ప్రశ్నలు సూటిగా వైద్య శాస్త్ర పద్ధతుల లోపాలను ఎత్తి చూపడంతో డొన్ట్సోవా సమాధానం చెప్పలేక పోతుంది. సోల్జినిట్సిన్ రష్యన్ పాలకులకు సమస్య అయినట్లే ఒలెగ్, డా. డాన్ట్సోవా, డా. వీరా గాంగర్ట్ లకు సమస్య అయ్యాడు. జీవితంలోని అనుభవాలతో మొరటుబారిన ఒలెగ్ లో ఆర్ద్ర భావాలు అతన్ని లొంగ దీస్తాయి. డాన్ట్సోవా వాదనలకీ, వీరా మీన పెరిగిన అనురాగానికి ప్రతిసారీ లొంగి పోతాడు. వీరా ఎదుట వ్యక్త పరచలేని భావాలను డిశ్చార్జయి వెళుతూ స్టేషను నుంచి రాసిన ఉత్తరంలో వ్యక్తం చేస్తాడు. కొద్ది కాలంలోనే బహిష్కరింప బడిన వారందరూ సమాజంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశం వస్తోందనే వార్త అతనికి ఉత్సాహాన్ని కలగ చేసింది. భవిష్యత్తు గురించి కోరికలు లేక పోయినా అప్పటి వరకూ తనకు దొరకని ప్రశాంతత చివరి రోజులలోనైనా లభించాలని కోరుకుంటాడు. విధికి, నియంతృత్వానికి ఎదురు నిలవగలిగాననే తృప్తితో రైలెక్కిన ఒలెగ్ ఆనందాతిరేకానికి తట్టుకోలేక కన్ను మూస్తాడు.

ప్రతి క్షణం తన అంతస్థును, ఆధిక్యాన్ని గుర్తుచేసుకునే పవెల్ నికోలయెవిచ్ మరో ముఖ్యమైన వ్యక్తి ఆ వార్డ్ లో. అన్ని రకాల మనుషులతో కలిసి ఉండటం అతనికి దుర్భరంగా ఉంటుంది. తనని ఒక ప్రభుత్వాధికారిగానే చూడాలని అతని వాదన. బెట్టుగా ఉంటూ వార్డులోకి ఇతరులను తక్కువగా చూస్తున్న పవెల్ కి గొడ్డలి పెట్టులాగా ప్రభుత్వంలో ఊహించని మార్పులొచ్చాయి. అదే సమయంలో తను అన్యాయం చేసిన వ్యక్తులు ఎన్నో ఏళ్ళ తర్వాత జైలు నుంచి విడుదలై వస్తున్నారన్న వార్త. తనకేవిధమైన రక్షణ ఉండదేమోనన్న భయం అతనిలో చోటు చేసుకుంది. విధి నిర్వహం పేరుతో అన్యాయం చేసిన వ్యక్తులందరూ గుర్తు కొచ్చారత



నికి. తనకున్న పలుకు బడితో ఏ రకంగా రక్షణ పొందగలనో అని ఆలోచిస్తున్న పవెల్‌కు తన సమస్య కాన్సర్ కాని ఇవన్నీ కావని స్ఫురిస్తుంది. ఈ శత్రువు ముందు తనను ఏ పలుకుబడి, విధి నిర్వహణా సామర్థ్యం రక్షించలేవనే నిజానికి పవెల్, అది విధి తన జీవితానికి నిర్ణయించిన శిక్ష అని రాజీ పడతాడు. తన కుటుంబాన్ని చూసి గర్వపడే పవెల్‌కు కొడుకు ప్రవర్తన చాలా నిరాశ కలిగించింది. అయినా అతని దృష్టి ఒక ప్రభుత్వాధికారి దృష్టే. వార్డులో ఏ సంభాషణ జరిగినా దాన్ని అధికార దృష్టితో విమర్శిస్తాడు.

ప్రతి వ్యక్తినీ వ్యంగ్య సంభాషణతో నొప్పించే అసంతృప్త జీవి యెఫ్రెమ్. డిశ్చార్జ్ అవగానే 'జూ' చూడాలని కోరుకునే పదహారేళ్ళ డ్యామ్కో, ఉన్న కాస్త కాలంలోనే ఏదో ఒకటి సాధించాలని తాపత్రయ పడే వడిమ్, నిరంకుశత్వానికి లొంగిపోయి జీవితాన్ని వ్యర్థం చేసుకున్నానని పశ్చాత్తాప పడే షులుబిన్ ఆ వార్డులోని మరి కొందరు.

తన వైద్య పరిజ్ఞానం తనకీ విధంగా ఉపయోగ పడదన్న నిజానికీ, ఒక్కరోజులో అన్నీ వదులుకుని ఒక కాన్సరు పేషంటుగా గడప వలసిన పరిస్థితికి తట్టుకోలేని డా. డాన్ట్సోవా, తను ప్రేమించిన వ్యక్తికిచ్చిన మాటకి, ఒలెగ్ పట్ల తనలో ఏర్పడిన భావాలకి మధ్య నలిగిపోయే వీరా గాంగర్ట్. జీవితాన్ని తేలిగ్గా తీసుకుని అనుభవించగల జియో మరికొన్ని ముఖ్య పాత్రలీ నవలలో.

ఒలెగ్, షులుబిన్ జీవిత దృక్పథాలలో, వాదనలతో సోల్జెనిట్సిన్ తను నమ్మిన

సిద్ధాంతాలను వ్యక్తం చేస్తాడు. ఒలెగ్, సోల్జ్‌నిట్సిన్ లాగా స్వేచ్ఛావాది. ప్రతి వ్యక్తికీ తన జీవితాన్ని తనకు నచ్చిన విధంగా నడిపే స్వేచ్ఛ ఉందనీ, డాక్టర్లు కూడా అతని అనుమతి లేకుండా ఏరకమైన ట్రీట్‌మెంట్ నివ్వకూడదని డాన్‌ట్సోవాతో పదే పదే వాదిస్తాడు. మరణం తథ్యమైనప్పుడు ఆ వ్యక్తి జీవితం కొద్దికాలం పొడిగించడానికి అతన్ని బాధించడం అనవసరం. అతనికి లేని ఆశలు కల్పించే కన్న ఉన్నది ఉన్నట్లు చెప్పి నిర్ణయం అతనికే వదిలి వేయడం మంచిదని ఒలెగ్ వాదన ఒలెగ్ రెండో సిద్ధాంతం నైతిక వాదం మనిషి మనస్సు నిర్మలంగా ఉన్నప్పుడు జీవితం పట్ల అతని దృక్పథం కూడా అదే విధంగా ఉంటుందని ఒలెగ్ నమ్మకం జీవించడం, మరణించడం అనేవి వ్యక్తికి జీవితం పట్ల ఉన్న అభిప్రాయాల మీద ఆధారపడి ఉంటుందతని దృష్టిలో.


ఒలెగ్‌కన్నా ఎక్కువగా షులుబిన్ నైతిక వాదాన్ని బలపరుస్తాడు. అతని దృష్టిలో నైతిక సామ్యవాదం అన్నిటిలో ఉత్తమమైనది సమాజం దృక్పథం, నడవడి, విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాలు, ప్రయోగాలు అన్నీ నీతిసూత్రాలమీద ఆధారపడి ఉండాలి. దేశ గౌరవ ప్రతిష్ఠల గురించి ఆలోచించి చేసిన నిర్ణయాలే సరి అయినవని అతని విశ్వాసం. సోల్జ్‌నిట్సిన్ లాగానే షులుబిన్ దృష్టిలో కూడా రష్యాకు సామ్యవాదం తప్ప మరే వాదమూ సరిపోదు. పెట్టుబడిదారి వ్యవస్థకు నైతిక బలం లేదు కాబట్టి అది అంతరించి పోతుందని షులుబిన్ నమ్మకం ఒలెగ్‌కాని, తనుకాని-అనుభవించిన కష్టాలకు అతని దృష్టిలో సామ్యవాద సిద్ధాంతాలు కారణం కావు రష్యన్ పాలకులు వాటిని అమలు చెయ్యడంలో పడిన తొందరే రష్యన్ సమాజంలో లోపాలకి మూల కారణం. మనిషి ప్రకృతి మారడానికి వందల సంవత్సరాలు పడుతుంది. అందులో ద్వేషమనే పునాది మీద బలపడే సమాజంలో మార్పు అసంభవం. వ్యక్తిగత ఆనందం ఎండమావి వంటిది. పరస్పర అవగాహన, ప్రేమ సిద్ధాంతాల మార్గంలో ప్రజలను తిప్పగలిగితే ఆసమాజంలో సామ్యవాదం నిలదొక్కుకుని మంచి ఫలితాల నిస్తుందని అతను విశ్వసిస్తాడు.

రష్యన్ జీవితానికి అద్దం పట్టిన ఈ నవలలో స్టాలిన్ నిరంకుశ పాలనను సోల్జ్‌నిట్సిన్ కళ్ళకు కట్టినట్లు చిత్రించాడు. రష్యా విప్లవంలో జార్ చక్రవర్తికి ఎదురు తిరిగి ధైర్యాన్ని కోల్పోయారు. ఆనాడు ఎంతటి క్రూరశిక్షలకూ లొంగని మేధావులు ప్రజలను నడిపించడానికి బదులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేయని నేరాలకు కాన్సన్‌ట్రేషన్ క్యాంపులలో, అయినవాళ్ళతో సంబంధాలు లేకుండా రష్యన్లు గడిపిన జీవితాలు మానవుని అనాగరిక దశను గుర్తుచేస్తాయి. పుష్కిన్ ఈ దశను గూర్చి వ్రాస్తూ

"In our vile times
...Man was, what ever
his element
Either tyrant or traitor
or prisoner"

అన్నాడు.

అటువంటి దశలో నియంతృత్వానికి తల ఒగ్గక మానవతా వాదాన్ని తన రచనలలో చాటిన సోల్జ్‌నిట్సిన్ యువకవి ఎవ్‌టుషెంకో అన్నట్లు "The only Living Russian Classic". ■



హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...
అమిత తెల్లగా కనువిందుగా.
హై పవర్ సర్ఫ్‌లోని హెచ్చు డిటర్జంట్ శక్తి,
మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం
చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని
కూడా, తెల్లగా మిలమిల మెరిసేలా
చేస్తుంది సర్ఫ్. ఎక్కువ మంది
తల్లులు మరే ఇతర వాషింగ్
పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే
వాడటంలో ఆశ్చర్యం
ఏముంది గనక !
High Power
Surf
washes whitest
...and it shows!
ఎక్కువ మంది తల్లులు మరే
ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

ఖానుమూర్తి నవ్వాడు!

గంగుల నరసింహారెడ్డి

ఖానుమూర్తి గురించి తెలిసిన వాళ్ళందరికీ అతనో చిత్రం మనిషి. మీకు తెలిస్తే మీరూ ఒప్పుకుంటారు ఇది నిజమేనని, పైగా ఎంతో ఆశ్చర్యపడిపోతారు కూడా.

ఖానుమూర్తి పుట్టినప్పుడు అందరి పిల్లల్లా కెరుకేరుమంటూ ఏడవలేదు. కిలకిలా నవ్వాడనుకున్నారా. ఉహూ, కానే కాదు, మౌనంగా, స్తబ్దంగా ఉండిపోయేడు.

మంత్రసానికి పిల్లాడు 'స్టిల్ బర్త్' ఏమోననే అనుమానం వచ్చింది. ఎగదీసుకుంటున్న శ్వాసను పట్టి బ్రతికి ఉన్నవాడేనని నిర్ధారించుకుంది.

వాడు ఎంతసేపటికి ఏడవకపోయేసరికి గట్టిగా గిల్లింది ఆవిడ. అప్పటికీగాని నోరు విప్పలేదు మనవాడు.

అడపా దడపా ఎప్పుడయినా ఏడ్చేవాడేమోకాని వాడు ఎన్నడూ నవ్విన పాపాన పోలేదు. తల్లికి వాడు నవ్వితే చూడాలని కోరిక ఎన్నడూ తీరనేలేదు.

వాడికి ఎన్నో ఆటవస్తువులు కొనుక్కొచ్చే వాడు తండ్రి. చిత్రమైన బొమ్మల్ని చూసయినా పెదాలు విప్పక పోయేవాడు.

వాడిని నవ్వించాలని తల్లి వాడి చంకల్లో చక్కిలిగింతలు పెట్టేది, అరికాలును గోటితో గీకేది. వాడి కడుపుపై నోరుంచి 'బర్ర్'మనే శబ్దం పుట్టించేది. తను రకరకాల కోతి చేష్టలు చేసేది, ఎన్ని విధాలా ప్రయత్నించినా ఆమెకు ఓటమే ఎదురయ్యేది.

ఊరికి వచ్చిన సర్కస్‌కు, తోలుబొమ్మలాటకు పనిగట్టుకొని తీసికెళ్ళేది. జోకర్ బొమ్మలను చూపించేది- ఉహూ--పిల్లాడు నవ్వనే నవ్వడే! ఆమె ఒకవేళ ఓ మహారాజుకు పట్టమహిషి అయుంటే తన కొడుకును నవ్వించిన వాడికి అర్ధరాజ్యం ఇస్తానని ప్రకటించి ఉండేది.


ఖానుమూర్తి పెరిగి పెద్దవుతున్నాడు. వాడిని బడిలో వేశారు. అనతికాలంలోనే ఖానుమూర్తి ప్రత్యేకత అందరికీ తెలిసిపోయింది.

బడిపిల్లలు కూడా వాడిని నవ్వించాలని విశ్వప్రయత్నం చేశారు. "ఒక్కసారి నవ్వరా. నీకు చాక్‌లెట్లు ఇస్తాంరా, అవి ఇస్తాంరా, ఇవి ఇస్తాంరా" అని ఆశలు పెట్టడమే గాకుండా దీనంగా అడుక్కునేవారు. రౌడీ పిల్లలుంటారు కదా, వాళ్ళయితే "ఒరేయ్ నవ్వరా లేకపోతే ఎముకలిరగ తంతాం" అని బెదిరించడమే గాకుండా ఒకటి రెండు దెబ్బలు కూడా వేసేవారు. కాని లాభంలేక పోయింది.

వాణ్ణి నవ్వించకపోయినా ముఖంలో సంతోషపు రేఖలయినా చూద్దామని స్కూలు టీచర్లు ఒకటి రెండుసార్లు వాడికి ఫస్టుమార్కులు కూడా వేశారు. ఉదాసీనతే కన్పించేది వాడిలో.

ఎస్సెస్సీలో ఫస్టుక్లాసులో పాసయ్యేడు.

హాస్యకథల పోటీలో



ఎన్నికయిన కథ

అప్పుడూ నవ్వనేలేదు.

కాలేజీలో చేరాడు.

అక్కడా ఓ వెలుగు వెలిగాడు.

విద్యార్థులకు, లెక్చరర్లకు అందరికీ తెలిసిపోయింది భానుమూర్తి విషయం.

"ఫిలాసఫర్" అని అందరూ అతనికి ఓ నిక్ నేమ్ తగిలించారు.

ప్రతివాడూ పోటీపడి అతన్ని నవ్వించడానికి ప్రయత్నించేవాడు.

ఎందరో పొట్టచెక్కలయ్యేట్టు నవ్వడానికి కారణమైన జోకుల్ని ప్రత్యేకంగా రాసుకొని వచ్చి భానుమూర్తికి చెప్పేవారు. ప్రసిద్ధ కార్టూనిస్టుల కార్టూనులు తీసుకొచ్చి చూపించేవాడు.

కొందరైతే అతన్ని నవ్వించాలనే పట్టుదలతో తమ సొంత ఖర్చుమీద రాజబాబు, మాడాబు నటించిన సినిమాలకు తీసికెళ్లారు. పాతవి రేలంగి సినిమాలు వచ్చాయంటే దానికీ తీసుకెళ్లారు... ప్చ్!

దేవన్‌వర్మ, మహమూద్, అస్రానీలు నటించిన హిందీ సినిమాలకు పట్టకెళ్ళారు—ప్చ్! ప్చ్!!

ఇలా అయితే లాభంలేదని లారల్ హార్డీల సినిమాలను కూడా చూపించారు. ప్చ్! ప్చ్!! ప్చ్!!!

'అయ్యో! రేలంగీ, చాప్లిన్ మీ అవార్డులన్నీ ఎందుకు కొరగాకుండా పోయాయే!' అని తీసుకెళ్ళినవారు వాపోయేవారు.

అమితాబ్ బచ్చన్ కంటె ఎక్కువ సీరియస్‌గా కనిపిస్తాడని సినిమా అభిమానులు అతనికి "సీనియర్ అమితాబ్" అని పేరు పెట్టమన్నారు.

కాలేజీలోని అందరికీ అతనో సమస్యగా తయారయ్యాడు.

ఓ విద్యార్థి అయితే తను సైకాలజీలో ఎం. ఎ చేసి—భానుమూర్తి నవ్వడెందుకు? అనే విషయంపై పి హెచ్. డి. చేసి డాక్టరేట్ పట్టా పొందుతానని ప్రకటించి భానుమూర్తి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడానికి అతని స్నేహితుడిగా కూడా మారాడు.

అటువంటి గొప్ప పరిశోధన చేసినందుకు అతనికి నోబెల్ బహుమతి కూడా రావచ్చేమోనని కొందరు అనుమానపడుతూ అసూయపడసాగారు.

ఓ విద్యార్థి తన తోటి విద్యార్థినిని మహా ఘోరంగా ప్రేమించేసి తనను పెళ్ళి చేసుకోమని అర్థించాడు. అందుకు ఆ అమ్మాయి "నీవు భానుమూర్తిని ఓమారు నవ్వించగలిగితే నీ కోరిక తప్పక తీరుస్తాను" అని షరతు పెట్టింది.


"కావాలంటే సిటీ బస్సును రన్నింగ్ క్యాచ్‌లో ఎక్కి ఫుట్‌బోర్డుపై వ్రేలాడుతూ ప్రయాణించగలను. క్యూలో గంటల తరబడి నిలబడి టికెట్టు కిరోసిన్ తెమ్మంటే తేగలను, సెకండ్‌షో సినిమా నుంచి వస్తూ పోలీసుల బారినుండి నిన్ను కాపాడుకోగలను. నీవు వంట పుస్తకాలను చూస్తూ చేసిన వంటలను తినగలను గాని భానుమూర్తిని నవ్వించడమనే విషయం మాత్రం నాకు చేతగాదు బాబోయ్" అని వేడుకున్నాడా అబ్బాయి.

"నీకు చేతకాకపోతే నీకూ నాకూ కుదరదు" నిక్కచ్చిగా చెప్పేసిందా అమ్మాయి.

తరువాత ఆ అబ్బాయి భగ్న ప్రేమికుడై, తన ప్రేమ ఫలించక పోవడానికి కారకుడైన భానుమూర్తిపై పగపట్టి ఓరోజు అతన్ని చంపాలని విఫలయత్నం చేసి జైలుకెళ్ళి ఆ తరువాత పిచ్చాసుపత్రికి వెళ్ళాడు.

ఇంకే అమ్మాయిలైన ఇలాంటి షరతే పెట్టొచ్చని అనుమానపడి భయపడిన చాలా మంది విద్యార్థులు ప్రేమించడమే మానేశారు. ప్రేమిస్తున్న వారు మధ్యలోనే విరమించుకున్నారు.

ఇదిలా వుండగా కాలేజీ బ్యూటీగా పేరొంది, చాలా మంది యువకులను రాత్రి పూట సరిగా నిద్రపోనీయకుండా చేస్తున్న శ్రీలత అనే అమ్మాయి భానుమూర్తి స్నేహాలిటీవంక ఆకర్షితురాలై, అతన్ని



అభిమానిస్తూ ఓ సుముహూర్తాన గాఢాతి గాఢంగా ప్రేమించేసింది.

ఆ విషయం అతనితో చెప్పేస్తే ఎగిరి గంతేయక 'అలాగా' అని ఊరుకున్నాడు నిర్లిప్తంగా. అందాకా శ్రీలతను ప్రేమిస్తున్న చాలామంది భానుమూర్తివంక గుర్రున చూడసాగారు.

ఈ విషయం ఆనోటా ఈనోటా శ్రీలత తల్లిదండ్రులదాకా వెళ్ళింది. ఓ రోజున ఆమెను నిలదీసి అడిగాడు ఆమె తండ్రి.

"అవును, భానుమూర్తిని నేను ఈ ప్రపంచంలో ఎవ్వరూ ప్రేమించలేనంతగా ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుంటే అతన్నే చేసుకుంటాను" అని ఖండితంగా చెప్పేసింది.

ఆ అమ్మాయి తండ్రి మహా ఉద్దండుడు. పెద్ద గడుసు పిండం కూడానూ.

"అమ్మాయ్, భానమూర్తి అంతటివాణ్ణి చేసుకుంటానంటే నేం వద్దంటామా, కాని అతనితో కాపురం చేస్తే నీవూ కొన్నాళ్ళకు నవ్వడం మరచిపోతావేమో, అందుకే భానుమూర్తిని రెండు నెలలలోగా నీవు ఓ మారు నవ్వించగలిగితే మీ ఇద్దరికి ఆకాశమంత పందిరేసి పెళ్ళి చేస్తాను" అనే షరతు పెట్టాడు.

చేసేదిలేక ఆమె ఒప్పుకొని భానుమూర్తిని కలిసి ఈ విషయమంతా చెప్పి "భానూ నేనంటే నీ కిష్టంలేదా?" అని అడిగింది జాలిగా.

"ఎందుకు లేదూ బోల్డంత ఉంది"

"మరి నా కొరకయినా ఒకే ఒక్కమారు నవ్వవూ - భానూ - ప్లీజ్" అంది దీనంగా.

"ఏం చేద్దును లతా ఎలా నవ్వాలో నాకు తెలీదే?" అంతకన్నా దీనంగా అన్నాడు.

"ఇదుగో ఇలా నవ్వాలి" అంటూ తను నవ్వింది.

అలా ఆమె బలవంతాన పగలబడి నవ్వుతుంటే అతను ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయాడు.

అతను ఎంతకూ నవ్వకపోయేసరికి, నవ్వుతూనే ఆమె అతన్ని కితకితలు పెట్టింది, ఏమో చేసింది. కాని ప్రయోజనం లేకపోయింది.

ఆమె నవ్వినవ్వి అలసి, వెంటనే కోపం తెచ్చుకుని అతన్ని గట్టిగా కొట్టి "దుర్మార్గుడా" అని నోటికొచ్చినట్లు తిట్టి బిగ్గరగా

పడవసాగింది. ఆ మె తో బాటు తనూ మౌనంగా రోదించసాగాడు భానుమూర్తి.

తరువాత ఆమె తనకు తోచిన ప్రయత్నాలన్నీ చేసింది. కాని అన్నీ విఫలమైనాయి.

తండ్రి పెట్టిన గడువు పూర్తి కావస్తోంది.

చివరి ప్రయత్నంగా అతన్ని నగరంలో పేరు మోసిన గొప్ప సైకియాట్రిస్టు దగ్గరికి తీసికెళ్ళింది.

"ఓ, ఎప్పుడూ నవ్వని గ్రేట్ భానుమూర్తి అంటే మీరేనా, మీ కేసు నాకు రావడం నిజంగా నా అదృష్టం" అని అతన్ని కౌగలించుకున్నంత పని చేశాడు. (అప్పుడు శ్రీలత కళ్ళు మూసుకుందిలెండి) మీ అంతరంగపు లోతులకు వెళ్ళి (అమ్మ బాబోయ్!) ఓ పేపరు రాసేసి త్వరలో జరుగబోయే ప్రపంచ మనస్తత్వ శాస్త్రజ్ఞుల సమావేశంలో చదువుతాను" అని అతను మహా సంబరపడి పోతుండగానే ఎక్కడనుంచి వచ్చాడో ఏమోగాని భాను మూర్తిపై థీసిస్ రాసి డాక్టరేట్ సంపాదిద్దామనుకున్న విద్యార్థి అక్కడ ప్రత్యక్షమయ్యాడు.

"భానుమూర్తి పూర్తిగా నా కేసు. మీరు టేకప్ చేయడానికి వీల్లేదు" బల్లగుద్ది అన్నాడు.

"నాదగ్గరికి వచ్చిన ఇతన్ని నేను వదిలేది లేదు" అంటూ భానుమూర్తిని చేయి పట్టుకున్నాడు.

"నా సబ్జక్టును తన్నుకుపోతానంటే నే నూరుకుంటానా" అంటూ ఆ విద్యార్థి అతని ఇంకో చేయి పట్టుకు లాగాడు.

కొంతసేపు ఇద్దరూ అతన్ని చెరోవైపుకు లాగేసరికి అతనికి ప్రాణం పోయినంత పనయింది.

"మీ రిసెర్చి పాడుగానూ, నన్ను వదిలేయండి బాబోయ్" అంటూ గింజుకున్నాడు. శ్రీలత కలగజేసుకొని వారిద్దరి బారినుంచి అతన్ని ఎలాగో విడిపించింది.

తరువాత ఆ డాక్టరూ, విద్యార్థీ చేయి చేయి కలుపుకొని ఖీకరంగా కొట్లాడుకో సాగారు. 'ఇక్కడుంటే ప్రమాదం' అనుకొని ఇద్దరూ బయటకు పరిగెత్తారు

అయిపోయింది, రెండు నెలల గడువు పూర్తయింది.

శ్రీలత చిత్తుగా ఓడిపోయింది. ఆమె తండ్రి విద్యాలాసంగా నవ్వి ఆమెకు వెంటనే ఓ సంబంధం కుదిర్చి అర్జంటుగా పెళ్ళి చేసేశాడు.

భానుమూర్తి చదువు పూర్తియింది.

తరువాత పెళ్ళయింది.

ఆ తరువాత కొన్ని రోజులకు ఉద్యోగం కూడా దొరికింది. అతని ఆఫీసులో కూడా అతని గురించి అందరికీ తెలిసి పోయింది.

మొదట్లో భానుమూర్తిని నవ్విస్తామని వాళ్ళు ఒకరి కొకరు పందాలు వేసుకొని అతన్ని చిత్రహింసల పాలు చేసేవాడు. ఒక అతను తెలివి పరుడు భానుమూర్తిని నవ్వించాలనే పట్టుదలతో 'తను చనిపోవడానికి కారణం భానుమూర్తి' అని రాసిన కాగితాన్ని చేతిలో పట్టుకొని, మూర్తిని బెదిరిస్తూ 'ఒరేయి నేను చస్తే నిన్ను ఉరికంబం ఎక్కిస్తారు,' అందు కయినా ఓ మారు నవ్వరా. నీవు నవ్వితే చావను' అని ఆఫీసులోనే ఉరి వేసుకోబోయాడు. కాని భానుమూర్తి చలించలేదు. సహ ఉద్యోగులు కలసి వాణ్ణి రక్షించారు.

తరువాత ఇంకెవరూ భానుమూర్తిపై పందాలు కాయలేదు.

భానుమూర్తి గురించి క్రమంగా ప్రపంచమంతా తెలిసిపోయింది. 'వింతలు విశేషాలు' శీర్షికలో అన్ని పత్రికల వారు అతని గురించి రాశారు.

ప్రపంచం మొత్తం మీద నవ్వంటే తెలియని ఏకైక వ్యక్తిగా భానుమూర్తి పేరును 'గన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' లో ఎక్కించాలని ప్రపంచంలోని అన్ని పత్రికలకు ఉత్తరాలు రాశారు. మన దేశానికి ఆ మాత్రమైనా 'క్రెడిట్'

రావాలని దేశా (దుర)భి మానులు అతని పేరు అందులో రాయకపోతే నిరాహార దీక్ష కూడా చేస్తామని బెదిరించారు

మరణశిక్ష విధించబడ్డ నేరస్తులు ఎవరైనా మీ ఆఖరు కోరిక ఏమిటని అడిగితే 'భానుమూర్తి నవ్వితే చూడాలి' అనే తీర్పులాని కోరిం కోరతారనే భయంకొద్దీ ఆ నేరస్తులను 'భానుమూర్తిని నవ్వితే చూడాలనే కోరిక తప్ప ఇంకేదయినా సరే మీ ఆఖరుకోరిక ఏమిటని' అడగసాగారు పోలీసులు

ఇదిలా ఉండగా ఒకనాడు భానుమూర్తిని సాయంత్రం ఒక వ్యక్తి కలిశాడు అతడు చెప్పినది విని భానుమూర్తి నివ్వెరపోయాడు

"నేను ఫలానా 'ఎక్స్' దేశానికి చెందిన ఏజంటును మీ రెందుకు నవ్వలేక పోతున్నారో తెలుసుకునేందుకు మా శాస్త్రజ్ఞులు మీపై పరిశోధని చేయాలనుకుంటున్నారు మీ భార్యా పిల్లలకు లక్షడాలర్లు ఇస్తాము మీరు మా దేశానికి రావాలి"

"నన్ను ఆలోచించుకోనివ్వండి" అంటూ ఆ క్షణానికి తప్పించుకున్నాడు

ఇదిలా ఉండగా భానుమూర్తి విషయం తెలిసి, అతన్ని పరాయి దేశాలు సంగ్రహించాలని ప్రయత్నిస్తున్నాయని గ్రహించి మన దేశ మంత్రి వర్గం అత్యవసరంగా ఆ పూట సమావేశమయింది

'భానుమూర్తి మన మాతృదేశపు ఆస్థి. అతన్ని కోల్పోవడం మన దేశానికి పెద్ద దెబ్బ, అతన్ని మన శాస్త్రజ్ఞులతే పరిశోధించాలి' అని తీర్మానించి అప్పటి కప్పుడు అందుకు కావలసిన ఏర్పాట్లు చేసింది

కోరిక

సుళ్ళు తిరుగుతున్న కాలంలో
సుదీర్ఘ రూపమైన
విశ్వంలో
బుద్ధిని బెదిరించి
సిగ్గుని కప్పెట్టిన
పాత్రలో మానాన్ని
మరిగించాను
కాలాన్ని జయించాను.

చిన్నిబదిరి కేశవరావు

భానుమూర్తి ప్రాణభయంతో పరిగెత్తుతున్నాడు. అతని వెనుక విదేశీయులే గాక మన దేశపు రక్షక దళంకూడా వెంటాడుతున్నారు.

జనం ఇదంతా సినిమా షూటింగేమోనని ఆసక్తిగా, వింతగా తొంగి చూస్తున్నారు.

భానుమూర్తి ఇక పరిగెత్త లేక పోయాడు. అతనికి ఆయాసం వచ్చేస్తుంది. ఒక చౌరస్తాలో ఆగిపోయాడు. రొప్పుకుంటూ అక్కడో విగ్రహం చాటుని నక్కాడు.

నలువైపులా నుండీ అతన్ని పట్టుకుపోవాలని వాంఛిస్తున్నవారు కమ్ముకురాసాగారు. తమకంటె భానుమూర్తికి దగ్గరగా వెళ్తున్న వారిని శత్రు దేశస్తులు కాల్చి చంపేస్తున్నారు. అందరిదృష్టీ భానుమూర్తి పై కేంద్రీకరింపబడి ఉంది.

నాలుగురోడ్లకూడలిలో సంకుల సమరం మొదలైంది. కేవలం ఒక వ్యక్తి కోసం— అదీ అతను ఓ గొప్ప శాస్త్రజ్ఞుడు కాదు, ఓ ప్రముఖ రాజకీయ వేత్తనయినా కాదు. ఓ విప్లవ వీరుడయినా కాదు. కేవలం నవ్వంటే తెలియని భానుమూర్తి కోసం అందరూ పోటీ పడుతున్నారు. తామే అతని బుర్రను ఛేదించి అతనెందుకు నవ్వడం లేదో కనుక్కోవాలని తహతహలాడుతున్నారు.

అయోమయంగా, బిత్తర పోయి, ప్రాణాలరచేత బెట్టుకొని నలువైపులా కలయచూశాడు భానుమూర్తి. అప్పుడతనికి తల్లిదండ్రులూ, తనను ప్రేమించి విఫలమైన శ్రీలతా ఆతరువాత తన భార్యా పిల్లలూ జ్ఞాపకం వచ్చారు.

అతి సామాన్యుడైన తన కోసం అగ్ర రాజ్యాలు సైతం పోటీ పడుతున్నాయి. తనను తీసికెళ్ళి ఏం చేస్తారో?! తల పగలకొట్టొచ్చు. కపాలాన్ని బద్దలు కొట్టి మెత్తగా ఉండే తన మెదడులోకి బహుశా సెరిబ్రమ్‌లోకి కత్తిని....కత్తెరను....ఫోర్‌సెప్స్‌ను జొనిపి, సూక్ష్మాతి సూక్ష్మమైన నాడులను వెలికి తీసి....అబ్బా!

తను నవ్వలేక పోయినంత మాత్రాన ఇలా చేస్తారా ఈ పిచ్చి మనుషులు........ నిజంగానే పిచ్చి మనుషులు....... పిచ్చి....

ఉన్నట్టుండి అతను పెద్దగా నవ్వాడు!

భానుమూర్తి నవ్వాడా?

నిజంగా భానుమూర్తి నవ్వాడా?!

అవును, ఎన్నడూ నవ్వని భానుమూర్తి నిజంగానే ఆ తుపాకి శబ్దాల కన్నా పెద్దగా నవ్వాడు!!

రైఫిల్స్ చప్పుడు అత్యంత ఆశ్చర్యకరంగా ఆగిపోయింది, అందరూ చల్లగా జారుకుంటున్నారు. మనవాళ్ళు మాత్రం అతని వంక చిత్రంగా చూస్తున్నారు.

అలా నవ్వడం ప్రారంభించిన భానుమూర్తి మాత్రం ఇప్పటికీ అలానే నవ్వుతున్నాడు విరామం లేకుండా!!! ■

తపస్స

ఇచ్ఛాపురపు రామచంద్రం

నా పేరు జానకి.

ఆకర్షణీయంగానూ కాక అసహ్యం గానూ కాక మామూలుగా ఉంది కదూ?

ఔను.

నాకు తగ్గట్టే నా పేరూ!

నేను అందంగానూ ఉండను, వికారం గానూ ఉండను.

అతి సాధారణమయిన రూపం నాది.

నా చదువు విషయమూ సరిగ్గా అంతే. నేను చదువుల సరస్వతినీ కాను, చదువు రాని మొద్దునీకాను. ఇంటర్మీడియట్ పాసయ్యాను—బొటాబొటి మార్కులతో.

నా రంగు చామన చాయ. మిసమిస లాడుతూ మేలిమి బంగారు ఛాయకాదు.

అప్పుడే కుంపట్లోంచి తీసిన మసి బొగ్గులా నల్లని రంగూ కాదు-తెలుపూ నలుపూ కాని నా ఛాయను కొందరు కుక్క రంగని వెక్కిరించడం నేను వినక పోలేదు.

నేను — ముద్ద బంతి పూవులా బొద్దు గానూ ఉండను, ములక్కాడలా సన్నం గానూ ఉండను.

నేను - పెద్దదాన్నీ కాను, చిన్నదాన్నీ కాను, నా వయసిరవై.

నాది - గొప్ప కుటుంబమూ కాదు, పేద కుటుంబమూ కాదు.

నేను—ఉన్నత తరగతికీ చెందను, దిగువ తరగతికీ చెందను. మధ్య తరగతి దాన్ని.

ఈలక్షణాలతో నేను సగటు అమ్మాయి నని అను కుంటున్నాను.

మన సమాజంలో నాలాటి సగటు అమ్మాయిల సంఖ్య ఎక్కువనే నా నమ్మకం.

o o o

నే నేనాడూ-కలలో కూడా ప్రధాన మంత్రి నవ్వాలనుకోలేదు. కాని....

నేనూ ఓ భార్యననిపించు కోవాలని కోరుకున్నాను.

వెండి తెర తారనై వెలుగొందాలని ఆశపడలేదు.

ఎవడో ఒకడికి భార్యనై తరిద్దా మను కున్నాను.

నన్ను పూలలో పెట్టి పూజించే పూజారి మొగుణ్ని కోరుకోలేదు.

ఇంత తిండిపెట్టి భద్రత యివ్వగలిగే మగాడు చాలనుకున్నాను.

నా కలలలోకి రాజకుమారులు రాలేదు. గుమాస్తాలే వచ్చారు.

నా ఊహాలలోకి - కార్లు రాలేదు. కాలి నడకలే వచ్చాయి.

మేడలలో తిరగాలని ఉవ్విళ్ళూరలేదు.

గూడులో ఒదిగుందామనే సరిపెట్టుకున్నాను.

అందం ఉట్టిపడే చీరలు కట్టాలనుకోలేదు.

అవసరమయిన మేర - వొళ్ళు కప్పుకుందుకు కోక ఉంటే చాలనుకున్నాను.

ఘనంగా జీవించాలని తపించలేదు. సామాన్యంగా, బ్రతక గలిగితే అదే పదివేలనుకున్నాను.

మీరే చెప్పండి.

నావి కొరగాని కోరికలా?

నిజం వదలిన కలలా ?

గాలి మేడలా ?

కావు కదూ ?

నావి - మొదలంటూ కత్తిరించబడిన కోరికల ముక్కలే కదూ ?

ఆశల శకలాలే కదూ ?

మరి - యింత చిన్న... సామాన్యమైన.... చచ్చు కోరికలు కూడా తీరవేం?

కారణం - నేనూ నా అసమర్థతేనా ?

ం ం ం

నాకు తెలుసు—

నేను మా అమ్మా నాన్నలకి గారాబు పట్టిని కాను.

వాళ్ళ గుండెలమీద కుంపటిని. కుంప టేం ఖర్మ, గాడి పొయ్యినే. కణ కణ మండే గాడి పొయ్యినే. ఔను మరి. పెళ్ళి కాని ఆడపిల్ల ఆ తల్లి తండ్రుల హృదయాల మీద భగ భగ మండే అగ్ని పర్వతమేనట!

నన్నీ యింటి నుంచి ఎంత త్వరగా మరో యింటికి సాగనంపుదామా అని మా వాళ్ళ ఆత్రత. నిజానికి - నాకూ ఆరాటంగానే ఉంది. యిక్కడి నుంచి వెళ్ళిపోయి మా వాళ్ళకి సంతోషం కలిగిద్దామని.

కొంత మంది బంధువులుండీ, మరికొంత మంది వెళ్ళి ఆనందం కలిగిస్తారుట.

ఆడపిల్ల కూడా-వెళ్ళి సంతోషింపజేసే బంధువుల కోవలోనే జమ ఔతుం కాబోలు!

ఒంటి చేత్తో చప్పట్లు కొట్టలేము కదా? ఈ యింటి నుంచి బయట పడడానికి నేను సిద్ధంగా ఉన్నా అవతల మరోయిల్లు నన్ను రానివ్వాని కదా? పరలోకానికి వెళ్ళే జీవుడు వైతరణి దాటాలట, ఈ వైతరణి తరణం దుర్భరం దుష్కరమూ - అది నాకు తెలియదు కాని ఆడపిల్ల అత్త వారింటికి వెళ్ళేముందు పెళ్ళి చూపులనే క్రూర-ఘోర-దుస్సహ క్రీడలో గెలుపొంది తీరాల్సిందే. ఇది-ముఖ్యంగా-నా వంటి సగటు అమ్మాయిలకు తప్పని సరి. ఈ ఖేలలో గెలుపొందడానికి శక్తి వంచన లేకుండా నేను ప్రయత్నించాను.

అహం (మొదట్లో కొంచెం ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా శూన్యం) చంపుకుని, ఆత్మాభి మానాన్ని (ఇది డిటోయే) అవతలికి నెట్టి, అమ్మా నాన్నలు చెప్పినప్పుడల్లా....పెళ్ళి చూపుల నిత్య సస్పెన్స్ నాటకంలో నిర్జీవమైన హీరోయిన్ పాత్ర అంగీకరిస్తూనే వచ్చాను!

కూర్చో మంటే చాలు-పెళ్ళి చూపులకు కూర్చున్నాను.

పలక మన్నది పలికాను.

పాడ మంటే పాడాను.

ఆడమనలేదు కానీ ఎవరూ-ఆడేదాన్నే.

నడవ మంటే నడిచాను.

ఉండమంటే ఉన్నాను పొమ్మంటే పోయాను.

ముక్కూ మొగమూ తెలియని వారు చేసిన ఆజ్ఞల నౌదల దాల్చాను.

ఆట బొమ్మ నయ్యాను.

కొంచె మయినా విసుక్కోలేదు.

ఎందుకని?

తాపత్రయం. ఆశ!

ఈ రాముడు లేక పోతే మరో దేము డయినా కరుణించడా అని.

ఈ ప్రభువు లేక పోతే మరో విభుడయినా కాపాడడా అని.



ఏ నాథుడయినా కనికరించి నా కన్నె చెర విడిపించడా అని.

ఇందులోనూ నాది కింది చెయ్యే.

వధూ వరుల పరస్పరాంగీకారం అనేది వట్టి మాట. నేతి బీర కాయలో నెయ్యి.

నాకు వరుడు నచ్చడమన్న ఆలోచనే లేదు. వరుడికి నేను నచ్చాలి. అలాగని.

వెయ్యి దేముళ్ళకి మొక్కుకునేదాన్ని-పెళ్ళి చూపులకి కూర్చోబోతూ.

కొందరికి నేను నచ్చాను!

కాని-ఏం లాభం?

ఆడపిల్ల పెళ్ళంటే నచ్చడం ఒక్కటే కాదు కదా యీ నాగరికపు రోజుల్లోకి? పాత కాలంలో అయితే గాంధర్వ వివాహాలూ, రాక్షస వివాహాలూ యిట్టే జరిగేది అమ్మాయి నచ్చితే. కాని-యిప్పుడు-కట్నం కూడా నచ్చాలి. మీరు మరోలా అనుకోకపోతే నా మనసుని దొలుస్తున్న మాట చెప్పేస్తాను. ప్రస్తుతపు పెళ్ళిళ్ళు వధూ వరులకి మాత్రమే కాదేమో. ఎందుచేతనంటే.

వరుడు వధువుని చూస్తాను.

వరుడి తండ్రి-కట్నాన్ని చూస్తాడు.

వరుడి తల్లి-సంప్రదాయమూ వధువు పనిపాటలూ చూస్తుంది.

వరుడి అక్కచెల్లెళ్ళు-లాంఛనాలు చూస్తారు.

అందరికి నచ్చితేనే పెళ్ళి జరుగుతుంది. ఏది ఎవరికి నచ్చకపోయినా జరగదు.

వరుడికి నేను నచ్చినంత మాత్రాన ఏం లాభం?

వరుడి తండ్రికి మా నాన్న యివ్వ గల నన్న కట్నం నచ్చేది కాదు.

వాళ్ళు-పదివేలో పది హే ను వే లో అడగడం, మా నాన్న చచ్చీ చెడి నాలుగు వేలో ఐదువేలో అనడం-గడ గడ వణికి పోతూ. దానితో వాళ్ళు పురుగుని చూసి నట్టు చూసి, తిన్న దానికి కృతజ్ఞతేనా తెలియ జెయ్యకుండా-మాట మాట లేకుండా-అదే పోవడం!

నాన్న మాత్రం ఏం చేస్తాడు? ఏం చెయ్య గలడు?

మామూలు గుమస్తా. మా మూళ్ళ గుమాస్తాయేనా కాడు.

సంపాదన తక్కువ. సంతానం ఎక్కువ.

బడి పంతుళ్ళ కి పిల్ల లెక్కువంటారు కానీ....బీద వాళ్ళందరికీ సంతాన పుష్కలమే ఏమో!....దరిద్రానికీ సంతతికీ బంధుత్వం గట్టిది కాబోలు.

నన్ను-దుర్మార్గు రాలనే అనుకోండి. మరేమన్నా అనుకోండి. ఇవాళ-నేను మీకు నా మనసులోని ఆలోచనలన్ని చెప్పి వెయ్యడానికే తెగించాను. క్రూరంగానూ కుటిలంగాదానీ అనిపిస్తే నేనేమి చే య్య గలను? నా కథ-కమ్మని కల కాదు. భరించ లేని బాధా, వ్యధా.

పెళ్ళి చూపులు జరిగి-కట్నం దగ్గర విఫలమైనరోజు. ఆరాత్రి నాకు కఠినమైన ఆలోచనలతో నిద్రపట్టక వేళ రాత్రి అయ్యేది.

దూరంగా-నాన్న గురక వినిపించేది ఏ అర్థరాత్రో. వంత పాడుతున్నట్లు అమ్మ గురక.

నాన్నా! నువ్వు నన్నెందుకు కన్నావు?

నీ బీదరికమూ.....అసమర్థతా....,అప్ర యోజకత్వమూ నీకు తెలియవూ?

ఇంత సంతానాన్నేం చెయ్యాలని కన్నావు?

నారు పోసినవాడే నీరు పొయ్యక పోతాడా అనుకున్నారా?

చూడండి....మా బతుకుల్లో నీళ్లే కారుతున్నాయి. మా కళ్ళల్లో కన్నీళ్లే మిగి లాయి. మా జీవితాలు నీరుకారిపోతు న్నాయి. చివరికివి నీరే ఔతాయి - మీ కళ్ళముందే. ఎందుకు కన్నారు మమ్మల్నం దరినీ? పుట్టినందుకు - ఏడుస్తున్నాం మే మంతా! నా కళ్ళు నీళ్ళతో నిండిపోయేవి. మనసు కలతబారిపోయేది. నేనెంత వికృ తంగా ఆలోచిస్తున్నానో నాకే తెలిసి వచ్చేది. కాని—ఏం చేసేది? కళ్ళు మూసు కుందుకు తెప్పరిల్చిన దేముకు-ఆలోచనలు రాకుండా మెదడుని మూసుకుందుకు ఏ మూతా యివ్వలేద మరి. నా ప్రమేయం లేకుండానే యిలాటి ఆలోచనలు వాటిష్ట మొచ్చినట్లు సాగిపోతూంటే నిస్సహా యంగా మిగిలిపోయేదాన్ని. తరువాత నా ఆలోచనలు జ్ఞాపకం వస్తే నన్ను నేనే అసహ్యించుకునేదాన్ని, సిగ్గుపడేదాన్ని.

ం ం ం


నాన్నమీద నాకు జాలి లేదనుకునేరు. అదేమీ కాదు.

బజారుకి వెళ్ళివచ్చి—"ధరలు పెరిగినట్లు జీతాలు పెరగవేం?" అని గొణుక్కునే వాడు. ఆయన ఓవిధంగా అమాయకుడే అని చెప్పాలి. లేకపోతే—ఎందుకలా అసలు విషయం తెలుసుకోకుండా, ధర్మసూత్రం ఎరుగకుండా అజ్ఞానంలో కొట్టుకుంటాడు? ధరలూ... మనుషుల వయస్సూ ఎప్పుడూ పెరుగుతూనే వుంటాయి పెరగడమే వాటి లక్షణం. తెలివె నవాడు-ధరలు పెరుగు తున్నాయని దిగులు పడడు. దాని కను గుణంగా సంపాదన పెంచుకుంటాడు.— కాదూ? నాన్న నెలకోసారి తెచ్చే జీతం సంసారం వదిరోజులు సజావుగా గడవడానికే చాలేదికాదు. అదీ—మేమంతా అతి జాగ్ర త్తగా ఉంటే. ఏమాత్రం దుబారా చెయ్యకుండా పొదుపుగాఖర్చుపెట్టుకుంటే.

ఇంట్లో ఎవరికయినా అత్యవసరంగా బట్టలు కొనాలన్నా,

మందులు కొనడం తప్పనిసరి ఐతే,

ఏ చుట్టాలో వస్తే-



అప్పు చెయ్యడం తప్ప అన్యమార్గం లేదు. ఆ చిల్లర అప్పులు తీర్చడంకోసం ప్రావిడెంట్ ఫండ్ లోను.

అప్పులు....వడ్డీలు.....తీర్చడం.....మళ్ళీ అప్పులు......మళ్ళీ తీర్చడం.......నెల నెలా పెరిగే కటింగ్స్... తరిగే జీతం....

నాన్న-యీ ఋణచక్రభ్రమణంకింద నిత్యం నలిగిపోతూనే ఉండేవాడు.

అప్పు చేసినవాడూ ఆడపిల్లలు కల వాడూ జీవితంలో ఎప్పుడూ వొడ్డున పడ డట. మధ్యతరగతి మనిషికి తిరుగులేకుండా అన్వయించే నిష్ఠూర సత్యమిది.

నాన్నకి నేనంటే ప్రేమ లేకపోలేదు.

నాన్న మనసు నాకు తెలుసు.

కుటుంబ పరిస్థితి నిరుత్సాహకరంగా ఉండ బట్టికాని, లేకపోతే నన్ను తప్పకుండా బి. ఏ. చదివించేవాడే. ఆవేళ అమ్మే యీస డించినట్లుంది. "దీనికింక కాలేజీ చదువూ వద్దు-చట్టుబండలూ వొద్దు, పెళ్ళిచేసి అత్తా రింటికి పంపండి" అని. అదీకాక—నా బొటా బొటి మార్కులు చూసి నాన్నకీ నీరసం వచ్చింది. నన్ను చదివించడ-అలా విఫల మైంది.

నాకు-మంచి సంబంధం చూసి-ఘనంగా కట్నమిచ్చి - యోగ్యుడైన వరునితో— వైభవంగా వివాహం చేసి-ఐశ్వర్యవంతుని యింటి కోడలుగానే పంపాలని కలలు కనే వాడు. కాని, నాన్న కలలు ఎలా నిజమౌ తాయి? ఆయనకి నామీద చాలా అభిమా నం ఉందికానీ-డబ్బు లేదుకదా? ఎన్నో పనులు డబ్బుతోనేకదా సాధ్యపడేవి? ఆ డబ్బు—నాన్నదగ్గర లేదని నాకు తెలుసు. పది రూపాయలకు పట్టుచీర వొస్తుందా ఈ రోజుల్లో? రాదు. రాదని నాన్నకీ తెలుసు

అయినా ఆశపడుతుంటాడు వస్తుం దేమోనని.

ఇదంతా—నామీది అభిమానంవల్లనే. అందుకే నాన్నంటే, దాకు యిష్టం, జాలీ కూడా.

మా అందరికోసమూ తను పగలల్లా రెక్కలు ముక్కలు చేసుకుంటాడు. ఏడు నోళ్ళు నింపేందుకు ఆ రెండు చేతులే శ్రమించాలి. ఏడుగురిని - ఒక్క నాన్నే పోషించాలి. మధ్యతరగతి కుటుంబం అంటే యింతే కదా ? తెచ్చే వాడొక్కడూ, తినే

వాళ్ళు ఎక్కువా. మందెక్కువయితే మజ్జిగ పలచన కాని మానసిక కుటుంబం ... పెద్ద ... ప్రమాణం ... తప్పదు.

అమ్మ ముఖంలోకి సూటిగా చూడాలంటే నాకు భయం, ఈ భయం నాకు మొదట నుంచీ ఉన్నది కాదు. మధ్యలో వచ్చినది. అమ్మ రాక్షసికాదు. ఆమెకు నేనంటే వాత్సల్యం లేక కాదు కాని ...

తుంటెను కొడితే పళ్ళు రాలాయన్నట్టు నాకు పెళ్ళి కాలేదని నేను బాధపడిటం మానినా ఆమె మాత్రం ఎప్పుడూ బాధ పడుతూనే ఉంటుంది. ఆ దిగులంతా గూడు కట్టుకుని ఆమె ముఖం ఎప్పుడూ నల్ల మబ్బులాగే కనిపిస్తుంది. అందుకే నాకు భయం-అమ్మ ముఖంలోకి సూటిగా చూడా లేను. ఉండీ ఉండీ ఆమె చాటుగా కన్నీరు పెట్టు కుంటూ ఉంటుంది - నా కెప్పటికీ పెళ్ళి కాదేమో అన్న విచారంతో కాబోలు. నా గురించి అలా క్రుంగి కృశి స్తున్న అమ్మ ముఖం చూడాలంటే నాకు ఏదోలా కడుపులో దేవుతున్నట్లుంటుంది.

నిర్వ్యాపారత్వాన్ని మించిన శాపం మరొకటుండదు మనిషికి. పని లేని మంగలి పిల్లి బుర్ర గొరుగుతాడో గొరగడో కాని....పనిలేనివాళ్ళ మెదడులో మాత్రం పిచ్చి పిచ్చి ఊహలే నాట్యమాడు తుంటాయి. ఈ యింట్లో.... యీ మను షులమధ్య యిలాగే ఉంటే - పిచ్చెక్కడం తథ్య మనిపించింది.

ఉద్యోగం పురుషలక్షణమే కాదు, పెళ్ళి కా (బో) ని అమ్మాయి లక్షణం కూడా— అని గ్రహించి - ప్రయత్నాలు ప్రారంభిం చాను రహస్యంగా. దొంగలతల్లి కేడవ భయమట. నేను ఉద్యోగ ప్రయత్నాలు బాహాటంగా చేస్తే మావాళ్ళు హర్షించరు. మాది మధ్య తరగతి కుటుంబం కనుక కుహనా గౌరవాని కేమీ లోటుండదు.

నా ఇంటర్మీడియట్ క్వాలిఫికేషనుతో ఉద్యోగం సంపాదించడం-కుక్కతోక పట్టు కుని గోదావరీదడమే అని కొన్ని అనుభవా లయ్యే వరకూ అర్థం కాలేదు. అధికారులు ... "అర్హతలు చాల" వనేశారు.

ఆ- "అర్హతలు" కర్థం వేరుట. అవి- లంచమో - రికమండేషన్లో నట! ఒహో, ఆడవాళ్ళ మాటలకిలాగే ఆఫీసర్ల మాటలకీ అర్థాలు వేరే ... లనుకున్నాను. వేలకి వేలు ... ముడుపు చెల్లించుకో గలి ... ం ఎందుకు? అంత డబ్బే ... ఉద్యోగం కొనుక్కోను. ... కొనుక్కుందును. ఆయన లేన ప్పుడే కదా మంగలి అవసరం?

"అర్హతలు చాలక పోవ"డానికి నాకు విపరీతార్థాలు స్ఫురించాయి.

అర్హతలు చాలనిది - ఉద్యోగానికేనా, బ్రతకడానికి కూడానా?

తీవ్రంగా ఆలోచించాను.

నాకు పెళ్ళయ్యే సూచనలు ఎలాగూ లేవు. కనుక నన్నుపోషించే నాథుదుండడు.

అమ్మా నాన్నా ఎన్నాళ్ళు నన్ను పోషించగలరు? వాళ్ళ అనంతరం నా బ్రతుకెలా?

ఏదయినా బ్రతుకు తెరవు చూసు కుంటే?

ం ం ం

"జానకీ, నీ చేతిలో మంచి పని పాటు న్నాయి. నువ్వు బాగావండగల" వంటూం అమ్మ. అవి - అమ్మ మాటలు కనుక, నా మీది ప్రేమాభిమానాల కొద్దీ కొంత అతి శయోక్తి ఉన్నా కొంతయినా నిజం ఉండక పోదనుకున్నాను. నా బ్రతుకు నేను ... తక గలిగడానికి ఒక తోవ కనిపించినట్ల యింది. అబ్బాయిల్లాగే అమ్మాయిలూ ఎక్కువకాలం అమ్మా నాన్నల మీద ఆధారపడి వారికి భారంగా ఉండలేరు.

ఆడపిల్లను కనుక అన్నం వండడమూ అంట్లు తోమడమూ నా జన్మ హక్కే.

సాహసించి - మా నాన్న ముందు నా ఆలోచన బయట పెట్టాను సందేహిస్తూనే.

"నాన్నా! మన యింటి పరిస్థితి అర్థం


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ఔషధ యుక్త–నైసిల్
1. అధికమైన చెమటను నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి గొల్పుతుంది.
CASGLN-4-182 TEL

చేసుకోలేనంత చిన్నదాన్ని చితక దాన్ని కాను ఎన్నాళ్లు మీ మీద ఆధారపడి ఉండేది ? ఏ యింట్లోతో వంటపనిచేస్తే - వేణ్నీళ్ళకు చన్నీళ్ళులా నా సంపాదన యీ సంసారానికుపకరిస్తుంది. తెలిసిన వారికి ఓ వంట మనిషి కావాలన్నట్లు విన్నాను ..."

నిప్పు తొక్కినట్టు ఛరున లేచాడు. "ఏమిటి నువ్వనేది ? నీకేమన్నా మతి సుతి పోయాయా ? మన వంశం........ మన గౌరవం.... పరువు ప్రతిష్టలు మంట గలుపుదామనకుంటున్నావా ? మరెప్పుడూ యిలా పిచ్చి పిచ్చి మాటలాడకు నేనింకా బతికే ఉన్నాను. నన్ను నలుగురిలోనూ చవటని చాటదలుచుకుంటే...."

కోపంతో ఊగిపోయాడు. బక్కవాడికి కోప మెక్కువంటారు. నిజమేనన్నమాట. అసమర్థతవల్ల వచ్చే ఆవేశ కొద్దీ అలా ఆగ్రహించాడు కానీ నిజానికి నే నేమంత మాట అన్నానని ?

అన్నంలేక మాడితే తప్పులేదు. అన్నం వొండి అర్జించుకుంటే తప్పు! గౌరవ హాని!! కుటుంబానికి కళంకం. మాయని మచ్చ. ఏమిటీ మధ్య తరగతి మిథ్యా గౌరవాలు? ఏం జరిగినా, ఎంత దిగజారినా వీళ్ళ కళ్లు తెరచుకోవా ? జ్ఞానోదయం కాదా ? ఏమైతేనేం, నాన్నంటే భయం కొద్దీ కాక జాలిపడి - వంటమనిషి అవతారం ఎత్తడం తాత్కాలికంగా విరమించు కున్నాను. కుర్చీలో కూర్చుని చేసేదే ఉద్యోగమా ? కుక్ ఉద్యోగం కాదా ? ఈ సందేహం నా కుండనే ఉంది.

o o o

ఇంటికెవరయినా వస్తే—మొట్టమొదటి ప్రశ్న—"జానకి పెళ్ళేం చేశారు?" అనే.

"ఇంకా.....(మీ.....లేదు ...." రుద్ధ కంఠంతో అమ్మ....

"అయ్యో!....ఇంకా కాలేదూ? ఇం కెప్పు డౌతుందో?"

అది—సానుభూతి కాదు. నోటి తో నవ్వుతూ నొసట్తో వెక్కిరించడమంటారే, అలాటిది. నేనెక్కడి కయినా వె డి తే - కొందరు నన్నే సూటిగా అడిగేసేవారు. "నీ పెళ్లి కాలేదూ? అయ్యో!....నీకేం యీడు తక్కువా?... పెళ్ళయితే యీ పాటికి బిడ్డలతల్లి వయ్యేదానివి...."

ఆ మాటలు యీటెల్లా నా గుండెల్లో గుచ్చుకునేవి.

ఆ మా ట లు బాకుల్లా-మనసులో గాయాలు చేసి-బాధించేవి. వొంటికి తగిలిన దెబ్బలయితే మానుతాయి. మనసుకి తగిలిన గాయాలు మానవు, భరించలేక.... నిగ్రహించుకోలేక... ఓసారి - అమ్మముందు ఏడ్చేశాను వెక్కి వెక్కి.


"నే నీ బ్రతుకిక బ్రతకలేనమ్మా...బ్రతక లేను. నాకు పెళ్లి కాకపోతే అది నా నేరమా? నేను చెయ్యని తప్పుకి నన్నెందుకు శిక్షిస్తారందరూ! నేను భరించ లేనమ్మా....భరించలేను. నేను చచ్చిపోతా నమ్మా! చచ్చిపోతాను "

అమ్మ నన్ను ఓదార్చలేదు పైగా- మండి పడింది.

"నీకు పుణ్యముంటుంది-నువ్వు ఒలవం తపు చావు చచ్చి మమ్మల్నందరినీ చంపకు. తా జెడ్డ కోతి వనమెల్లా చెరిచిందని— నువ్వు చేసే వెధవపని నీతో పోదు. ఇంటిల్లిపాదినీ చుట్టుకుంటుంది. నలుగురూ మా ముఖాలమీద పేడనీళ్ళు జల్లుతారు. తలెత్తుకు తిరగలేక చావాలి. అందరం సర్వ నాశన మౌతాం. తల్లీ. నువ్వే పాడుపనీ తలపెట్టకు. అదే పదివేలు...."

అమ్మ తిట్లకు తుళ్లిపడ్డాను.

నా నిర్భాగ్య జీవితంలోని చీకటి కోణాలలో మరొకటి బయటపడింది.



నేనెంత అస్వతంత్రురాలినో అర్థమైంది. నా జీవితంమీద నాకధికారం లేదు. నా బ్రతుకు నాదికాదు. నా యిష్టమొచ్చినట్లు చావడానికి కూడా నాకు స్వతంత్రం లేదు. ఎంత బాధగా ఉన్నాసరే, నేను బతికి తీరాలి. నాకోసం కాదు, నావారికోసం. నేను చస్తే వారికి తలవంపులు! వాళ్ళ పరువు ప్రతిష్టల (?) కోసం....నా చెల్లెళ్ళూ తమ్ముళ్ళ భవిష్యత్తుకోసం....నేనీ పాపపు బతుకుని చివరవరకూ మోసుకుంటూ వెళ్ళాలి. నేను బందీని. బానిసను. అస్వతంత్రను!

o o o

పూవు-సకాలంలో ఫలదీకరణం చెందక పోతే- వాడి రాలి-ధూళిలో కలుస్తుంది. ఆడపిల్ల మనసు-తరుణం దాటిపోతే-మళ్ళి పోతుంది. నన్ను మీర సహ్యించుకున్నా సరే-మొదటి మనవి చేసుకున్నట్లు-నా మనసులోని నిజాన్ని చెప్పదలుచుకున్నాను.

ఈర్ష్య....అసూయలతో నా మనసు కుళ్ళిపోడం మొదలుపెట్టింది.

శుభలేఖ చూస్తే-వొంటికి కారం పూసుకున్నట్టే-ముక్కలుగా చింపి పారేసే దాన్ని. పెళ్ళయిన వాళ్ళని చూస్తే అసూయతో గుండెలు మండి పోయేవి. రోడ్డు మీద దంపతులు వెళ్ళడం నా కంట పడితే-కసితీరా శాపాలు పెట్టేదాన్ని-వాళ్ళే బస్సు కిందో పడి చావాలని, పెళ్ళికాని ఆడపిల్లలను చూస్తే-"ముందుంది ముసళ్ళ పండుగ. రేపు మీకు నాగతే పడుతుంది." అని సంతోషించేదాన్ని. మగాళ్ళని చూస్తే రోకలి పుచ్చుకొని నెత్తి చితగ్గొట్టాలనన్నంత కోపం వచ్చేది. అసలి పెళ్ళి అనేది ఎవరు కని పెట్టారో....వాళ్ళని నిలువునా మంట పెట్టెయ్యాలనిపించేది. నాకు తెలుసు-నేను పచ్చకామెర్ల రోగిలా తయారయ్యానని. నాకు దొరకని జీవితం-వాళ్ళకి



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్య

బలహీన వర్గాలకు చేయూత

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది ఈ కార్యక్రమంలో భాగంగా బలహీన వర్గాల సంక్షేమానికి ఇటీవలి సంవత్సరాలలో అమోఘమైన పథకాలెన్నింటినో అమలు జరుపుతున్నారు

సంక్షేమ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

- మిగులు భూముల పంపిణీ

  74,062 మంది షెడ్యూలు కులాల వారికి 1 05 లక్షల ఎకరాలు

  24,371 మంది షెడ్యూలు తరగతుల వారికి 39 9 వేల ఎకరాలు

  40,871 మంది వెనుకబడిన తరగతుల వారికి 68 7 వేల ఎకరాలు

- ప్రభుత్వ భూముల పంపిణీ :
  4 63,672 మంది బలహీన వర్గాల ప్రజలకు 8 11 లక్షల ఎకరాలు

- 12 లక్షల మంది పేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీ. వారిలో చాలా మంది బలహీన వర్గాల వారికి చెందినవారు ఉన్నారు.

- 12,701 మందిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగించారు
  ఇంతవరకు 5,800 మందికి పునరావాసం కల్పించారు

- వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల అమలు ;
  వారిలో చాల మంది వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

- ప్రభుత్వ ఉద్యోగులలో నియామకానికి వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చే రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలకు పొడిగించారు.

- వర్ణాంతర వివాహాలు చేసుకునే వారికి ప్రోత్సాహం కలిగిస్తున్నారు

ఆంధ్రప్రదేశ్ లో ఈనాడు బడుగు వర్గాల వారు ఎంతో ఉత్సాహంతో ముందడుగు వేస్తూ ఉజ్జ్వల భవిష్యత్తువైపు పయనిస్తున్నారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు

21–DIPR No. 1245/Advt. 1/C3/81 dt. 10–9–1981

లభిస్తోందన్న అసూయతో-నేను కు ళ్ళి చస్తున్నాననీ, అది ఆరోగ్యకరంకాదనీ- నాకూ అనిపించేది. కాని - ఏమీ చెయ్యలేకపోయేదాన్ని. మనసు కోతేకాదు. కోరలున్న విషసర్పం కూడా. నా మనసులోని విషపు ఆలోచనలు నన్నే కాటువేస్తున్నాయని గ్రహించినా ఏమీ చేయలేక అసహాయగా మిగిలిపోయేదాన్ని.

నా మనసులో-కనే తప్ప కరుణ యింకిపోయింది,

పగ తప్ప ప్రేమ నశించిపోయింది.

అసూయ తప్ప అనురాగం అంతరించిపోయింది-

ద్వేషమే మిగిలింది-

శాశ్వతంగా చీకటే నిండిన యీ జీవితాన్నెలా తరించను ?

ఈ బ్రతుకెందుకు? కుమిలి కుమిలి క్రుళ్లి మగ్గడానికేనా ?

o o o

వివాహమా- కాదు.

ఉద్యోగమా - రాదు-

స్వతంత్రంగా బ్రతికే వీలా- లేదు.

ప్రాణమా — వదలిపోదు.

జీవితంలో ఏ ఆశా- కనిపించదు.

రేపు కూడా జీవన సంగీతం వినిపించదని యివాళే తెలిసిపోతూంది-

నిన్న—

నేడు-

రేపు-

అదే జీవితం.

మార్పులేని బతుకు.

మలుపు తిరగని బతుకు

గమ్యంలేని- అర్థం తెలియని, వ్యర్థ జీవితం,

నిస్సారంగా - సాగే కాలం,

ఈ తీరని శాపాన్ని జీవితపు అవతలి వొడ్డు వరకూ మోసుకువెళ్ళవలసిందేనా యిలా ?

విముక్తి కనిపించని యీ బండ బతుకు- చిరకాలమూ భరించవలసిందేనా ? ఒక్క చిరునవ్వుకి నోచుకోకుండా, ఎన్నటికీ యింతేనా ?

ఎందుకీ శాపదగ్ధ జీవితం ?

దీనికి నిష్కృతి ఏమిటి ?

ఎప్పుడు ?

అది-

ఏ మహాత్ముడు,

ఏ మహర్షి,

ఏ మహా మనిషి,

ఎవరు ?

ఎప్పుడు ?

ఎలా చూపుతారు ?

ఈ కథలోని అవస్థ - యీ జానకి ఒక్కతేకాదు.

నా వంటి జానకులు - యీ సమాజంలో లక్షల కొద్దీ ఉన్నారు.

కొండ అద్దమందు కొంచమై కన్పట్టు నన్నట్టు— నా వంటి అమ్మాయి అనుభవించే అవస్థనంతటినీ మీ ముందు యథాతథంగానూ ప్రతిభావంతంగానూ మీముందుంచలేకపోయుంటాను, అందుకు కారణం నాలో లోపమే తప్ప, అవస్థలోని తేలికతనం ఎంతమాత్రమూ కాదు.

కులమత నిర్మూలనకూ, నిరుద్యోగ సమస్యకీ పరిష్కారాలు ప్రభుత్వం ఆలోచిస్తూంది. కొద్దో గొప్పో చేయనూ చేస్తుంది.

కాని-

నా వంటి పిల్లల 'నిర్వివాహ' సమస్య గురించి ఎవరాలోచిస్తున్నారు ?

వ్యవస్థా వృక్షానికి కుక్కమూతిపిందెల్లా యీ జానకి ఇలాగే మిగిలిపోవలసిందేనా?

ఆలోచించండి- హృదయంతో.



అసుర సంధ్యవేళ.... ఆరుగంటలు దాటుతున్న సమయాన "రమణీ" అంటూ కేకేశాడు సుందర్రామయ్య. "నన్ను కాస్త వాకిట్లో వాలుకుర్చీలో కూర్చోబెడతావూ?"

రెండు పిలుపులు గాలిలో కలిసిపోయాక, మూడో పిలుపుకి వూడిపడింది రమణి.

"కదలలేని మనిషి ఓ మూలగా పడుండక గడియకో కోరికా, గంటకో పురమాయింపూనూ! నాకొచ్చి పడుతోంది చావు మధ్యన!"

"అంటే, ఆ చావేదో నాకొచ్చి పడితే

సంతోషించేదానివా?"

"మీరు చావాలని నేనెందుకు కోరుకుంటానూ—నా పసుపు కుంకాలకి నేనే ఎసరు రావాలని కోరుకుంటానా? పళ్ళొచ్చిపడ్డా ఇంగితం లేకపోయాక ఏం లాభం?" సణుగుతూనే అతని చేతులు పట్టుకుని ముందు వరండాలోకి నడిపించుకు వెళ్ళింది రమణి.

"ఇవాళ నన్ను తిట్టుకుని ఏం లాభం? పెళ్ళినాడే వుండాల్సింది ఇంగితం. ముసిలి మొగుడితో కాపురం నల్లేరుమీద బండినడక అనుకుని ఒప్పుకున్నావా? అవాళ మీనాన్న పెళ్ళి చేయలేక ఏడుస్తుంటే, ఎవరో ఒకరు దొరికిందే చాలనుకున్నావ్—ఇవాళ సణుక్కుని ఏం లాభం?"

వాలుకుర్చీలో కూలబడి అన్నాడు సుందర్రామయ్య.

భర్తకి జవాబు చెప్పకుండా లోపలికి వెళ్ళిపోయింది రమణి.

ఆకాశం వైపు చూస్తూ పడుకున్నాడు సుందర్రామయ్య. అతడి మనసులో కావాల్సివున్న కూతురి పెళ్ళి మెదుల్తోంది.

వయసులో వుండగా చేసిన తప్పుల్ని నెమరువేసుకునేందుకు, పశ్చాత్తాప పడేందుకూ భగంతుడిచ్చే అవకాశ వ్యవథానమే వార్ధక్యం.

వార్ధక్యపు తొలిరోజుల్లోకి అడుగుపెడుతున్న సుందర్రామయ్య రెండోపెళ్ళి చేసుకున్నందుకు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నాడు.

కానీ పశ్చాత్తాపం అన్ని పాపాలకీ పరిహారంకాదు.

సుందర్రామయ్యకి పెద్ద కూతురి పెళ్ళి చూపులు గుర్తుకొచ్చాయి.

కుర్రాడికి(?) ముప్పై అయిదేళ్ళుంటాయి, ఏదో ప్రైవేటు కంపెనీలో అటెండర్‌గా పని చేస్తున్నాడు, మెట్రిక్ పాస య్యాడట. మనిషి బుద్ధిమంతుడనే తెలిసింది. ముప్ఫయేళ్ళు వస్తున్న కూతురికి యింతకన్నా ఘనమైన సంబంధం తేగలననే ఆశ సుందర్రామయ్యకి లేదు. ఆ కుర్రాడు మంచివాడు. కట్నం కింద వెయ్యినూట పదహార్లు యిస్తే చాలన్నాడు. కానీ, పెళ్ళి మాత్రం వూరికే అయిపోదుగా. కనీసం నాలుగు వేలన్నా ఖర్చవుతుంది. అంటే, మొత్తం అయిదు వేలన్నా వుండాలి. ఎలా వస్తాయి?

ఎలా వస్తాయో ఆలోచించకుండానే వాళ్ళకి మాట యిచ్చేసి- తాంబూలాలు పుచ్చేసుకున్నాడు సుందర్రామయ్య-ఇప్పుడతని ధైర్యం ఒక్కటే-

'ఈ పెంకుటిల్లు ఎలాగూ పదివేల తన ఖాతాలో వుంది, దాన్ని పూర్తిగా అమ్మేస్తే మరో అయిదారువేలు రాకపోవు. దాంతో కూతురి పెళ్ళి జరిపేస్తే ఓ బాధ్యత తీరిపోతుంది-వున్న ఒక్క ఎకరం పంటాతింటూ కొడుకు పంచన తలదాచుకోవచ్చు. తన బాధ్యత, కుటుంబ భారం ఇహ కొడుకే చూసుకుంటాడు.'

ఆకాశం రూపుమారుతున్న మబ్బుల్లో కూతురి పెళ్ళి దృశ్యాలు కనబడుతున్నాయతనికి.

o o o

ఆరుగంటలు దాటుతున్న అసురసంధ్య సమయాన సంధ్యతో కలిసి ఆ పార్కులోకి ప్రవేశించాడు చక్రవర్తి. ఇద్దరూ వెళ్ళి ఓ పొదచాటుగా కూర్చున్నారు.

"సో, మీ అక్కయ్యకి సంబంధం కుదిరిందన్నమాట."


"యస్. ఇంక సెటిల్ కావలసిందల్లా మన సంబంధమే."

"అది ఎప్పుడో సెటిలపోయింది."

"అని మనకి తెల్సు. అధికారికంగా అందరికీ తెలియజెప్పాలిగా!"

"అవును చక్రీ, మరా పని ఎప్పుడు చేస్తావ్ ?"

"ఇన్నాళ్ళూ అక్కయ్య సంగతి తేలాలనే ఆగాను. ఇప్పుడింక అది తేలిపోయిందిగా. అక్కయ్య పెళ్ళికాగానే చెప్పేస్తాను మా నాన్నతో మన సంగతి,"



"మీ నాన్నగారు ఒప్పుకోవచ్చు, మరి మీ పిన్ని ?"

"హెల్ విత్ హర్! ఆవిడ యిష్టాయిష్టాలెవడిక్కావాలి ? నేనిప్పుడు ఆ యింటికి యజమానిని- తెల్సా! మానాన్న మంచానపడ్డనాడె ఆవిడ పవర్సన్నీ పోయాయి. నేను ఉద్యోగం సంపాదించగానే ఆ పవర్సన్నీ నాకొచ్చేశాయి. కనక ఇప్పుడు మా పిన్ని అనబడే ఆ పిశాచి నేను చెప్పినట్టు వినాలి - మానాన్న సంపాదించి పెట్టినన్నాళ్ళూ దానిష్టం వచ్చినట్టు అది ఆడించింది నన్నూ-అక్కనీ. ఇప్పుడు సంపాదన మనది. కనుక మనం ఆడించే అవకాశం వచ్చింది, అండర్‌స్టాండ్ ?"

"అర్థమైంది, కానీ మీ యింటి రాజకీయాలు చూస్తుంటే నాకు మతిపోతోంది, ఎలానెగ్గుకురావాలో అని భయంగావుంది."

"డోంట్ వర్రీ, పెళ్లి కాకముందే కాపురం గురించి ఎందుకుభయపడతావ్ ! నేను నీ పక్కనుండగా నీమీద ఈగవాలదు! చక్రవర్తి భార్య అంటే ఏమిటనుకున్నావ్ ? మహారాణి అన్నమాట !"

సంధ్య నవ్వింది పల్చగా. చీకట్లు పడుతుండటంతో చక్రవర్తి నెమ్మదిగా ఆమె ఒళ్ళోకి తలవాల్చిపడుకున్నాడు.

o o o

ఆ రాత్రి భోజనాల దగ్గర చెప్పాడు సుందరరామయ్య కొడుకుతో. "పై నెల్లో జరిగిపోవాలి పెళ్ళి. ఆ తర్వాత మూణ్ణెల్ల దాకా ముహూర్తాల్లేవుట!"

"అయితే యింకేం—పెట్టించెయ్యండి ముహూర్తం." అన్నాడు చక్రవర్తి.

"ముహూర్తం మధ్యాహ్నమే పెట్టించాను. పురోహితుడొచ్చాడు మధ్యాహ్నం. పై నెల ఇరవై అయిదవతేదీ పెళ్ళి."

"అంటే సరిగ్గా యాభై రోజులుంది యింకా." లెక్కవేసి అన్నాడు చక్రవర్తి. "యీ లోగా మనం ఏర్పాట్లన్నీ....ఐ మీన్-డబ్బూ అదీ చూసుకోగలమా?"

"అదే నా ఆలోచన కూడా! మీ ఆఫీసులో ఏమన్నా.. లోన్...దొరుకుతుందా? నాకు ఏదయినా చెప్పొచ్చులే...." సుందరరామయ్య అన్నాడు.

"మా ఆఫీసులోనా?", నవ్వాడు చక్రవర్తి, "మరీ అంత స్పీడ్ పోకండి నాన్నా, నేను చేరి ఏడాదే కదా అయింది! నాకు

లోన్ ఎవరిస్తారు ఏ సాకుతోనైనా? ప్రావిడెంట్ ఫండ్‌లో ఏదయినా జతపడితే, అప్పుడేమనం అందులోంచి అప్పు తీసుకునేందుకు వీలు." వివరించాడు తండ్రికి. నిరాశగా చూసాడు సుందర్రామయ్య.

"అంతేనంటావా!"

"అంతే నంటావా?"

"అయినా మీకు అప్పు గురించి ఎందుకండీ ఆలోచన? ముందు మన చక్రవర్తికి పెళ్ళి చేసేస్తే సరిపోతుందిగా! ఆ కట్నం డబ్బుతో అమ్మాయి పెళ్ళి చేసెయ్యొచ్చు" మధ్యలో కల్పించుకొంటూ అంది రమణి.

"నీ సలహా చాలా బాగుంది పిన్నీ, కానీ అది సాధ్యంకాని పని."

"ఏం? ఎంచేత?" రోషంగా అడిగిందామె.

"ఎంచేతంటే, నా పెళ్ళి ఆల్‌రెడీ ఓ అమ్మాయితో కుదిరిపోయింది గనక. ఆ అమ్మాయినుంచి నేను కట్నం తీసుకోబోవటంలేదు గనక."

"అఁ...." నోరు తెరిచారు సుందర్రామయ్య, రమణీ....

"అవును నాన్నగారూ, నేను నెమ్మదిగా చెప్పాలనుకున్నాను. ఇప్పుడిలా అవసరం తోసుకు వచ్చింది. అందుకే చెప్పేశాను. ఆమె క్రిందటేడాది నాతోపాటూ అదే ఇన్‌స్టిట్యూట్‌లో టైపు నేర్చుకుంది. అక్కడే పరిచయం. మనవాళ్ళే! ఆమెకి తల్లిదండ్రులు లేరు. అన్నయ్య, వదినల దగ్గర వుంటోంది. అందుకే నేను కట్నం ఏమీ తీసుకోదల్చుకోలేదు. వాళ్ళూ ఏమీ వున్నవాళ్లు కారు."

"ఆహా! ఆదర్శం కాబోలు- తిండికి రికాణా లేకపోయినా, ఆదర్శాలకి లోటు లేదు ..." అక్కసుగా అంది రమణి.

"నోర్ముయ్....ఎవరికి తిండికి రికాణా లేదూ? నెలకి అయిదొందలు సంపాదిస్తున్నాను. నాకేం లోటులేదు. అయితే గియితే నీకే వుండాలి...."

"ఏమిట్రా ఆ వాగుడు? పిన్నిమీద అలాగేనా అరిచేది?" కల్పించుకున్నాడు సుందర్రామయ్య.

"ఆహా...పిన్నిని అనేసరికి చటుక్కున వెనకేసుకు వస్తున్నారు—మరి ఆవిడగారు నన్ను అన్నప్పుడు మీకు చీమ కుట్టలేదేం?" తండ్రి మీదకు వెళ్ళాడు చక్రవర్తి.

"నేను దాన్ని ఏమన్నా అనేదాకా నువ్వు ఆగావా?"

"సరే—ఆవిడ అన్నదానికి నేను జవాబు చెప్పాను. సరిపోయిందిగా!"

"ఛీ....ఇది యిల్లు కాదు – నరకం" విసురుగా అంటూ కంచం ముందునుంచి లేచి బయటకు పోబోయాడు. గోడ ఆసరాతో, సుందర్రామయ్య.

ఆయన్ని వదల్లేదు వాళ్ళిద్దరూ.

"విన్నారుగా మా అబ్బాయి ఆదర్శం? మరి కూతురి పెళ్ళికి ఏం ఏర్పాటు చూసుకుంటున్నారు?" నిలేసింది రమణి.

"నాన్నని రెచ్చకొట్టకు పిన్నీ...." అందామనుకుంది అంతా మౌనంగా, బాధగా చూస్తున్న సుమతి. కానీ ఆ ధోరణి తనమీదికి తిరుగుతుందని భయపడి వూరుకుంది. తమ్ముడికి చెప్పినా లాభం వుండదని ఆమెకి బాగా తెలుసు. నిద్రపోతున్న నాలుగేళ్ళ సవతిచెల్లెలి పక్కమీద తనూ కూర్చుండిపోయింది-వాళ్ళగొడడకి వాళ్లని వదిలి.

"పెళ్ళంటూ తలపెట్టాక, వీడు అప్పు తేలేదని ఆగిపోతానేమిటి? ఈ యిల్లు కాస్తా అమ్మిపారేస్తే, పెళ్లిఖర్చులు రాకపోవు" రోషంగా జవాబిచ్చాడు సుందర్రామయ్య.

"అఁ....అఁ... మీరదే ఆలోచన్లో వుంటారని నాకు తెల్సు. కొడుక్కి చదువు చెప్పించి, ఉద్యోగం వేయించుకున్నారు ఇహ యీ యిల్లు అమ్మి కూతురికి పెళ్ళి చేసుకోండి. ఆ తర్వాత నేనూ, నా కూతురూ వాళ్ళ యిళ్ళలో వూడిగాలు చేసుకు బతుకుతాం.'


"ఛీ నోర్ముయ్........ శని మాటలూ నువ్వూనూ! చెట్టంత కొడుకు సంపాదిస్తుర డగా నువ్వు వూడిగాలు చేయాల్సిన అవసం



"కర్కశంగా, గరుకుగాఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.





కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

మేమిటి?" సమర్థించ బోయాడు సుందరామయ్య.

"మీరే సమర్థించాలి యింక! దాయాదుల సోదరప్రేమా, సవతి కొడుకు తల్లిప్రేమా నమ్మ దగ్గవే! హుఁ.... ఇవాళే నోర్మూయ్యమన్న దరిద్రుడు రేపు నన్నూ, నా కూతుర్నీ చూస్తాడా...."

"అదిగో మళ్ళీ! నేను దరిద్రుణ్ణెందుకవుతాను? వస్తే నీకే వస్తుంది దరిద్రం. ఇంకొక్క మాట జారావంటే మర్యాద మిగల్దు...." అంటూ రమణిమీదికి వెళ్లాడు చక్రవర్తి.

"విన్నారా? విన్నారా? మర్యాద మిగల్దుట...." అంటే? ఏం చేస్తాడు? ఇప్పుడు మర్యాద నిలిపినట్టు మాట్లాడుతున్నాడు మహా! ఛీ.... ఈ దశకి వచ్చింది నా బతుకు...." రుద్ధ కంఠంతో అరిచింది.

"ఒరేయ్ చక్రీ, నువ్వు నోరుమూస్తావా? నన్ను ఎందులోనన్నా పడి చావమంటావా?" తండ్రి పెట్టిన కేకతో చక్రవర్తి కాస్త తగ్గి, గబగబ చొక్కా తొడుక్కుని వీధిలోకి వెళ్ళిపోయాడు. రమణి దొడ్లోకి వెళ్ళి, అంట్ల గిన్నెలమీద తన కోపమంతా ప్రదర్శించ సాగింది.

ం ం ం ం

రెండ్రోజులు గడిచాయి. భోజనం వేళకి యింటికి రావటం, వెంటనే వెళ్ళి పోవటం మళ్ళీ ఏ రాత్రికో ఇంటికివచ్చి పడుకోవటం తప్ప మిగతా వేళంతా బయటే గడుపుతున్నాడు చక్రవర్తి - ఇంట్లో ఎవర్తోనూ మాటగా కూడా లేవు.

. రమణి హృదయం కోపంతో ఉడికిపోతోంది.

'వీడు నెమ్మదిగా యింటి బాధ్యతనుంచి తప్పుకు పోతాడింక. ఆ అమ్మాయి నెవర్నో చేసుకు వేరు కాపురం పెట్టేస్తాడు. తర్వాత తమ గతి ఏమిటి? అవిటి మొగుడితో, నాలుగేళ్ళ పసివాడితో తను ఏ పాట్లుపడనుంది? ఈ యిల్లు కూడా అమ్మేసి సుమతి పెళ్ళిచేసి పంపేస్తాడు తన మొగుడు. వుండటానికి గూడు కూడా లేకుండా తాము ఏ చెట్లి కింద చేరనున్నారు?

ఇదంతా సాగటానికి వీల్లేదు. తను ఏదో ఒకటి చెయ్యాలి...."

తీవ్రంగా ఆలోచిస్తున్న రమణికి నెల రోజుల క్రితం జీతాలనాడు చక్రవర్తి సుందరామయ్యతో చెప్పిన మాటలు గుర్తుకి వచ్చాయి.

"పది రూపాయలు తక్కువ వచ్చాయేం?" అని అడిగాడు. సుందరామయ్య. కొడుకు తెచ్చి యిచ్చిన జీతం అందుకుంటూ,

"మా ఆఫీస్‌లో ఈ నెలనించీ ఓ క్రొత్త స్కీం అమలులోకి వచ్చింది. మొత్తం పదిహేను వందలమంది ఉద్యోగులు వున్నాం. ఒకొక్కరూ పది రూపాయలు చొప్పున మొత్తం పదిహేను వేలు...."

చక్రవర్తి వివరిస్తుండగా వింది రమణి అప్పుడు మాత్రం పనీపాటా లేని దేశోద్ధరణ- అని విసుక్కుంది. అదీ యిప్పుడామెకి కల్పతరువులా అనిపిస్తోంది.

ఒక్కసారి ఆమె మనసు ద్వంద్వ భావాలతో అతలాకుతలమై పోయింది.

"ఆ పని తను చెయ్యగలదా?"


"ఏం చేస్తే? వాడెలాగూ ఇహ యీ యింటి మొహం చూడడు. చేయి జారి పోకముందే తన ఆలోచనని అమలు జరిపేస్తే, యీ యిల్లు తమకి మిగుల్తుంది. సుమతి అత్తవారింటికి వెళ్ళిపోతుంది. పొలంమీద వచ్చే నాలుగు గింజల్తో తమ కాలం జరిగిపోతూ వుంటుంది."

రానురాను తన ఆలోచన సరయినదిగా నే తోచింది రమణికి. ఆమె కళ్ళముందు పదిహేనువేలు నర్తించటం మొదలెట్టాయి. పథకం ఆలోచించసాగింది తీవ్రంగా.

ం ం ం

"అనటమయితే అనేశానుగానీ — మా అక్క మొహం చూస్తే జాలి వేస్తోంది సంధ్యా!"

"అవును మరి. నీకయితే ఓ అవుట్ లెట్



అంటూ ఏర్పడిందిగానీ, ఆమెకి పెళ్ళయితే తప్ప ఆ యిల్లు, మీపిన్ని పేర వదిలే దారి లేదుగా!"

"మంచి అవకాశం. ఈ సంబంధం అయిపోతే అక్కయ్య సుఖపడుతుంది. లేకపోతే మరో సంబంధం యింత చవకలో కుదరటం కష్టం...."

"నీకు ఎక్కువ తొందరగా వున్నట్టుందే మీ అక్కకన్నా?" చిలిపిగా అంది సంధ్య.

"అవును నీ నుంచి వచ్చిన అలవాటే ఆ తొందర." నవ్వాడు చక్రవర్తి.

ఆ ఫామిలీ రూం'లో వాళ్ళిద్దరే వున్నారు. సర్వర్ వచ్చి, వాళ్లు కబుర్లు నంచుకుంటుండటం చూసి వెళ్ళిపోయాడు.

"ప్రాబ్లం యీజ్ సీరియస్. ఏం చెయ్యాలో తెలియట్లేదు"

"నేనో సలహా యివ్వనా?" అడిగింది సంధ్య.

"ఊఁ..."

"మా అన్నయ్యని అడుగు డబ్బు సర్దగలడేమో—రెండు, మూడు వేలనాదా"

"ఛ....కట్నం అడుగుతున్నా ననుకుంటాడు."

"అలా ఎందుకనుకుంటాడు? నేను ఉద్యోగంకోసం ప్రయత్నిస్తూనే వున్నానుగా. నెమ్మదిగా తీర్చేద్దాం—అది అప్పు అనుకుని!"

రెండు నిమిషాలు ఆలోచించాడు చక్రవర్తి.

"మరి యింకా రెండువేలన్నా కావల్సి రావచ్చు... "

"నా గొలుసు, గాజులు అమ్మేద్దాం"

"సంధ్యా...." బాధగా అరిచాడు చక్రవర్తి. వెంటనే సిగ్గుపడి, తలుపు వంక చూశాడు. సర్వర్ వచ్చాడు.

"రెండు దోసె....ఆనియన్" చెప్పాడు చక్రవర్తి-గొంతు సర్దుకుని. సర్వర్ వెళ్ళిపోయాడు.

"ఇంకా పెళ్ళికూడా కాలేదు. నేను చేయించవల్సింది పోయి, నీ నగలు అమ్ముకురానా?"

"డోంట్ బి సెంటిమెంటల్ చక్రీ—





ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ   ముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్య

పంచాయతీరాజ్ సంస్థలు-గ్రామస్వరాజ్యం

పల్లె ప్రజల భాగ్యోన్నతికి పంచాయతీరాజ్య సంస్థ ఈ వికాస కార్యక్రమాల ద్వారా, బాపూజీ, టాగూరు, నెహ్రూ, ప్రకాశం వంటి నాయకులు కలలుగన్న గ్రామరాజ్య స్థాపనకై అంకితమై కృషి చేస్తున్నాయి

పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో అభ్యుదయ పథకాలు:

జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం

ఈ కార్యక్రమం క్రింద 1980—81 వరకు స్కూలు బిల్డింగులు, బలహీన వర్గాల ఇళ్లు, రోడ్లు మరియు చిన్నతరహా సాగునీరుదలకు రు 40-55 కోట్లు వెచ్చించడమైనది ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 200 కోట్లు ఈ కార్యక్రమం క్రింద ఖర్చు చేయడానికి గ్రామీణ ఉపాధి కల్పనకు నిర్దేశించడమైనది

గ్రామాలకు మంచినీటి సరఫరా

గ్రామాలలో మంచినీటి సరఫరా సౌకర్యాలు కల్పించడానికి గత ప్రణాళికలలో రు 63 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది 1980-81 లో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్న 14 జిల్లాలలో 17 717 బోరింగ్ బావులను త్రవ్వడానికి రు 22 62 కోట్లు ఖర్చు చేసారు 1981-82 సంవత్సరంలో బోరింగ్ బావుల కార్యక్రమం నిమిత్తం రు 6 కోట్లు, చిన్నపాటి, ఖారీ పి డబ్ల్యు డి పథకాల నిమిత్తం మరో 10 కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదించారు

6 జిల్లాలలో నాగార్జున సాగర్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడానికి విలుగా రు 1 55 కోట్ల ఖర్చుతో కూడిన కార్యక్రమాన్ని మంజూరు చేసారు 1982 మార్చి ఆఖరునాటికి ఈ పథకం అమలు పూర్తవుతుంది తద్వారా 171 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తారు

గ్రామీణ వైద్య సహాయం

రాష్ట్రమంతటా 420 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 156 ఆయుర్వేద చికిత్సాలయాలు, 5 హోమియోపతి చికిత్సాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

మధ్యాహ్న భోజన కార్యక్రమం

రాష్ట్రంలో సేవాసంస్థల సహాయంతో అధిక సంఖ్యలో పాఠశాల బాలబాలికలకు ఈ పథకం వర్తింపచేయాలని ప్రతిపాదించారు.

గ్రామాభ్యుదయానికి నూతన వనరులు

అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా 12 కోట్ల రూపాయలు ఇప్పటికే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించింది.

పంచాయతీరాజ్య సంస్థల ఎన్నికలు

యావద్భారతావనిలోనే తొలిసారిగా పంచాయతీరాజ్య సంస్థలలో రిజర్వేషన్లు పదవులకు ప్రజలనుంచి నేరుగా ఎన్నుకునే పద్ధతిని సాధారణ ఎన్నికల మాదిరిగా ఎన్నికలు జరిపించడం జరిగింది. షెడ్యూలు కులాల వారికి, షెడ్యూలు తెగల వారికి, మహిళలకు రిజర్వేషన్లు 44.5% మేరకు సర్పంచ్ పదవులకు, సమితి స్థాయిలలో షెడ్యూల్డు కులాలకు 44, మరియు షెడ్యూల్డు తెగలకు 36, జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులకు 3, షెడ్యూలు కులాలకు, 1 షెడ్యూలు తెగకు కేటాయించడమైనది.

వయో పరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించుట ద్వారా నుండి 45 లక్షల యువతీ యువకులకు అదనంగా ఓటుహక్కును వినియోగించుకొనే అవకాశం కల్పించబడింది.

ఏకగ్రీవ ఎన్నికలు బహుమతి పథకాన్ని ప్రవేశపెట్టిన ఫలితంగా 6260 గ్రామ పంచాయతీలు, 12 సమితులు, ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకొన్నాయి. దీనివల్ల బహుమతులకు ప్రభుత్వం 3 కోట్ల 25 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నది.

ప్రశాంతంగా, క్రమశిక్షణతో నడుపబడిన ఈ ఎన్నికలు ఎంతో హర్షింపదగినవి.

పాలనా వ్యవస్థ

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అధీనంలోకి అనేక అభివృద్ధి శాఖలను తేవడంద్వారా కొత్తగా ఎన్నికైన ఈ సంస్థల కార్యపరిధిని విస్తరింపజేస్తారు. ప్రధాన మంత్రి 20 సూత్రాల కార్యక్రమం, కీ. శే. శ్రీ సంజయ్ గాంధీ 5 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగా అమలు జరపడానికి వీలుగా జిల్లా స్థాయిలో ఈ శాఖలకు ఈ సంస్థల సలహాలు, ఆదేశాలు లభిస్తాయి.

బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై సాంఘిక, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పంచాయతీ రాజ్య సంస్థలు సహకరిస్తున్న ప్రజా సంక్షేమమే పంచాయతీ రాజ్య సంస్థల పవిత్ర లక్ష్యం. ఆ లక్ష్యసాధనకు ప్రభుత్వం తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నది పంచాయతీరాజ్య సంస్థలు, ప్రభుత్వం పూర్ణ స్వరాజ్య స్థాపనకై నిరంతరంగా కృషి చేస్తున్నాయి. ప్రజల సహకారం వీటికి కొండంత బలం.

సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము
39/DIPR No. 1245/Advt. 1/C3/81

అవసరం అలాంటిది. పోనీ, మా అన్నయ్య అప్పు తీరేక, నా జీతం మిగుల్తుందిగా– దాంతో నా అప్పూ తీర్చేయ్....."

"నవ్వులాట కాదు"

"అవును. నవ్వులాట కాదు. మనకి వెంటనే పెళ్ళి కావటం కూడా ముఖ్యమే. అందుకోసం అన్నయ్యదగ్గర అప్పుచేసినా తప్పులేదు. అదీ ఓ మంచి పనికోసం."

ఉల్లిదోశలు రావటంతో మాటలు ఆపింది సంధ్య.

సర్వరు నిష్క్రమించగానే ఓ ముక్క తుంపి చక్రవర్తి నోటికి అందించింది.

కాఫీలు తాగి బయటకు రాగానే అన్నాడు చక్రవర్తి-

"నాకు చాలా సంతోషంగా వుంది యిప్పుడు-నీ సహాయంతో అక్కపెళ్ళి జరిగి పోతుందనిపిస్తే! నాన్న ఆ యిల్లు అమ్మే అవసరం లేదని తల్చుకుంటే...."

"ఇల్లు అమ్మటం ఏమాత్రం మంచి పని కాదు. ఈ రోజుల్లో మనలాటివాళ్ళకి ఇల్లు కట్టుకోవటం అంత తేలికపని కాదు. స్థలాలే కొనలేకుండా ఉన్నాం. ఉన్న యిల్లు పోగొట్టుకుంటే, తర్వాత పశ్చాత్తాప పడవల్సి వస్తుంది" సంధ్య అంది.

"అయామ్ లక్కీ"

"ఏం"

"నిన్ను భార్యగా పొందుతున్నందుకు. ఓకె....యివాళ మనం ఏదన్నా పిక్చర్‌కి వెళ్దాం. సైమొంది ఫస్టుషోకి"

"ఇంట్లో చెప్పలేదు,"

"ఇద్దరం కలిసే వెళ్ళామని తెల్సుగా! నేను నిన్ను దింపి వెళ్తాలే – సినిమా అయిన తర్వాత !"

"దగ్గర్లోవున్న థియేటర్లో పాత సినిమా ఆడుతోంది. బాబీ !"

సినిమా కాగానే రిక్షాలో సంధ్యని దింపి, యిల్లు చేరుకున్నాడు చక్రవర్తి.

సుందర్రామయ్య నిద్రపోతున్నాడు. వెంటనే లేపి, అక్కయ్య పెళ్ళికి డబ్బు సర్దుతానని చెప్పాలని పించింది అతనికి. ఉత్సాహం ఆపుకున్నాడు.

రమణి ఏదో పత్రిక చదువుతూ యింకా మేలుకునే వుంది. ఆమెతో చెప్పాలనిపించింది. చెప్పబుద్ధి కాలేదు. మౌనంగా వంటింట్లోకి నడిచాడు. కంచం పెట్టుకోగానే వచ్చింది రమణి.

"నేను వడ్డిస్తాను."

"ఏం యివాళ అంత దయ?" వ్యంగ్యంగా అన్నాడు.

"వడ్డించ కూడదా ?"

"అక్కర్లేదు."

రమణి చిన్న బుచ్చుకొని వంట గదిలోంచి వచ్చేసింది. చక్రవర్తి తనే వడ్డించుకుని భోజనం ముగించాడు.

లేచి తన గదిలోకి నడిచాడు. రమణి వంటగదిలోకి వెళ్ళి, కంచం తీసేసి, ఖాళీ అయిన గిన్నెలవంక తృప్తిగా చూసి మోరిలో పడేసింది వాటన్నిటినీ.

పక్కమీద వాలిన చక్రవర్తి ఆలోచనల్తో కొంతసేపు గడిపి కళ్ళు మూసుకున్నాడు.

o o o

తెల్లగా తెల్లవారి, ఏడు గంటలవుతున్నా చక్రవర్తికి మెళుకువ రాలేదు. అతడిని లేపుదామని వెళ్ళిన సుమతి రెండు సార్లు పిలిచి, భుజాలు పట్టి కుదిపి అతడు పిలుపు కందనంత దూరం వెళ్ళిపోయేడని గ్రహించి "చక్రీ" అంటూ భూమి దద్దరిల్లేలా కేక పెట్టింది.

"ఏమయిందమ్మా" అంటూ యీడ్చుకుంటూ వచ్చాడు సుందర్రామయ్య-అతని వెనకే రమణి,

విషయం క్షణాల మీద వీధంతా పాకిపోయింది. ఆఫీసుకికూడా వార్త పాకిపోయింది.

"ఏమయింది? ఎలా పోయాడు?" అంటూ అడుగుతున్నారు అందరూ

"రాత్రి రాగానే గుండెనొప్పిగా వుందన్నాడండీ - డాక్టర్ని పిలిపిస్తానన్నాను. ఫర్లేదు—ఏవో మాత్రలు వేసుకుంటున్నానన్నాడు. వేసుకుని పడుకుంటే, తగ్గిపోయిందనుకున్నాను... తెల్లారేసరికి.." రమణి వివరిస్తోంది — మధ్యమధ్య కన్నీళ్లు కారుస్తూ-అందరికీ!!

మధ్యాహ్నం వేళకి, ఆఫీసునుంచి మనుషులు వచ్చారు. వాళ్లనిచూడగానే రమణి కళ్లు మెరిశాయి.

సుందర్రామయ్యగారి పక్కన కూల ఒడ్డారు వాళ్ళు.

"నిన్నకూడా ఆఫీసుకి వచ్చిన మిత్రుడు . యివాళ మాయమైపోతాడనుకోలేదు మేం!.. ."

"మీకు తెల్సేవుంటుంది. మా ఆఫీసులో కొత్తగా స్కీం ప్రారంభించాము. ఇలాటి అన్యాయం సంభవించిన కుటుంబాన్ని ఆదుకునేందుకే ఒకొక్కరం పది రూపాయలు వేసుకుని పదిహేనువెలు ఆ కుటుంబానికిస్తాం. ముందుగా యీ వెయ్యి వుంచండి. మిగతాది వారం, పది రోజుల్లో వస్తుంది.

వెధవడబ్బు మనిషిని బతికించలేదుగానీ-డబ్బులేందే ఏ మనిషీ బతకలేడుకదా!"

○ ○ ○

పాము కాటు వేస్తుంది. ఆ కాటు గుర్తులు శరీరంమీద కనబడేలా స్పష్టంగా వేస్తుంది! పాముకాటుకి విరుగుడూ వుంది.

మనిషీ కాటు వేస్తాడు. కానీ ఆ కాటు గుర్తులు తెలియకుండా జాగ్రత్తపడే తెలివితేటలు అతనికున్నాయి! మనిషి కాటుకి విరుగుడు లేదు!!

నగ్న సమాజ సౌందర్యం అంచులకు నగిషీలు చెక్కిన...


[కిటికీకన్ను-కవితా సంపుటి-శీలా వీర్రాజు : ప్రతులకు : వికాస్ అడ్వర్ టైజర్స్, రాజమొహల్లా రోడ్, హైదరాబాదు]

వచన కవితా వ్యవసాయం అభివృద్ధికి కథా కవితల్లు రావలసిన అవసరం ఉందన్న కుందుర్తి ఉద్యమస్ఫూర్తికి లక్ష్యంగా కొన్ని వచనకథా కవితా సంకలనాలను మునుపు వెలువరించిన శ్రీ శీలా వీర్రాజు మొదటిసారిగా తన ఖండ కవితలను 'కిటికీ కన్ను'గా సమాజ నగ్న సౌందర్యం అంచులకు నగిషీలు చెక్కుతూ వెలువరించారు.

"నీ రాతలకి తలా ఓ భాష్యం చెప్పి నీకు తెలిని అర్థాల్ని మే మే విప్పి — ఎత్తయిన పీఠం మీద నిన్ను కూర్చోపెడ్తే— మమ్మల్ని చూసి నవ్వుకో వచ్చుని — మా తెలివి తక్కువ తనాన్ని-నిచ్చెనగా వాడుకో వచ్చుని తెలివిగా ఆలోచించకు" అంటూ "ఆధునికత పేరుతో అబ్‌స్ట్రాక్ట్ పోయం కక్కుకుని దానికి తలకిందుల పేరొకటి తగిలించే" కవుల కవిత్వ ధోరణిని నిరసిస్తూ "మాకు కావలసింది — మాటల గారడీలు లేని - మార్మిక భావాల ముసుగులు తొడగని - నిరాడంబర కవితల నిజాయితీ కవులు మాకు కావలసింది — మమ్మల్ని వాడుకుని మమ్మల్ని ఆదుకునే వాళ్ళు" అంటూ అలా సామాన్యుల గుండెల్లోకి కవి పోవాలి అన్న ఆకాంక్షను వెల్లడించాడు.

"రైలు తాడును సర్రున లాగితే— కిటికీ అవతల - బొంగరంలా తిరుగుతోంది నేల ... ఈ కిటికీ కంట్లోంచి చూస్తే.... అన్నిట్లోనూ చైతన్యమే కనిపిస్తుంది.... రైలు ఆగితే మాత్రం- మళ్ళీ కిటికీ అవతల ఫ్రీజ్‌షాట్...." అంటూ "స్తబ్దుగా వుంచకుండా — నిత్యం మనసుని కదిలిస్తేనే— కళ్ళముందు ప్రతి వస్తువులోనూ చైతన్యం స్పందిస్తుంది - లేకుంటే - ప్రతి దృశ్యమూ స్తంభిస్తుంది." అని కిటికీ కన్నుని స్పందించే మనస్సుకు ప్రతికగా నిలిపాడు కవి.

53 పేజీల కిటికీ కన్ను లోని ప్రతిపుటా 'చివరివరకు' 'అర్థవంతమైన బతుకు కోసం' 'ఒంటి బట్ట' 'స్పృహ' కూడా లేకుండా 'బలవంతుడి రాజకీయం' ను 'తులాదండం' తో 'ప్రశ్న' జేస్తూ 'ఆకలి నేర్పిన పోరాటంతో' ఉద్దేశించి 'లక్ష్య సాధనలో' 'వెలుగూ వేడీ' తో సాగిపోయేవారి పక్షాన నిలబడి కనిపిస్తాయి,



సూపర్ రిన్‌తో
తళతళలాడే తెలుపు



మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు



మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం— క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.

దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే రుజువు చేసుకోండి!





సూపర్ రిన్‌తో
తెలుపు చేసే శక్తి ఎక్కువ

సరిహద్దులు

హిందూ మహాసముద్రం
హిమాలయ పర్వతాలు
నా మాతృ భూమికి
సరిహద్దులు కావు
నా దేశపు నిరుద్యోగ వ్యవస్థకి
దారిద్ర్యపు అవస్థకి సరిహద్దులు!

కొల్లూరి

తాము చిన్నప్పుడెప్పుడో ఎక్కికూచుని కథలు చెప్పుకున్న ఓ రాయే కాలక్రమాన ఊళ్ళో దేవుడిగా వెలిసిన కథనం 'మళ్ళీ వస్తాను'కవిత. కవి కథకుడు కూడాకావడం వలన ఇది చక్కని చిన్న కథలాకూడా వుంది. 'నువ్వెవరో నాకు తెలుసు — నిన్ను నమ్ముకున్నవాళ్ళ బతుకులు తెలుసు- నీ లోపల దాగిన రూపాలు - నీ చుట్టూ అల్లిన అబద్ధాలు, మోసాలు - అన్నీ నాకు తెలుసు' మళ్ళీ ఓ రోజు వచ్చి 'చిన్నప్పటి ఆ బొమ్మల్ని మళ్ళీ నీ మీద గీస్తాను- సుద్ద ముక్కతో నైనా సింధూరంతో నైనా' అని ఆ రాతిని హెచ్చరిస్తాడు చివర్లో.

కార్మికుడిని, కష్ట జీవిని, ఉగ్రవాది అరి కాలిని చూసి ఓ కవితలో అంటాడు కదా—

'చెట్లకే కాదు చేతులకూ కాయలు
కాస్తాయి
పొదలకే కాదు పాదాలకూ పూలు
పూస్తాయి

అప్పుడప్పుడు పత్రికల్లో మనం చూసే లక్ష రూపాయల కట్టని రహస్యంగా- హుండీలో వేసే వాళ్ళ వార్తను విని చెబుతాడు కదా—

'ధైర్యం ఉంటే పాతిక పేద కుటుంబాల చిరునామాలు సేకరించి - అజ్ఞాత వ్యక్తిగా ఎం. ఓ వెయ్యి.... లేకుంటే— హుండీలో కాకుండా ఏ చెత్త కుండీలోనో పడేసెయ్యి.... ఒక కళేబరం మనిషిగా మారడం కనిపిస్తుంది' అని.

సమాజంయొక్క నగ్నత్వాన్ని విభిన్న కోణాల్లో చూపే ఈ కవితా సంపుటి నిసర్గ సౌందర్యంతో తీర్చి దిద్దబడింది. ప్రతి పుటా కవి చేతిరాతలోనే అచ్చయింది. అట్టమీద అందమైన బట్టకట్టుకుని పుస్తకం స్వయంగా కవి చేతుల మీదుగానే బైండ్ అయ్యింది కూడా. మరి కవితలను, కవి శ్రమలను గుర్తించి నప్పుడు సంకలనం వెల 5 రూపాయలని గుర్తు చేస్తే నష్ట మే లేదుగా !

'సుధామ'

నవలలకు, కథలకు, మినీలకు, గేయాలకు, కార్టూన్లకు

చిరు గమనిక :

మీ రచనల బరువును చూసుకుని మరీ పంపించండి-పోస్టేజి బేరింగు డ్యూలఇబ్బందివుండదుఉభయులకూ! పోస్టేజి జత పరచని రచనలు తిప్పి పంపే విషయంలో మా పూచీ లేదు సుమా! రిజిష్టర్డు పోస్టులో వచ్చిన రచనలకే బాధ్యులం - మీ రచనలు, ఉత్తరాలూ 'ఎడిటర్' పేరనే రాసి పంపండేం.

కొడవంటి కాశీపతిరావు

మినీ కథ

దేవుళ్ళారా బ్రతకండి!

నేనా స్కూలుకు కొత్త హెడ్మాష్టరుగా వచ్చి చేరిన మరుక్షణంనుండి నాగుండెలు గుబగుబలాడ్డం మొదలెట్టేయి. తలెత్తి మీదికి చూడాలంటే భయం. తీరిగ్గా గోడ కానుకుని కూర్చోవాలంటే భయం. నడుం మీద చెయ్యేసుకుని స్తంభంమీద చెయ్యి పెట్టి హెడ్మాస్టరి పోజు కొట్టాలంటే భయం. అంతెందుకు తలుపులుతీసి లోపలికి అడుగు పెట్టాలంటే భయం భయం.

భక్తులు క్షణంస్పైనా దేవుణ్ణి ఏమరుస్తారేమోగాని మా పాఠశాల 'భవనం' మాత్రం పంచభూతాలకీ ఎప్పుడూ తృణమో పణమో అన్నట్టుగా పెంకో పెచ్చో రాలుస్తూ ఉడతాభక్తిని చూపుతూ ఉంటుంది.

గట్టుమీద వుండివుంటే నేనూ చిన్న చూపు చూసివుండేవాణ్ణే! లేదూ అటువంటి పాఠశాలల గురించి పట్టించుకోనందుకు మునిసిపాలిటీని విమర్శించేవాణ్ణి. వ్యాపారదృష్టితో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాన్ని పరిహాసేసేవాణ్ణి. అటువంటి దరిద్రగొట్టు స్కూల్లో దీనమైన మొహాలు పెట్టుకుని పాఠాలు చెప్పుకుంటున్న మేస్టర్లనీ, పాఠాలు వింటున్న పిల్లల్నీ చూసి నోటికి చెయ్యడ్డం పెట్టుకుని వెక్కిరించేవాణ్ణేమో!

కాని అటువంటి పాఠశాలకి నేను ప్రధానోపాధ్యాయుణ్ణి!

విమర్శలూ, వెటకారాలూ అనవసరం. కారణాలూ, పరిస్థితులూ అప్రస్తుతం. ఇప్పుడు నేను తీసుకోవలసిన చర్య ఏమిటి అని ఆలోచించాను.

వెంటనే మునిసిపల్ కమీషనరుగారికొక అర్జీ పెట్టాను. మామూలుగా కాదు. బాజా భజంత్రీలతోకూడా. అంటే వార్డులోని ప్రముఖుల సంతకాలు సేకరించి మరీనూ-

వెంటనే ఈ పాఠశాలను పునాదుల్తో సహా పడగొట్టించవలసినదనిన్నూ, పాఠశాలకు మరో స్థలం చూపించవలసినదనిన్నూ లేనిపక్షంలో ముక్కుపచ్చలారని పసిపాపల ప్రాణాలకు ముప్పు వాటిల్లగలదనిన్నూ" దాఖలుపరిచేను.

ఏ షాపింగు కాంప్లెక్సో, మరో రోడ్ల టెండర్లో అయితే నిత్యపంట! ఇటువంటి పాఠశాలల గూర్చి పట్టించుకుంటే ఏమొస్తుంది-బూడిద!

అంచేత సహజంగానే ఆ అర్జీని గూర్చి పట్టించుకోలేదు. కాని నేను హెడ్మాస్టర్నే. చూసిచూసి విసిగి విసిగి "పాఠశాల మార్చక పోతే మానేరు" కాస్త చూరు నిలబడే పాటి రిపేర్లన్నా చేయండి దేవుళ్ళారా" అంటూ మరో అర్జీ దాఖలు చేసేను. ఉత్తి అర్జీ మాత్రమే కాకుండా ఈసారి పెర్సనల్‌గా శ్రీ మునిసిపల్ కమీషనరువారినీ, ఇంజనీరు మహాశయులనీ పదేపదే కలుసుకుని పరిస్థితులు విన్నవించుకున్నాను.

అర్జీ ఒక్కటే అయితే బుట్టదాఖలయ్యిందేది. మాటిమాటికి నా ముఖం కనపడ్డంతో 'పీడేమిటి పట్టుకుని వదల్దు' అనుకున్నారో ఏమో-రిపేర్ల నిమిత్తము

పదివేల రూప్యములు మంజూరైనట్టూ, సదరు రిపేర్లు జరుగుటకు వీలుగా ప్రధానో పాధ్యాయుని సహాకరించవలసిందిగా కోరుతూనూ తాఖీదు వచ్చింది.

ఖారం దిగిపోయింది!

కొండెక్కినంత సంబరపడ్డాను.

వెనకప్రక్కనున్న ఖాళీ జాగాలో ఎలానో పిప్పు పద్ధతిద్వారా స్కూలుపని కంతరాయం లేకుండా ఏర్పాటు చేశాను.

నెల్లాళ్ళు గడిచేసరికి ముసలి హీరోగారు జీన్స్ వేసుకుని ఎవర్‌గ్రీన్ హీరో అనిపించుకున్నట్టుగా తయారైపోయింది మా స్కూలు.

పాఠశాల యథాప్రకారం పాత టైమింగ్స్ ననుసరించి మర్నాటి నుండి పని చేస్తుందని సర్క్యులర్ కూడా జారీచేసేను.

మర్నాడు ధీమాగా స్కూలుకు వెళ్లును కదా-గునపాలూ, పారలూ, తట్టల్తో పక్షై అరవై మంది స్కూలు మీద దండెత్తినట్టుగా మూగివున్నారు. "ఏమిటి తగువు, ఏవిటి విషయం" అని గాభరాపడుతూ అడిగేను.

"మరేంలేదు మేస్టారూ.... మీరు మొదట పెట్టుకున్న అర్జీ ఇప్పుడు మంజూరైంది. ఇప్పుడు పడగొట్టించెయ్యమని ఆర్డర్సు వచ్చేయి...." అంటూ ఆర్డరు కాపీని నా చేతిలో పెట్టేడు ఇంజనీరింగు సూపర్‌వైజరు! ■

పతితపతి ఆంతరంగికం!

నా నెత్తిమీది ఆకాశం నాపై కూలుతున్నది.
నేను కూర్చున్న చావ కింద నీరు చేరుతున్నది
నా నెక్‌టై నాకే ఉరిగా పరిణమిస్తున్నది
నా కొత్త బూటూ
నన్ను కరుస్తున్నది
నా సూటు నన్నే తినేస్తున్నది
నా చెయ్యే నా నేమ్ ప్లేట్‌కు నిప్పంటిస్తున్నది
నా రేజరే నా మీసాన్ని సగానికి తినేస్తున్నది
నేను చేపట్టిన నిలువుటద్దం
నా ముఖాన్ని అష్ట వంకరలతో చిత్రిస్తున్నది
నా అర్థభాగమే అనర్థానికి పాల్పడుతున్నది
నా పిల్లలకు నా పోలికలు రాలేదు!

సూర్య ప్రకాశ్

సీరియల్

సౌభాగ్యలత

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రామశాస్త్రి

జ రి గి న క థ

(శారద పూరెళ్ళిపోయింది శ్రీమంత్. వకుళల దగ్గర ఉండాలని కోరుతూ.... ఎడ ఎడంగా బతుకుతున్న ఈ దంపతులని చూసి ఆదామసి వచ్చిన శశిరేఖ వెళ్ళాలనిపించి ఈర్ష్యపడడం. శ్రీమంత్ సుఖాన్ని స్వాతేడ పరుషంగా మాట్లాడం.. శ్రీమంత్ గారితో శశిరేఖ వెళ్ళిపోయింది. ఆ తరువాత పార్టీ ఇచ్చారు ఆఫీసు మిత్రులు శ్రీమంత్ వకుళలకి.. కలిసి మెలిసి వున్నట్టు చక్కగా నటించారిద్దరూ....)

— చ ద వ ం డి క —

తాళి జేరుతూనే వకుళ, శ్రీమంత్ వరండాలోనికి వారు వెళ్ళిపోయారు. ఒకరి మొగం ఒకరు చూడడానికే సిగ్గుపోతున్నారు.

ఈ అభినయం ఎంత కాలం?

ఆ జంటలంతా అంత హాయిగ ఎలా వున్నారు? హాస ప్రతిహాసాలతో, చలాకీ ఛలోక్తులతో తృళ్ళిపడుతున్నారు, మిథునలాడే పరువాన్ని తిరగరాని ప్రతిజ్ఞాన్ని సార్థకం చేసుకుంటున్నారు "భర్త కొరకే భార్య. భార్య కొరకే భర్త" అన్నట్లున్నాయి అన్యోన్యత తొణికిసలాడుతూన్న వారి ప్రవర్తనలు.

మరి మేము చేసిన పాపమేమిటి? మా బ్రతుకులెందుకు నిస్సారంగా నీరసంగా వున్నాయి?

రేయి అంతా నిదుర లేమితో, అశాంతితో బాధపడి ఏ తెల్లవారు జామునో నిద్రపోయిన ఆ యిరువురికీ వెంటనే మెలకువ వచ్చేసింది

ఎవరో తలుపులు బాదుతున్నారు.

శ్రీమంత్ గబగబా లేచి తలుపు తెరచే సరికి, కోటయ్య అప్పటికే వీధి తలుపులు తెరచి ఇటు వచ్చాడు.

"మాకు బాబూ ఎవరో వచ్చారు" అంటూ అప్రయత్నంగా లోనికి చూచిన కోటయ్య హృదయం ఒక్కసారిగా గతి తప్పింది.

శ్రీమంత్ గది ప్రక్కగది తలుపు తెరచుకొని వస్తోంది వకుళ, తల సవరించుకుంటూ.

కుమారుని వదనంపై నిలచిపోయిన కోటయ్య చూపులతో అనేక ప్రశ్నలు, మరెంతో బాధ స్పష్టంగా ద్యోతకమైనాయి.

శ్రీమంత్ అపరాధివలె తల వాల్చుకున్నాడు.

"శ్రీమంత్! సారీ ఫర్ ది డిస్ట్రిబెన్స్"

అటు చూచాడు శ్రీమంత్. సహోద్యోగి శర్మ!

"ఓ! శర్మాజీ! గుడ్ మార్నింగ్!" నవ్వలేక నవ్వుతూ అటు నడిచాడు శ్రీమంత్.

"ఇదిగో మీ పెండ్లి కానుక!"

వీధి దెసగా చేయి చూపాడు శర్మ.

ట్రక్ నుండి దింపుతున్నారు బీర్వాను.

"రాత్రి ప్రొద్దు పోయేవరకూ వుంచేశాం; మరలా ఇంత ఉదయమే లేపేశాను. క్షమించు."

"నో మెన్షన్," శ్రీమంత్ శర్మ చేయినొక్కి వదిలాడు.

"కూర్చోండి, నిలబడే వున్నారేమిటి?" అంటూ ప్రవేశించిన వకుళ, ముందుగా వరండాలో కూర్చున్న మామగారికి కాఫీ ఇచ్చి ఇచ్చింది, అప్పుడు శర్మకూ, భర్తకూ యిచ్చింది.

"థాంక్స్, ఇంత ఉదయం, ఇంత త్వరగా తయారు చేశారు. ప్రశంసించవలసిందే," అన్నాడు శర్మ

"చూడండీ, బీరువా నచ్చిందా?" అన్నాడు మరలా, వకుళ చిరుహాసంతో జవాబిచ్చింది.

"థాంక్స్ చాలా బాగున్నది కానీ, మీరు కూర్చోండి, నిలబడే మాటలాడుతున్నారు."

నవ్వేశాడు శర్మ.

"చూశావా శ్రీమంత్, నువ్వు కూర్చో మన్నావా? మా మరదలు ఎంత మర్యాదస్థురాలో చూడు!"


శ్రీమంత్ వకుళ దెస ప్రసన్న వదనంతో చూచాడు,

"వకుళా! ఆ అల్మైరా ప గదిలో పెట్టాలో చెప్పు వాళ్ళకు," అన్నాడు.

అతడు మాటలాడిన ఆ రెండు మాటలకే ఎంతగానో ముకిసి పోయింది వకుళ లోలోన.

ఆ పని అయిన తర్వాత పది నిముషాలకు అంకరికి ఉపాహారాలతో ప్రవేశించిన వకుళను శ్రీమంత్ ప్రశంసా పూర్వకంగా చూచాడు.

"నాకు తెలుసు, ఇందుకే నన్ను మీరు కూర్చో మన్నారు, పక్కా హిందూ గృహిణి—అతిథి సత్కారాలకు లోపం రానీయరు! అదృష్ట వంతుడవు శ్రీమంత్-ఇంతగా ఇంటి బాధ్యత పట్టించుకొనే ఇల్లాళ్ళెంత మంది ఈ రోజుల్లో? అసలు వేకువనే లేవడానికే బాధపడి పోతున్నారు. ఇదిగో-నా కివాళ సిటీ మార్కెట్‌కు వెళ్ళి ఆఫీస్ సామానంతా కొనవలసిన పని వున్నది, ట్రక్‌లోడ్ సామాను తిరిగి తిరిగి కొనడంతో తిండి తిప్పలకు కూడా టైము దొరకదు-ఇంత పెందరాళే బయలుదేరితే కాని మార్కెట్ తెరచే వేళకు సిటీ చేరుకోలేం. మరి నాతో అయిదేళ్ళుగా కాపురం చేస్తున్న నా శ్రీమతికి నా ఉద్యోగంలో గల ఈ సాధక బాధకాలన్నీ తెలుసు. అయినా లేవదు, కాసిన కాఫీ



నీకైనా మొహాన పోయదు. ఇక్కడ నవ వధువు ఫలహారం కూడ ప్రసాదించింది! నిజంగా నువ్వు గర్వపడాలోయ్ వస్తాను మరి!"

గడగడా మాటలాడేసి నిష్క్రమించాడు శర్మ.

అతడిని సాగనంపి శ్రీమంత్ లోనికి వచ్చేసరికి వకుళ మామగారికి ఆ బీరువాను చూపుతోంది.

"మాకు పెండ్లి కానుకగా ఆఫీస్‌వారంతా కలిసి ఇచ్చారు మామయ్యా, ఇదిగో- ఈ రిస్టువాచ్ కూడ మీ అబ్బాయిగారికి బహుమతిగా ఇచ్చారు."

"బాగుందమ్మా. చాలా బాగుంది" తలమునకలవుతూన్న సంతోషం ధ్వనించింది కోటయ్య స్వరంలో.

"మీ అత్తగారుంటే ఎంత సంతోషించేది- తన శ్రీమంత్‌కు ఇంత సుగుణరాశి భార్య అయినందుకు! ఆ శర్మగారు నిన్ను అలా మెచ్చుకొంటూంటే నాకెంత గర్వం కలిగిందనుకున్నావ్? నా కుటుంబ గౌరవాన్ని, ఇంటి పద్ధతిని నిలిపే కోడలు నట్టింట తిరుగుతూంటే ఇక నాకు ఏం కావాలి?"

అక్షరం అక్షరంలోనూ అభిమాన వాత్సల్యాలు కురుస్తున్నాయి.

"మీరు ఈ రోజు మార్నింగ్‌వాక్‌కు వెళ్ళలేదు మామయ్యా" మాట మార్చింది వకుళ.

"మార్నింగ్ నడకేం ఖర్మ? ప్రపంచమంతా చుట్టి తీర్థయాత్రలు చేయగల శక్తి వచ్చింది నాకు, నీకు శ్రీమంత్‌ను అప్పజెప్పాక ఓసారి అలా మీనాన్న దగ్గరకు వెళ్తాను. నువ్వు పనులు చూసుకోమ్మా"

వీధి తలుపువేసుకవచ్చి పనులు ప్రారంభించింది వకుళ. శ్రీమంత్ తిరిగి బద్ధకంగా శయ్యపై వాలాడేకానీ అతడికి నిద్రరాలేదు. శర్మమాటలే చెవులలో ధ్వనించుతున్నాయి.

మధ్య మధ్యలో వకుళ వంటింట్లో చేస్తూన్న పనుల శబ్దాలు చిన్నగా వినవస్తు

న్నాయి.

అతడికి హఠాత్తుగా నిన్నటి శశిరేఖ మాటలు గుర్తుకు వచ్చాయి

తండ్రికీ శర్మకూ ప్రశంసా పాత్రమైన వకుళ పనితనం శశికిమాత్రం హేయంగా కన్పట్టింది.

శశికి వకుళ యిచ్చిన సమాధానాలు తిరిగి అతడి మనసులో కదిలాయి.

ఏదో గుర్తు వచ్చినట్లు లేచి వెళ్ళాడు.

గదులు శుభ్రం చేస్తూన్న వకుళ శ్రీమంత్ అడుగుల సవ్వడి విని తిరిగి చూసింది.

“వకుళా! నీకు... .. ఏమీ కష్టంగా లేదా ఈ ఇంట్లో?”

ఆద్యంతాలు లేని ఈ ప్రశ్నకు వకుళ ఖంగారుగా చూసింది

“అదే పనీ గొడవా........ పనిమనిషి కావలసివుంటే పెట్టుకో.”

“అక్కర్లేదు. నేను మాత్రం ఏం చేయాలి?”

“నీకు పని అలవాటు లేదేమో? ఇటువంటి సౌకర్యాలు నేను చేయలేదని అనుకోక [illegible] వాడిని నే[illegible].”

[illegible] వకుళ నెమ్మదిగా అడిగింది.

“[illegible] న్నావు శ్రీమంత్?”

అతడు ఎటో చూస్తూ తీవ్రంగా ఆలోచించుతున్నాడు.

“నిన్న... ... మీ అక్క అంటూన్నది కదా నీవెప్పుడూ పనితోనే సతమతమౌతున్నావని?”

వకుళ వదనం మలినమైంది అతడు తన గురించీ, తన శ్రమ గురించీ ఆ మాత్రం ఆలోచించుతున్నాడు - అని అంతవరకూ సంతోషించింది కానీ, అతడు ఆలోచించుతూన్నది శశిరేఖ గురించీ, ఆమె వదిలిన బాణాల గురించీ!

ఈ యిరువుర పంతాల నడుమా మిగిలిపోయే పావు మాత్రమేనా తాను? ఇంత కష్టానికి గుర్తింపు లభించదా,

మనసులోని అలజడిని మాత్రం పైకి కన్పించకుండా అణచిపెట్ట గలిగింది.

“ఇతరుల మాటలూ అభిప్రాయాలూ మనకు అనవసరం శ్రీమంత్. మన నిర్ణయాలు మన కుటుంబ పరిస్థితులకు అనుగుణంగా వుంటాయి. అంతే” అన్నది నెమ్మదిగా.

“శారద చిన్నప్పటినుండీ పనిపాటలు అలవాటైనది గనుక ఆ విధంగా గడచిది ఇంతవరకూ. కానీ పని మనిషిని పెట్టుకోలేని స్థితికాదు మనది నెలకు ఓ ముప్పై లేక నలభై. అంతేగా?”

“పండగకు శారదనూ, భర్తనూ తీసుకు రావాలి. ఆ ఖర్చు గురించి కూడ ఆలోచించాలిగా?”

శ్రీమంత్‌కు వాగ్బంధన జరిగింది. బాధా పూరితమైన అతడి ముఖ కవళికలను గమనించిన వకుళ బాధ పడింది.

“సారీ శ్రీమంత్. మనం ఆలోచించి ఖర్చు చేయాలనేదే నా మాటల భావం.”

అయితే శ్రీమంత్ అందుకు జవాబుగా ఏమీ అనలేదు.

అతడి చూపులూ ఆలోచనలూ ఎక్కడో వున్నాయి.

“ఔను ఇలా అడుగడుగునా ఆలోచించి ఖర్చుపెట్టే స్థితీ, అందరిచేతా అన్పించుకొనే స్థితీ దాటాలి!” అంటూన్న అతడి వదనంలో అరుణిమ, మునుపు తానెన్నడూ చూడని గాంభీర్యమూ గమనించిన వకుళ కలవర పడింది.

“భగవాన్! ఏమిటి అతడి మనసులో వున్నది!”

రెండు దశాబ్దాలకు పైగా తమ రచనలతో పాఠకులను ఉర్రూతలూగిస్తున్న..

ప్రఖ్యాత రచయిత్రి **శ్రీమతి ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి** రచనలు

హైందవి .. 15.00

చెట్టు-ఛాయ	6.00	బృందావనం	7.50	ధర్మచక్రం	12.00	జనరంజని	12.00
విద్య	6.00	దివ్యదీపావళి	7.50	చక్రవాకం	12.00	శ్రేయసి-శాపం	6.00
సత్యం శివం సుందరం	11.00	కల్పవృక్షం	6.00	కళ్యాణమందిర్	7.50	అనిర్వచనీయం	6.00
శిలలు-శిల్పాలు	12.00	దిక్చక్రం	6.00	ప్రేమనగర్	10.00	శోభకృతు	6.00
పూజారిణి	15.00	చక్రనేమి	20.00	చక్రభ్రమణం	10.00	సుప్రభాతం	6.00
సార్థముఖి	10.00	శంఖుతీర్థం	12.00	ఋషిక	6.00	ఉషఃస్స	త్వరలో
కల్పన	6.00	శాంతినికేతన్	12.00	సంసారచక్రం	7.50		
నందనవనం	12.00	భాగ్యచక్రం	10.00	పెళ్ళి ఎవరికి!	6.00		

మీ దగ్గర బుక్ షాపుల్లో కొనండి. లేదా కావలసిన పుస్తకం ఖరీదులో 1 రూపాయి తగ్గించి M.O పంపితే- ఆరు రూపాయిలకి V.P పోస్టులో పంపగలము.

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-2. ఫోన్: 74005.

25

వకుళ దగ్గరనుండి వచ్చిన దగ్గరనుండీ శశిరేఖ మనసు అస్థిమితంగానే వున్నది.

నిజంగా శ్రీమంత్, వకుళలు అంత అన్యోన్యంగా ప్రేమించని పెండ్లి, డబ్బులేని బ్రతుకులు,

సౌఖ్యమూ, అన్యోన్యతా అక్కడెలా సాధ్యం ?

"ఆ రెంటికి అర్థం మనం చెబుదాం. వాళ్ళదంతా 'కేవలం నటన'" అన్నాడు మహేష్ శశిరేఖ సందేహాలకు జవాబుగా,

"ఎప్పుడు? వార్ధక్యం వచ్చాకనా ?" రోషంగా అడిగింది.

"ఏం అంత తొందరగా వున్నదా?"

కోపం అభినయించింది శశిరేఖ.

"సరే, మీ నాన్నగార్ని మా నాన్నగారితో మాట్లాడమను. సరేనా?"

శశి ఇప్పటికి మాట్లాడలేదు.

"ఇంకా ఎందుకు కోపం ? సరేనన్నానుగా?"

"ఏమిటి ?" ఖస్సుమన్నది శశిరేఖ. "మనమేమైనా చిన్నపిల్లలమా నాన్నలు మాట్లాడుకోవడానికి?"

"కొన్ని కుటుంబాలకు కొన్ని పద్ధతులు ఆనవాయితీగా వుంటాయి. అందుకు తర్కం అక్కర్లేదు. ఇందులో నీవు మనసు కష్టపెట్టుకోవలసినదేమీ కూడా లేదు."

ఖండితంగా అంటూన్న మహేష్‌లో అంతకు పూర్వం తానెరుగని మరోరూపాన్ని చూచి నివ్వెరపాటు చెందింది శశిరేఖ.

మహేష్ చీకాకుగా చూశాడు.

"ఏమిటంత గాభరాపడిపోతున్నావ్?"

"నీను మీ నాన్నగారితో చెప్తే చాలదా మహేష్ ?"

"చాలదు!"

"ఏం ?"

"పద్ధతి పద్ధతే! మా అమ్మా నాన్నగార్లకు కొన్ని నియమాలూ, పట్టింపులూ వున్నాయి. ఆడపిల్ల తండ్రివచ్చి వారితో మాట్లాడడం మా యింటి రివాజు. మా అన్నయ్య వివాహం కూడ అలాగే జరిగింది."

శశిరేఖ అహానికి తీరని అవమానం ఈ మాటలు! 'ఇంతకంటె చెంపపెట్టు నయం కాదూ? అని పరిహసించింది మనసు.

అతడు తలిదండ్రుల పద్ధతులకు ప్రాధాన్యతనిస్తున్నాడు, తానేం చేసింది.


తల్లి తండ్రులు వ్రాయించిన శుభలేఖనే చింపి పారేసింది, తండ్రి బాధనూ, అభ్యర్థననూ గడ్డిపోచలుగా తీసి పార వేసింది.

తనకూ తన భావాలకూ విలువ నిచ్చి గౌరవించిన బాల్య స్నేహితుని ప్రేమానురాగాలను త్రోసివేసి చిన్న బుచ్చింది.

"ఏం. మీ నాన్నగారు మా ఇంటికి రావడం నామర్దానా అంతగా ఆలోచిస్తున్నావు? రేపు వివాహమైనాక నీవు నా యింటికి రావలసిన దానవే అందరి ఆడవాళ్ళ లాగే!"

మరో గొడ్డలి పెట్టు వంటి అవహేళన.

"శశీ! మనం ఏంత స్వేచ్ఛగా తిరిగినా మన కంటూ కొన్ని పద్ధతులుంటాయి. నీ



శ్రీమంత్ బీదవాడు-నీ తండ్రి సహాయంతో మనిషైన వాడూ గనుక మీ యింటి చుట్టూ తిరుగుతారు ఆతనూ, అతడి తండ్రీ. నేను స్టేటస్ గలవాడను! నేను కావాలను కొంటే నేను చెప్పినట్లుచెయ్యి-మీ నాన్నగారిని మా యింటికి పిలువు, తర్వాత లాంఛనంగా మా యింటి వారంతా నిన్ను చూడటానికి వస్తారు."

తనలో తాను తర్క వితర్కాలు జరుపు కొంటూ స్థాణువువలె కూర్చున్న శశి రేఖను పరీక్షగా చూస్తూ, అంతలోనే నవ్వేశాడు మహేష్.

"పిచ్చి శశీ, ఒక వంక గొప్పలు కావాలను కుంటావ్, మరో వంక బేలగా ఆలోచిస్తావు. శ్రీమంత్ పై నీకు గానీ, మీ అమ్మ గారికి గానీ ఏమైనా విలువ వున్నదా చెప్పు? అల్లుడిగా అతడికి అసలు ఏ లాంఛనాలైనా సరిగా జరిగాయా?"

"లేదనుకో."

"అందుకే నేను నా అంతస్థును కాపాడు కుంటాను. నీవు అందుకు సహకరించాలి."

సమాధాన పడింది శశిరేఖ మనసు. మహేష్ వాదన ఆమెకూ సమర్థనీయమే అయ్యింది.

○ ○ ○ ○ ○ ○

ఉస్సురను కుంటూ వచ్చిన రఘురామయ్యను విశ్వేశ్వరి వివరాలు అడిగింది.

"చాలా సంతోషంగా జరిగింది"

విశ్వేశ్వరి ముఖం వికసిత పద్మమైంది,

"నీకూ నీ కుమార్తెకూ తగిన గొప్ప అర్హతా, ఖరీదూ అయిన వరుడు!"

ఆ వ్యంగ్యోక్తికి విశ్వేశ్వరి వికసిత వదనం వివర్ణమైంది.

"లక్షా రూపాయల కట్నమూ, లక్ష విలువ నగలూ, ఒక పెద్దసైజు ఫ్రిజిడైరూ కావాలట"

విశ్వేశ్వరి మాన్పడి నిలబడింది.

"వారు డబ్బు అవసరంలేని ధనవంతులట అలాగే కన్పట్టింది వారి మేడా, ఆ సామానూ అంతా. కానీ వారి 'స్టేటస్'కు తగ్గట్టుగా ఆ మాత్రం పుచ్చుకోకపోతే నగుబాటు నలుగురిలో."

"అంత గొప్పవారా?" నీరసంగా అడిగింది విశ్వేశ్వరి.

"ఔను, రేపు నేను చచ్చిపోయాననుకో, ఆ వార్త ఆ గేటులోనుండి లోపలి గదులలోనున్న మన అమ్మాయికి అందేలోగా ఇక్కడ దినవారాలు కూడా అయిపోతాయి!" అంటూ వాలు కుర్చీలో జేర్లబడ్డాడు.

"చాల్లెండీ, ఏవేం మాటలు? అమ్మాయితో మాట్లాడతాను వుండండి."

మేడమీదకు దారితీసి భార్యను వారించాడు.

"ఇలా పిలువు, నా ఎదుటే మాట్లాడు, నేనూ వినాలి ఆ మాటలేమిటో"

శశి మేడ దిగి వచ్చి తల్లి తండ్రుల సమక్షంలో నిలబడింది—విశ్వేశ్వరి విషయం వివరించింది.

శశిలో ఏ అలజడి లేదు. నిశ్చలంగా విన్నది.

"ఇష్టమూ, ప్రేమ వివాహమూ అంటూ మళ్ళీ ఈ గోల అంతా ఏమిటి? ని[illegible]లతలు ఎక్కడనుంచి వస్తాయి?"

నిర్లక్ష్యంగా చూసింది శశిరేఖ.

"ఈ ఉన్నదంతా ఇంకెవరికిస్తారు నా కివ్వక?" భార్యాభర్తలు ముఖ ముఖాలు చూసుకున్నారు

"వకుళకివ్వాలి, ఇంకా మా జీవితాలు గడపెక్కాలి. ఆలోచించావా?"

"వకుళ పెండ్లి అయిపోయింది. నా కివ్వగా మిగిలినది మీకు చాలు!"

"ఏమిటా పెంకితనం? వయస్సుకు తగ్గట్టు మాట్లాడాలి. వకుళను అన్యాయం చేయమంటావా?" రఘురామయ్య క్రోధంగా అన్నాడు.

"మీ డబ్బు నాకొద్దూ— అని అతను పుచ్చుకోనంటే మరీ మరీ ప్రతిమని ఇవ్వజూపోనీ మీ కంత ఇదుకు అయితే అతను స్పష్టంగా వద్దూ—అని చెప్పాక మీ కింకా ఎంత తాపత్రయముందని మహేష్ నాకు ముందే చెప్పాడు వాళ్ళ వాళ్ళు కట్నం తీసుకుంటున్నారని."

"అయితే నువ్వూ అదే సమర్థించుకున్నావా?"

"నాన్నగారూ! మీ ఇంటి ఆడబిడ్డ ఎంత దర్జాగా వెళ్ళితే మీ కంత గొప్ప కాదూ, ఆలోచించండి, మీ దర్జాకు తగిన అల్లుడు వస్తున్నాడంటే మీరింకా ఇంత వెనుకాడుతున్నారా? నా [illegible]ందు ఆ యింట అడుగుపెట్టిన కోడళ్ళకు తీసిపోని దర్జాతోనే నేనూ అడుగుపెట్టాలి."

అదే తన స్థిర నిర్ణయం అన్నట్లుగా వెళ్ళిపోయింది శశి.

"నువ్వేమంటావ్?"

భార్యను అడిగాడు

"తప్పేదేముంది? ఎంత ధనవంతులైతే అంత కట్నం కానుకలివ్వాలి. మనకూ గొప్పే కదా అంతటి వాళ్ళతో వియ్యమందడం? ఎంత పట్టుకు అంత గాలి మరి!"

రాఘురామయ్యలో సహనం అంతరించింది.

"ఎంత పాపానికి అంత పరిహారం అను కరిపోతుంది. ప్రమాద మంటే వారితో కూడా వాడా అంతా తిరిగి లోకమంతా వెల్లడయ్యాక ఈనాడు మనం దాని మాత్రం ఏం చేయగలం? లోకంచేత ఉమ్మించుకోవాలనా? తెలివైనవాళ్ళందుకే ఈ పెట్టె ద్వారా ముందే వలలో వేసుకొని మనకు దిగ్బంధన చేశారు. కానియ్! ఆస్తి అంతా తాకట్టు పెట్టి వాళ్ళ హిరణ్యాక్ష వరాలకోసం, ఆనక మన కోసం రెండు చిప్పలూ, రెండు కర్రలూ తయారుగా వుంచుతారు!"

27

"వకుళా! ఏం చేస్తున్నావమ్మా?"

రఘురామయ్యను చూచి ఆనందంగా ఎదురు వచ్చింది వకుళ.

"కూర్చోండి నాన్నగారూ"

ఎన్నో ఏళ్ళ తర్వాత తనకు స్వంతమైన ఇల్లే అయినా కూతురు "అది తన కడుపున పుట్టిన పిల్ల" అన్న తృప్తితో నాన్నగారూ అన్న రఘురామయ్యకు తీరని అసంతృప్తి కలిగింది.

"ఎంత వేదనతో బ్రతుకుతోంది నా బిడ్డ!" అనే బాధ అతడిని కలవరపెట్టింది.

"ఎలా వుందమ్మా నీకీ జీవితం?"

"హాయిగా వుంది నాన్నగారూ"

"ఎప్పుడూ మన యింటికి రావేం తల్లీ?"

గతుక్కుమన్నది వకుళ.

శ్రీమంత్ తనను మన ప్రతివిషయం పట్టించుకోవాలనుకున్నా, తనను ఎవ్వరూ పిలువనిదే ఎక్కడెలా వస్తాడు? తానెలా వెళ్ళగలదు?

"మేడమీదనుంచి మీరు, అమ్మా రోజూ కన్పించి మాటలాడుతూనే వుంటున్నారుగా! పేరు పెట్టి మరీ ఎందుకు లెమ్మనుకున్నాను నాన్నగారూ" అన్నది గ్లాసులోని నీటిలో స్క్వాష్ కలిపియిస్తూ.

కూతురు ఆలోచనను చదివినట్లే అన్నారు రఘురామయ్య.

"మీ అమ్మ సంగతి నీకు తెలుసు కదా! వారు పిలువలేదని అనుకోకమ్మా, వస్తాం, మీ తమ్ముడి పెళ్ళికూడా వచ్చే నెలలో."

"అలాగా!" ఆనందంగా అడిగింది "మహేష్‌తోనా?"

"ఔనమ్మా, చాలా కట్నం కానుకలు వసూలు చేస్తున్నారు. శ్రీమంత్ లాంటి యువకులెక్కడా వుండరు ఆ సంస్కారత్వం!"

"కానీ రెండి అత్తగారి ఆమోదం ఆంగీకరించిరది. అంతే చాలు"

"మన ఆస్తి అంతా అయిపోయినా కాలం గడిచి వుండకపోయినా, పెళ్ళి కర్చులు యథాశక్తి కావాలి!"

వకుళ నిర్విణ్ణతతో నిలబడింది, ఏమీ మాట్లాడలేక.

"మన మిగిలినదేమిటో—నేనేమీ ఇవ్వాలనో ఏమీ తెలియడం లేదు నాకు. ఔనమ్మా, మీ రిద్దరూ లోకం తెలుసుకోవాలి ఏమీ ఎరుగని అమాయకులు!"

[సశేషం]

ఇజాయితే నేనింకా చావలేదు

తమిళ మూలం : ఆర్. ప్రభాకర్
తెనుగు : కె. మాలతి

దివ్య కాంతులు వెదజల్లే మణులమధ్య మట్టి బెడ్డలా, తళ తళ మెరిసే మనుష్యుల మధ్య, సిటీ బస్‌స్టాండ్‌లో నిలబడి ఉన్నానేను. రెండు నెలలుగా మాసిన గెడ్డెం, తైలసంస్కారంలేని జుట్టు, గుంటలు పడ్డ కళ్ళు, పదిరోజుల క్రితం ఉతిన చింకి చొక్కా, చిక్కిన శరీరంపై ఎరుపు ప్యాంటులా వేలాడే పాత పాంటు, నా శరీరంలా చిక్కి శల్యమైపోయిన చెప్పులు, ఇదీ నేటి సమాజంలోని సగటు మనిషికి ప్రతిబింబంలాంటి నా స్వరూపం

నేను అతి సామాన్యుణ్ణి. నాకున్న ఆస్థి నా బీదరికమే వెలుతురు చొరని తాటాకు గుడిసెలో, జీవితానికి అర్థం పరమార్థం ప్రసాదించే వివాహ జీవితం సాగించటంతో మేము నీకు తోడంటూ, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు మా సరసన చేరారు.

నాకున్న బీదరికపు ఆస్థితో, కూలిపనితో జాలీ జీవితం ఎలా గడపగలను? అనుక్షణం ఎన్నో సమస్యలతో, దినదినగండం నూరేళ్ళాయుష్షులా రోజులు గడుస్తున్నాయి. ఈ పరిస్థితి నుంచి దూరం కావాలంటే, ఒకే ఒక సమస్య తీరాలి. అదేమిటనుకుంటున్నారు? మరేమీ కాదు. అదే ఉదర సమస్య.

ఆ సమస్య తీరడంకోసం ఆలోచించి, ఆలోచించి, నేనొక తీర్మానానికొచ్చాను. జీవితంలో నేను మొట్ట మొదట చేయబోతున్న సాహస కార్యమది. ఈ సామాన్యుడు చేసే సాహస కార్యమేమిటా అనుకుంటున్నారు కదూ—? అదే-దొంగతనం చేయటం.

"దొంగతనం" అనే మాటనే ద్వేషించే మనస్తత్వం నాది. కాని అతనివద్ద ఉన్నది నావద్ద లేదు. నేనడిగితే అతనివ్వడు. అందుచేత అడక్కుండా దాన్ని స్వీకరించదలిచా. దానివల్ల అతని సంసారం మునిగిపోదు. మునిగిపోయిన నా సంసారం నిలబడుతుంది. దీన్లో తప్పేముంది?


నా ఆలోచనకు అంతరాయం కలిగిస్తూ రామ్‌జీనగర్ బస్ వచ్చి మా ముందాగింది. నలుగురితో నారాయణ అనుకుంటూ అందరితోపాటు తోసుకుంటూ బస్సెక్కాను బస్ కిక్కిరిసివుంది. ఒకరి నొకరు కౌగిలించుకున్నట్లు నిలబడ్డాం బస్‌లో.

"కాస్త ముందుకు జరగండి. ఫుట్‌బోర్డు మీద వేలాడుతున్నారు జనం." కండక్టరు వినయ పూర్వక వాక్యంతో ముందుకు జరిగాను.

నేను చేయబోయే తొలి సాహసకార్యం కోసం కళ్ళు చించుకొని పరిశీలించా. నా ముందు నిలబడిన ఖద్దరు లాల్చీ వ్యక్తి, సీట్లో కూర్చుని సీరియస్‌గా ఎవరో చదువుకుంటున్న పేపరును అంత రష్‌లోను మెడ ప్రక్కకు వంచి, కొంపలంటుకున్నట్లు మరీ చదవటంలో మునిగిపోయాడు. పొంగిన పూరీలా వున్న ఆయన జేబునుండి పర్సు కొంచెం తలపైకి పెట్టి నీకోసమే చూస్తున్నానన్నట్లు నావంక తొంగి చూస్తోంది.

ప్రక్క చేయబోతున్న పాపకృతికి ముచ్చెమటలు పోసినా, ధైర్యం తెచ్చుకుని మెల్లగా రెండువేళ్ళతో కొంచెం కొంచెంగా పర్సుని పైకి తీశాను.

"అయినా ఖుట్టోని ఉరితీసి వుండకూడదండీ" అంటున్నాడాయన పేపరు చదువు



తూనే, కేపరుల వ్యక్తితో.

ఏమ్మయ్యా! విజయలక్ష్మి నన్ను కరుణించింది. ఆయన నే పర్సు కొట్టేసిన విషయం కనిపెట్టలేదు, అనుకుంటూ ప్యాంటు జేబులో జాగ్రత్తగా దాచా పర్సుని.

ఐదు నిమిషాల్లో బస్‌స్టాప్‌లో ఆగింది బస్. కంగారుగా దిగిపోయా. నీ పని నీవు నిర్వహించావుగా. మరి నా పని నేను నిర్వహించాలి అన్నట్టు తుర్రుమంది బస్. హాయిగా నిట్టూర్చాను.

కాని "ఒరేయ్ నీవు చేసింది తప్పు" అంటూ నా మనసు నన్ను వేధిస్తోంది.

"నన్నే పోరా!" అని వేగంగా నడిచి దగ్గర్లోని హోటల్లో కూరుని పర్సు విప్పి చూచి నా కళ్ళను నేను నమ్మలేకపోయా. ఇరవై వందనోట్లు, పైన చిల్లర నోట్లు నా కష్టాలు గట్టెక్కినట్లనిపించి, కడుపునిండా తృప్తిగా తిని బయట పడ్డాను.

మొదటి వేటలోనే నాకింత అదృష్టమా అనుకుంటూ కిళ్ళీ వేసుకుని ఒంటి అలుదేరా.

ఎదురుగా పదహారడుగుల ఎత్తుగల సినీతార బొమ్మ ఆకర్షణీయంగా నవ్వుతోంది. అవును సినిమా చూసి ఎన్నో రోజులయింది. ఈరోజు దాన్ని, పిల్లల్ని తీసుకెళ్ళాలి. ముందు టికెట్స్ రిజర్వ్ చేద్దామనిపించి థియేటర్ పేరు చూసా. "క్రైౖ [illegible]గం" నా కంటపడింది. ఆ థియేటర్ దగ్గర్లో వుంకటంతో నడక ప్రారంభించా.

మళ్ళీ నా మనస్సు హీన స్వరంతో ఒరేయ్ నీవు చేసింది తప్పు, తప్పు అంటూనే వుంది.

తప్పొ ఒప్పొ చేసాను. ఇక విచారించటం అనవసరం. దేశంలో బుద్ధిమంతులెవరు? ఎంత మంది లంచాలు తీసుకోవటం లేదు? సమాజంలో ఎన్ని అవినీతులు బహిరంగా జరగటం లేదు? నేమీ పెద్ద బ్యాంకును కొల్లగొట్టలేదే? ఏదో నా అవసరం కొద్ది కొంచెం తీసాను! న్యాయవాదిలా నా మనసుకు చెబుతూ నడుస్తున్న నన్నొక గుంపు ఆకర్షించింది. రోడ్డు ప్రక్కన పది పదిహేను మంది గుంపుగా నిలబడి తొంగి చూస్తున్నారు. కృశల్యమై అస్థిపంజరంలా వున్న ముసలి స్త్రీ స్పృహ లేకుండా పడివుంది.

"పాపం సార్! నడిచి వస్తూనే హఠాత్తుగా స్పృహ తప్పి పడిపోయింది.

"అదేం లేదండీ! ఆకలి మైకం"

"జరగండి సార్..! గాలి నివ్వండి..'

చుట్టూ చేరిన జనం తలా ఓలా మాట్లాడుతూనే ఉన్నారు. ఎవ్వరూ సహాయం చేసిన పాపాన పోలేదు. నేను సహించలేకపోయాను. నేనెందుకు సహించలేకపోయానో తెలుసా? ఆమె నాదగ్గరి బంధువుగను. ఎక్కూ మెకూ లేనట్లు పడివున్న ఆమె నాకు బంధువేమిటీ అనుకుంటున్నారు కదూ. ఆమె నాలాంటి పేదరాలు. అందుకే ఆమె నాకు బంధువు నేనామెకు సహాయం చేసి తీరాలి.


సోడా తెచ్చి ముఖంమీద నీళ్ళు చల్లండి స్పృహ వస్తుంది అన్నారొకాయన ఇంత మంచి సలహా ఇచ్చిందెవరా అని తిరిగి చూశాను. ఆయన అంతలోనే పదడుగులు వెళ్ళిపోయాడు. పాపమాయన సోడా తేవడానికి వెళ్ళాడనుకున్నా. ఆయన పరిగెత్తుకుంటూ వెళ్ళి సిటీ బస్సెక్కాడు, ఎలక్షన్లో కన్పించి తరువాత తుదకి దెబ్బకి కూడా కనిపించని రాజకీయ నాయకుడిలా.

మూడొంతుల జనం వెళ్ళిపోయారు, ఆకలిని చాటిచెప్పే దీన వదనంతో ఆ నా బంధువు అలానే పడివుంది.

దగ్గరో వున్న కాఫీ హోటల్‌కి వెళ్ళి ఇడ్లీ, కాఫీ, మంచినీళ్ళు తీసుకుని పరిగెత్తుకు వచ్చా.

"త్వరగా తీసుకురండి, పెళ్ళివారి నడక నడుస్తున్నారేమిటి?" అంటున్నాడొక బుర్రమీసాల సామి. ఏదో ఆయన డబ్బిచ్చి తెప్పిస్తున్నట్లు.

నీళ్ళామె ముఖం మీద చల్లటంతో నెమ్మదిగా కళ్ళు తెరచి కళ్ళతోనే కృతజ్ఞ



తలు తెర్చింది. ఇడ్లీ తినిపిస్తే తిని, కాఫీ తాగి కాస్త తెప్పరిల్లింది.

అపుడు నేను తప్ప ఇంకెవరూ లేరక్కడ.

"ఏమ్మా! తోడు లేకుండా ఎందుకొచ్చావు ఇంటినుంచి?" అన్నాను.

అది విని ఏదో విట్టు వేస్తే నవ్వినట్లు నవ్వి అంది "ఇల్లెక్కడిది నాయనా నాకు. ఈ ప్లాటుఫారమే నా ఇల్లు"

"మరి..నిన్ను పోషించవాని కెవరు..?" అన్నాను.

"ఉన్నాడు నాయనా. పదిహేనేళ్ళ కొడుకున్నాడు. కూలికని వెళుతుంటాడు. రెండు రోజులుగా కుండపోతగా పెద్ద వర్షం వల్ల వాడికి పని లేదు. ఈరోజు వర్షం తగ్గినా పని దొరకలేదు. బూట్ పాలిష్ చేసైనా నాలుగు డబ్బులు తెస్తానని వెళ్ళాడు. రెండు రోజులనుండి ఏమీ తినక పోవటంతో ఈ పాడు శరీరం నిలబడలేక పోయింది. నీవెవరోగాని వెయ్యేళ్ళు సుఖంగా బ్రతుకు నాయనా" అంటూ రెండుచేతులూ జోడించింది.

తరువాత అక్కడ నిలబడి ఏం చెయ్యాలో అర్థంగాక "తప్పమ్మా! నన్నువాడిని నాకు నువ్వు దణ్ణాలు పెట్టకూడదు' అని వారిస్తూ అక్కడనుండి బయలుదేరా.

కొంతదూరం వెళ్ళాక తరువాత వెనుక నుండి ఎవరో 'సార్! సార్' అంటున్నట్లనిపించింది ఈ సామాన్యుడ్ని 'సార్' అని పిలిచేవాళ్ళెవరా అని తిరిగి చూసాను

... నాకు వాడి చేతిలో బూట్ పాలిష్ డబ్బా, కళ్ళలో దీనత్వం పొంగి పొరలుతో...

"ఏమిటీ బాబు" అన్నా.

"సార్! మీ చెప్పులకి పాలిష్ చేస్తాన్ సార్"

పెంటకుప్పమీదకు వెళ్ళటానికి సిద్ధంగా వున్న నా చెప్పులకి పాలిషా? అవసరం లేదనిపించి వద్దన్నా.

"సార్! దయచేసి పాలిష్ చేయించుకోండి. మా అమ్మ ఆకలితో అల్లాడి పోతోంది. రెండురోజులనుంచి ఇంతవరకు పైసాకూడా దొరకలేదు సార్" దీనవదనంతో నీరసంగా ఉన్నాయి వాడి మాటలు.

వెంటనే నాకర్థమయిపోయింది ఆ పిల్లాడు ముసలి తల్లి ముద్దుబిడ్డడని. నావద్దను

సూర్యకాంతికి మంచు కరిగినట్లు కరిగి పోయింది. ఈ చిన్న వయసులో ఇంత పెద్ద బాధ్యతా? రెండు రూపాయలు తీసిఇస్తూ "వెళ్ళు వెళ్ళి మీ అమ్మకి భోజనం కొని పెట్టు" అన్నా.

"వద్దు సార్! చెప్పులకు పాలిష్ చేయించు కోండి. ఆ తరువాత తీసుకుంటాను."

"పర్వాలేదు. నేను కల్పై అరంగం వెళ్ళాలి టైమ్ లేదు, ఇదిగో తీసుకో."

"లేదు సార్! అలా తీసుకుంటే అది భిక్ష. చెప్పులకు పాలిష్ చేసి తీసుకుంటాను. అది న్యాయం" అన్నాడు

వయసుకు మించిన వాడి మాటలు, నా హృదయాన్ని తాకాయి. నాచింకి చెప్పు లకు పాలిష్ చెయ్యమన్నా. పాలిష్ చేసి ఇచ్చిన తర్వాతనే డబ్బులు తీసుకున్నాడు.

"అలా తీసుకుంటే అది భిక్ష. అలా తీసు కుంటే అది భిక్ష" ఆకుర్రాడి మాటలే నా చెవుల్లో మ్రోగుతున్నాయి. అతడెంతో ఉన్నతంగా ఎదిగిపోయాడ పించింది నాకు.

కాని నేను చేసినపని ...

ఇది ఆలోచిస్తూ థియేటర్ చేరుకునేసరికి "హౌస్‌ఫుల్" బోర్డ్ నాకంట పడింది.

నిరుత్సాహంతో వెను తిరిగి వస్తుంటే, జన సమూహంలో పరిచయమైన ముఖమొకటి కన్పించింది. అవునా? కాదా? అని పరిశీల నగా మరీ చూసాను.

నా అనుమానం నిజమే అయింది వీడు ....వీడు ..వాడే. నాదగ్గ చెప్పులకు పాలిష్ చేసి రెండు రూపాయలు తీసుకున్న కుర్ర వాడే వీడు వా కంగారులో వాడేదో వెతుక్కుంటున్నాడు.

నాకు కళ్లు తిరిగినంత పనయింది. ఎంత తేలికగా నేను మోసగింప బడ్డాను. కొన్ని నిముషాల క్రితం వరకు అతడ్ని గురించి.... ఛీ! అతడేమిటి? . వాడ్ని గురించి ఎంత ఉన్నతంగా ఊహించుకున్నాను. వెధవ అమ్మ ఆకలిని ఎరగా చూపించి డబ్బులు సంపాదించి సినిమాకి వచ్చాడే.... వెధవ రాస్కెల్ ....

మనోవేగంతో పోటీపడుతూ నాకాళ్ళు నడుస్తుంటే ఐదు నిమిషాల్లో ఆకుర్రాడి తల్లి వున్న చోటికి చేరుకున్నా.

"ప్రొద్దున వెళ్ళిన నాకొడుకింకా రాలేదు బాబూ" అంటూ నన్ను చూడ గానే ఏడ్పు మొదలెట్టిందామె.

"నీవిక్కడ బాధ పడుతున్నావు. వాడ క్కడ సంపాదించిన డబ్బుతో కులాసాగా సినిమా చూస్తున్నాడు" కోపాన్ని ఆపుకో లేక కస్సుమన్నాను.

"లేదు నాయనా! నా బాబు మేలిమి బంగారము సుమా!" తల్లికి తన కొడుకు పై ఉన్న నమ్మకంతో అంటోందామె.

అదే సమయంలో వెనుకనుండి "సార్ ! సార్ !' అన పిలుపు వినిపించింది. వెనక్కి తిరిగి చూసా. రొప్పుకుంటూ పరుగెత్తుకు వచ్చాడా కుర్రాడు. నాకు సంశయం కలిగింది. 'సినిమాకు వెళ్ళినవాడు. వీడెం దుకిప్పుడు ఇక్కడికి వచ్చాడని''.

"సార్ .... మీ కోసం సినిమాహాలు దగ్గరంతా వెతికానుసార్. మీరు కనపడ లేదు...." ఊపిరి పీల్చుకోడానికన్నట్లు మధ్యలో ఆగాడు.


నన్ను వెతికాడా? ఎందుకు? మనసులో అనుమానం.

"ఎందుకు వెతికావు?" అన్నా.

"మీరు పర్సు పడేసుకుని వెళ్లారు సార్ . ఇదుగోండి" అంటూ ఆ పర్సు అందిం చాడు.

అప్పుడే కాల్చిన గరిటెతో వాత పెట్టి నట్లు, చుర్రుమంది నాకు. వాడికి రెండు రూపాయలిచ్చి జేబులో పెట్టుకునే సమ యంలో పర్స్ జారిపోయుంటుంది నేనా విషయం గమనించనేలేదు.

"సార్! చాలా భయమేసిందండీ! పర్సు విప్పి చూస్తే .. అమ్మో .. ఎంత డబ్బో! మీరేపనిమీద తెచ్చారో? మీరు కల్పై అరం గం థియేటర్‌కి వెళ్తానని చెప్పారుగా. అందుకే పరిగెత్తుకెళ్ళి అక్కడ చూసాను. మీరు కన్పించలేదు. ఇంకా నయం ఇక్క



హైశా మీరు కన్పించారు. లేకపోతే మీరెంత కంగారుపడేవారో కదా....?"

వాడి మాటలు నాపాలిట కొరడాదెబ్బ అయినట్లనిపించింది. ఆ పదిహేనేళ్ళ కుర్రాడికి ఉన్న నిజాయితీ నిండిన మనస్సు, ముప్పై అయిదేళ్ళ నాకు లేదే? సిగ్గుతో కుంచించుకుపోయింది మనసు.

వాడు కావాలనుకుంటే ఆ డబ్బు మొత్తం తీసుకొని ఉండవచ్చు. వాడి నిజాయితీ.....వాడి మాటలు.....వాడి చేతలు నన్ను చిత్రవధ చేస్తున్నాయి.

"తమ్ముడూ...." అంటూ వాడ్ని గాఢంగా కౌగిలించుకున్నా. నా కళ్ళనుంచి అశ్రుబిందువులు రాలాయి,

o o o

మరో అరగంటలో కాళ్ళు పోలీసు స్టేషన్‌లో అడుగు పెట్టాయి. అక్కడ ఆ ఖద్దరు లాల్చీ ఆసామి దీన వదనంతో కూర్చుని ఉన్నాడు.

నేను పర్సు యస్. ఐ. గారికి అందించి "అయ్యా! నాకిది బస్‌స్టాప్‌లో దొరికింది" అన్నా.

ఆ పెద్దమనిషి కళ్ళు పర్సుమీదపడ్డాయి. ఆయన ముఖం కలువపూవులా వికసించింది. నా చేతులు పట్టుకుని ఉద్వేగంతో తడబడుతున్న మాటలతో "బాబూ....! మీరు చల్లగా పదికాలాలు బ్రతకాలి బాబూ. ఇది నా కంపెనీ - డబ్బు. ఒకరి వద్ద నుండి వసూలు చేసి తెస్తున్నా. ఇది దొరక్కపోతే, నా ఉద్యోగం పోతుంది నా సంసారం వీధిన పడుతుంది"

ఏం మాట్లాడాలో అర్థంకాక మౌనంగా బయడకువచ్చా.

భగవాన్....! నా భార్యాపిల్లలమీద ఒట్టు వేసి చెప్తున్నా ఇంకెప్పుడూ నేను దొంగతనం చేయను. కృషికి లభించే డబ్బు తక్కువే కావచ్చు, కాని అదిచ్చే తృప్తి, ఆనందమే నాకు పదివేలు మనస్సాక్షిగా ప్రమాణం చేసి. నడక సాగించా.

"మన దేశంలో నీతి నశించి పోయింది. నిజాయితీ చనిపోయింది" దూరంగా ఒక ఒక రాజకీయ నాయకుడు, బహిరంగసభలో వీరావేశంతో ప్రసంగిస్తున్నాడు

"లేదు....లేదు ...నిజాయితీ చావలేదు. అక్కడక్కడా కొంతమంది వద్ద సజీవంగా నవ్వుతూనే వుంది" అని ఆయన వైపు తిరిగి, గొంతు చించుకుని అరిచాను.

అది ఆయన చెవుల్లో పడలేదు-పడదు కూడా. కాని మీ చెవుల్లో పడింది కదూ.... అదే పదివేలు! ★

సినిమా :

బ్రేక్! ట్రెడిషనల్ బ్రేక్!

సినిమాల్లో దర్శకత్వ శాఖలో ఆడవాళ్ళు అన్నిటికన్నా పని చెయ్యడం ట్రెడిషనల్ బ్రేక్ కదా! 'కరుణ' అదే చేసింది. మొదట్లో చిన్న [illegible] పాత్రలు [illegible] అడవి, అడవి [illegible], మిమిక్రీ [illegible] ... డైరెక్టర్ [illegible] చదువుని కూడా [illegible] సినిమా [illegible] "[illegible] అనిపించింది దర్శకత్వం [illegible] సింది...

తన అనుభవాన్ని గురించి చెప్తూ— "[illegible] లో పని చెయ్యటానికి అలవాటు [illegible] నే మాటల్ని [illegible] రోజుకి [illegible] గంటలు కూడా పని చెయ్యాల్సొస్తుంది మరి!" అన్నది.

"మరి ఆడవాళ్ళు దర్శకత్వశాఖలో పని చెయ్యడం ఎందువల్ల తక్కువటి?" అంటే— "[illegible] బ్రేక్ [illegible] వుండాలి [illegible]" అంది కరుణ.

కరుణా [illegible] దర్శకుడు [illegible] విశ్వనాథ్ తనకి [illegible] — "విశ్వనాథ్ అంటే దర్శకుడిని [illegible] వాళ్ళకి [illegible]" అంటుంది కరుణ.

"మరి మీకు [illegible] అయితే [illegible] అలాంటి చిత్రాలు తీస్తారేం?" అని అడిగితే....

"సినిమా [illegible] మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ వెయ్యా తగ్గ [illegible] సందేశాత్మక చిత్రాలు తీయాలనివుంది" అంది కరుణ ఆశాభావంతో....

మరి కరుణ [illegible] కరుణలు అలా ధైర్యం చేస్తేనే కదా!



కరుణ

ఇలా ధైర్యం [illegible] ఆ ధైర్యానికి ప్రోత్సాహం [illegible] దర్శకులు [illegible] అందుకే శ్రీ [illegible] తనకి [illegible] ధైర్యాన్ని [illegible] ప్రోత్సహిస్తున్నారు— ఆయన ఆశీర్వాదంతోటే ఎప్పటికైనా పైకి రాగలననే ఆశ వ్యక్తం చేస్తున్నది కరుణ.

— పి. రామకృష్ణ

Edited & Published by V Leelavathy Raghavaiah at 1-8-4/1/1 Chikakdpalli, Hyderabad-20 & Printed by P Ramakrishna at Raghava Printers 1-8-4/1/1 Chikkadpalli Hyderabad- 500 020